




www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 15 మే 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 55 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## పిల్లర్ గుంతలో పడి ఇద్దరు చిన్నారుల దుర్మరణం



# కర్రెగుట్టల్లో 31 మంది మావోయిస్టులు హతం

**ఇప్పటి వరకు 28 మందిని గుర్తించాం**
**వీరందరిపై రూ.1.72 కోట్ల రివార్డు**
**మావోయిస్టు అగ్రనేతలూ హతమై ఉంటారు!**
**సెర్చ్ ఆపరేషన్‌లో మృతదేహాలు దొరుకుతున్నాయి**
**ఐఈడీలు, అధునాతన తుపాకులు స్వాధీనం**
**ఆపరేషన్ కగార్ కొనసాగుతుంది**
**మావోయిస్టులకు లొంగిపోవడం తప్ప మరో దారి లేదు**
**సీఆర్‌పీఎఫ్ డీజీ జి.పి.సింగ్, ఛత్తీసగఢ్ డీజీపీ అరుణ్‌దేవ్**
**మార్చి 31, 2026 కల్లా నక్సల్స్ రహిత భారత్: షా**



**చర్ల, మే 14(అక్షరం న్యూస్):** ఛత్తీసగఢ్–తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లో 21 రోజులపాటు జరిగిన ఆపరేషన్‌లో 31 మంది మావోయిస్టులను హతమార్చినట్లు అధికారులు తెలిపారు. మావోయిస్టు సమస్య అంతానికి ఇది ఆరంభమన్నారు. బీజాపూర్ జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఆర్‌పీఎఫ్ డీజీ గ్యానేంద్ర ప్రతాప్(జీపీ) సింగ్, ఛత్తీసగఢ్ డీజీపీ అరుణ్‌దేవ్ గౌతమ్.. కర్రెగుట్టల ఆపరేషన్ వివరాలను వెల్లడించారు. మావోయిస్టులకు లొంగిపోవడం తప్ప మరో అవకాశం లేదని స్పష్టం చేశారు. తెలంగాణ మావోయిస్టు పార్టీ, ఛత్తీసగఢ్ నక్సల్స్ కర్రెగుట్టలపై ఉన్నట్లు సమాచారం రావడంతో ఏప్రిల్ 21న ఆపరేషన్ ప్రారంభించినట్లు తెలిపారు. అత్యంత కఠిన పరిస్థితుల్లో బలగాలు కూంబింగ్ చేశాయని, ఆపరేషన్ సాగిన 21 రోజుల్లో

### సరిహద్దు ఉద్రిక్తతలతో.. అందాల పోటీలకు

# ముడిపెట్టొద్దు

‘మిస్ వరల్డ్’పై పసలేని విమర్శలు
తెలంగాణ సంస్కృతి చరిత్రకు ప్రతీక
పర్యాటకాభివృద్ధే లక్ష్యంగా పోటీలు
మంత్రి కొండా సురేఖ



**హనుమకొండ, మే 14 (అక్షరం న్యూస్):** సరిహద్దుల్లో ఉద్రిక్తతలకు, అందాల పోటీలకు ముడిపెట్టొద్దని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. హైదరాబాద్‌లో జరుగుతున్న ప్రపంచసుందరి అందాల పోటీల నిర్వహణపై కొందరు పసలేని విమర్శలు చేస్తుండడాన్ని ఆమె ఖండించారు. వరంగల్ కోట ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన ‘మిస్ వరల్డ్’ పోటీదారులతో

# జలసౌధలో కొలువుల పండుగ..

**హైదరాబాద్ (అక్షరం న్యూస్): :** నగరంలోని ఎర్రమంజిల్‌లోని జలసౌధలో భారీగా కొలువుల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా, నీటిపారుదల శాఖలో కొత్తగా నియమితులైన అసిస్టెంట్ ఇంజనీర్స్ (%ాజు%), జూనియర్ టెక్నికల్ ఆఫీసర్స్ (%జీూ%)లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. యువ ఉద్యోగులను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కాబోతున్న మీ అందరికీ అభినందనలు తెలిపారు. తెలంగాణ ఉద్యమం నీటి కోసం ప్రారంభమైందని, ఈ ఉద్యమం రాష్ట్ర ఆవిర్భావానికి దారితీసిందని గుర్తు చేశారు.తెలంగాణ ప్రజల అతిపెద్ద సెంటిమెంట్ నీరు..



## ఓరుగల్లులో సందడి చేసిన


# సుందరీమణులు !



**వరంగల్ (అక్షరం న్యూస్): :** మిస్ వరల్డ్ 2025 పోటీలో పాల్గొనడానికి వివిధ దేశాల నుండి వచ్చిన అందగత్తెలు.. భారతీయ సంస్కృతి, వారసత్వాన్ని ఆస్వాదించడానికి పర్యటనలో భాగంగా ఈరోజు బుధవారం చారిత్రాత్మక నగరమైన ఓరుగల్లికి వచ్చారు. హైదరాబాద్ నుండి ప్రత్యేకంగా వరంగల్ చేరుకున్న ఈ సుందరీమణుల బృందానికి హన్మకొండలోని హరిత కాకతీయ రిసార్ట్‌లో ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రవీణ్య, నగర పోలీసు కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్, పలువురు సీనియర్ అధికారులు, స్థానిక మహిళలు వారికి సాంప్రదాయ

## ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ

# అట్రాసిటీ కేసు



# మోదీ అధ్యక్షతన సీసీఎస్ భేటీ

న్యూఢిల్లీ, మే 14: ప్రధాని మోదీ అధ్యక్షతన బుధవారం భద్రతా వ్యవహారాలపై క్యాబినెట్ కమిటీ (సీసీఎస్) సమావేశం జరిగింది. భారత్, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ తర్వాత సీసీఎస్ భేటీ కావడం ఇదే తొలిసారి. తాజా భద్రతా పరిస్థితులు, దేశ సన్నద్ధతపై సమావేశంలో చర్చించారు. కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర హోం మంత్రి అమిత్ షా పాల్గొన్నారు. కాగా, మహా దళపతి (సీడీఎస్) అనిల్ చౌహాన్‌తో పాటు త్రివిధ దళాధిపతులు బుధవారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును కలిసి ఆపరేషన్ సిందూర్ గురించి వివరించారు. మరోవైపు, భారత్–పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ భద్రతను కేంద్రం మరింత పెంచింది. ఇటీవల జరిపిన సమీక్షలో భాగంగా ఆయనకు ప్రస్తుతం కల్పిస్తున్న జెడ్ కేటగిరీ సెక్యూరిటీలో మరో రెండు బుల్లెట్ ప్రూఫ్ వాహనాలను చేర్చినట్లు అధికార వర్గాలు తెలిపాయి.



## అప్పులకు వడ్డీలు

# చెల్లిస్తున్నాం

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**



# కర్రెగుట్టల్లో 31 మంది మావోయిస్టులు హతం

21 ఎన్‌కౌంటర్లు జరిగాయని చెప్పారు. అడవుల్లో 450 బీర్ బాంబులు, ఐఈడీలను గుర్తించి నిర్వీర్యం చేసినట్లు తెలిపారు. మొత్తం 31 మంది మావోయిస్టులు చనిపోయారని, ఇప్పటివరకు 28 మందిని గుర్తించామని, ఏడుగురి మృతదేహాలను వారి కుటుంబాల కు అప్పగించామని వివరించారు. వీరందరిపై రూ. 1.72 కోట్ల రివార్డు ఉందన్నారు. బలగాల దాడిలో చాలా మంది మావోయిస్టులు మృతి చెందారని, సెర్చ్ ఆపరేషన్‌లో మృతదేహాలు దొరుకుతున్నాయని తెలిపారు.
మృతుల్లో చాలా మంది కీలక నేతలు కూడా ఉంటారని పేర్కొన్నారు. ప్రధా న నేతలు చనిపోవడం లేదా గాయపడడం జరిగిందని తెలిపారు. గుట్టల్లో 214 మావోయిస్టు డంపులు గుర్తించామని, భారీగా ఐఈడీలు, డిటోనేటర్లు, బీజీఎల్ లాంచర్లు, వైర్లు, విప్లవ సాహిత్య పుస్తకాలు, జనరేటర్లు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. నాలుగు ఆయుధ తయారీ ఫ్యాక్టరీలను ధ్వంసం చేశామన్నారు. చనిపోయిన మావోయిస్టుల నుంచి అధునాతన మెషిన్‌గన్స్, ఏకే 47, ఇన్సాస్ తుపాకు లు లభించాయని వెల్లడించారు. ఈ ఆపరేషన్‌లో తాము అనుకున్న దానికంటే ఎక్కువే సాధించామన్నారు. మావోయిస్టుల సమస్యను అంతం చేసే క్రమంలో ఇది ఆరంభమేనని.. దేశంలో మార్చి 2026కల్లా నక్సల్స్‌ను పూర్తిగా ఏరిపారేస్తామని సింగ్ స్పష్టం చేశారు. ఈ ఆపరేషన్‌లో 18 మంది జవాన్లు గాయపడ్డారన్నారు. మావోయిస్టుల కు లొంగిపోవడం తప్ప మరో అవకాశం లేదని చెప్పారు. లొంగిపోయిన వారికి పునరావాసం కల్పిస్తామన్నారు.

వచ్చే మార్చి కల్లా నక్సల్స్ రహిత దేశం: షా

భద్రతా బలగాలు కర్రెగుట్టల్లో 31 మంది కరుడుగట్టిన నక్సలైట్లను హతమార్చడం ద్వారా దేశాన్ని నక్సల్స్ రహితం గా మార్చే లక్ష్యంలో కీలక ముందడుగు వేశాయని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. దేశంలో నక్సలిజాన్ని తుడిచిపెట్టేందుకు ప్రధాని మోదీ నాయకత్వంలో ప్రభు త్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని చెప్పారు. మార్చి 31, 2026 కల్లా దేశాన్ని నక్సల్స్ రహితంగా చేస్తామని మరోసారి భారతీయులకు హామీ ఇస్తున్నట్లు బుధవారం ఆయన ఎక్స్‌లో పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు

హుజూరాబాద్ (అక్షరం న్యూస్): :

హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదైంది. నగరంలోని ఎర్రగడ్డలో ఉంటున్న మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ తెలంగాణ వ్యవసాయ, రైతుల సంక్షేమ కమిషన్ సభ్యుడిగా వ్యవరిస్తున్నారు.

ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు
బంజారాహిల్స్, మే 14 (ఆంధ్రజ్యోతి): హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదైంది. నగరంలోని ఎర్రగడ్డలో ఉంటున్న మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ తెలంగాణ వ్యవసాయ, రైతుల సంక్షేమ కమిషన్ సభ్యుడిగా వ్యవరిస్తున్నారు. ఈ నెల 14న బంజారాహిల్స్‌లో మీడియాతో సమావేశంలో పాడి కౌశిక్‌రెడ్డి టీజీఎస్ గ్రూప్-1 పరీక్షల్లో భారీ స్కామ్ జరిగిందని, ఇందులో రాములు నాయక్ అతని కోడలు కడావత్ రోజాబాయి ముఖ్య పాత్ర పోషించారని ఆరోపించారు.

కౌశిక్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు తమ గౌరవానికి, ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఉన్నాయని పేర్కొంటూ రాములు నాయక్ బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బంజారాహిల్స్ పోలీసులు కౌశిక్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతన అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలి..

**ఇంటర్ విద్య డైరెక్టర్ కు టీజీ జెఎల్ఏ బి 475 అసోసియేషన్ వినతి పత్రం...**
**నూతన అధ్యాపకుల సర్వీసు కు సంబంధించిన ఎలాంటి నష్టం రానీయం..**
**ఇంటర్ విద్య డైరెక్టర్ హామీ..**
**ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులకు రవాణా సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తున్నాం...**
**ఇంటర్ విద్య డైరెక్టర్ గారు వెల్లడి**





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 14 /వైరా (అక్షరంన్యూస్ )

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న నూతన అధ్యాపకులు యొక్క సమస్యలను పరిష్కరించాలని బుధవారం తెలంగాణ
ఇంటర్ విద్య డైరెక్టర్ మరియు తెలంగాణ
ఇంటర్ బోర్డు కార్యదర్శి శ్రీ కృష్ణ ఆదిత్య ఐఏఎస్ కి వినతిపత్రం ఇచ్చినట్లు తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ బి475 రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ వసుకుల శ్రీనివాస్, డాక్టర్ కుప్పిశెట్టి సురేష్ తెలిపారు.
ఈరోజు హైదరాబాదులోని నాంపల్లి ,తెలంగాణ ఇంటర్ బోర్డు కార్యాలయంలో గౌరవ ఇంటర్విద్య డైరెక్టర్ తో టీజి జెఎల్ఏ బి475 ప్రతినిధుల సమావేశం నిర్వహించడం జరిగింది.
ఈ సందర్భంగా 2023 మే నెలలో క్రమబద్ధీకరించబడ్డ నూతన అధ్యాపకులకు ,రెగ్యులేషన్ ప్రాసెస్ పూర్తి చేయాలని, వార్షిక ఇంక్రిమెంట్ విషయంలో కొంతమంది కావాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని, గౌరవ ఇంటర్ విద్యా డైరెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. వారు సానుకూలంగా స్పందిస్తూ, నూతన అధ్యాపకుల సర్వీస్ విషయాలకు సంబంధించి ఎవరికి ఎలాంటి నష్టం జరగకుండా చూస్తామని ,ఎవరైనా కావాలని ఉద్దేశపూర్వకంగా ఇబ్బందులు పెడితే ,ఇంటర్ విద్య ఆఫీసర్స్ దృష్టి తీసుకురావలసిందిగా తెలియజేస్తూ ,ఈ నెల 22 నుంచి నిర్వహించే ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ ఎగ్జామ్స్ సమర్థవంతంగా నిర్వహించాలని,
2025 -26 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు ఎక్కువగా ఉండేటట్లు చూడాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివి విద్యార్థులకు న్యాయమైన విద్య అందించినట్లు చూడాలని కోరారు .
ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ 475,తరఫున పలు సూచనలు చేశారు. గౌరవ ఇంటర్ విద్యా డైరెక్టర్ స్పందిస్తూ, ప్రభుత్వ జూనియర్ కళాశాల చదివి విద్యార్థులకు రవాణా సౌకర్యాలు అందుబాటులో ఉండేటట్లు, జిల్లా ఇంటర్ విద్యాఆఫీసర్లు , సంబంధిత జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్ళామని, ప్రభుత్వ జూనియర్ కళాశాల
చదివి విద్యార్థులకు రవాణా సౌకర్యాలు
ఈ విద్యా సంవత్సరం నుంచి అందుబాటులో ఉండేటట్లు చూస్తామని తెలిపారు .
అదే విధంగా వారికి హాస్టల్లో వసతి కల్పించే విషయంలో, జిల్లా కలెక్టర్ సహకారం కూడా తీసుకుంటామని తెలిపారు .ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థుల అటెండెన్స్ పెరగటానికి సరైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేసే సిబ్బంది మరింత అంకితభావంతో పనిచేయాలని కోరారు .
ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ -475,రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు, డాక్టర్ వి శ్రీనివాస్ డాక్టర్ కొప్పిశెట్టి సురేష్ మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయిని శ్రీనివాస్ ,గోవర్ధన్ ,పూర్ణచందర్, సాయిలు, కేపీ శోభన్ బాబు, రాష్ట్ర మహిళా కార్యదర్శి సంగీత, షాహినా బేగం, విశాలాక్ష్మి, వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, రాష్ట్ర కౌన్సిలర్, హరగోపాల్, పాతూరి రాజిరెడ్డి, గోక గణేష్, భాస్కర్ ,గుమ్మడి మల్లయ్య ,ఏ తిరుపతిరావు ,దాసు నాగరాజు, బండి నరసింహా, రాజు, ప్రేమ సాగర్ ,నవీన రెడ్డి, ప్రశాంత్ రజినీకాంత్ జి వెంకటేశ్వర్లు బండి ప్రసాదు ,కలీముల్లా, గుండె రావు, రాములు గణేష్ మేదర వెంకట ముత్యం తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి వేళల్లో సంక్షేమ పథకాలు..

**ప్రతి ఇంటికి, ప్రతి ఊరికి ప్రభుత్వం ఖర్చు చేసిన వివరాలు లెక్కల తో సహా త్వరలో వెల్లడిస్తాం..**
**ఇల్లు ఇస్తామని టిఆర్ఎస్ నాయకులు**
**10 సంవత్సరాలు మోసం చేశారు..**
**రాష్ట్రంలో ఇల్లు లేని వారందరికీ**
**ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తాం..**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 14 (అక్షరంన్యూస్)
రైతు రుణమాఫీ, రైతు భరోసా, రాజీవ్ యువ వికాసం, సన్న బియ్యం ఇలా ప్రతి ఇంటికి వేళల్లో రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం మధిర నియోజకవర్గము ఎర్రుపాలెం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు.ప్రతి ఇంటికి, ప్రతి ఊరికి ప్రభుత్వం ఖర్చు చేసిన వివరాలు లెక్కల తో సహా త్వరలో వెల్లడిస్తాం అన్నారు.ధనిక రాష్ట్రాన్ని చేతిలో పెడితే పదేళ్లు పాలించిన వారు రాష్ట్రాన్ని గాలికి వదిలేసారు, 7 లక్షల కోట్ల అప్పులు చేసి వెళ్లిపోయారు.ఆదాయం లేకపోయినా, అప్పులకు వడ్డీలు చెల్లిస్తూ మొదటి ఏడాదిలోనే పెద్ద సంఖ్యలో ప్రజల కోసం ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా వైద్య శాఖకు 11,600 కోట్లు ఖర్చు పెడుతున్నాము రాబోయే రోజుల్లో వైద్య రంగానికి మరింత నిధులు కేటాయిస్తాం అన్నారు.ఇల్లు ఇస్తామని టిఆర్ఎస్ నాయకులు 10 సంవత్సరాలపాటు రాష్ట్ర ప్రజలను మోసం చేశారని వివరించారు.ప్రజా ప్రభుత్వం ఐదు సంవత్సరాలలో రాష్ట్రంలో ఇల్లు లేని వారందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తాం అన్నారు.మొదటి సంవత్సరం ప్రతి నియోజకవర్గంలో 3500 ఇల్లు నిర్మిస్తున్నామని, ఇ 0దుకు 22,500 కోట్లు కేటాయించాం అన్నారు.అడవి హక్కు చట్టం ద్వారా పట్టా పొందిన రైతులందరికీ ఇందిరా గిరి జలవికాసం ద్వారా ఉచితంగా బోర్లు, పంప్ సెట్లు, సోలార్ విద్యుత్తు, పామ్ ఆయిల్, అవకాడో మొక్కలు ఉచితంగా అందజేస్తామన్నారు.ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. అందులో భాగంగా మొదటి సంవత్సరం స్వయం సహాయక సంఘాలకు 21 వేల కోట్ల పుట్టి లేనివాడు అందజేశాం అన్నారు.రాష్ట్రంలో 90 లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయి వారందరికీ 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా వైద్యం అందిస్తున్నామని తెలిపారు. గతంలో పెద్ద రోగం వస్తే ఇల్లు వాకిలి అమ్ముకోవాల్సిన పరిస్థితి ఉండేది అన్నారు.రాజు ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని ఐదు లక్షల నుంచి పది లక్షలకు పెంచాం, ఆధారంగా కొత్త చికిత్సలను చేర్చాం రాష్ట్ర ప్రజలకు ప్రజా ప్రభుత్వం ఇస్తున్న పెద్ద భరోసా ఇది అన్నారు.తెల్ల రేషన్ కార్డు ఉన్న కుటుంబానికి వందరోజుల పని కల్పిస్తున్నాం, అదే కుటుంబంలో పిల్లలు చదువుకునేందుకు ప్రపంచ స్థాయి నైపుణ్యం కలిగిన యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభించారు, ప్రతి అసెంబ్లీ



నియోజకవర్గానికి ఒక యంగ్ ఇండియా స్కూల్ నిర్మిస్తాం అన్నారు. ఈ పాఠశాల నిర్మాణానికి 11,600 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు.తెల్ల రేషన్ కార్డు ఉన్న పిల్లలు చదువుకుంటే వారి ఫీజు రియంబర్స్మెంట్ చేస్తున్నాం అన్నారు.90 లక్షల కుటుంబాలకు సన్న బియ్యం అందిస్తున్నాం అన్నారు.500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 2 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, మహిళలు రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కలిగిస్తున్నాం అన్నారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను ప్రక్షాళన చేసి ఇప్పటికే 56 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం, మరో 30 వేల ఉద్యోగాలు త్వరలో భర్తీ చేయబోతున్నాం అన్నారు.ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు యువత తమ కాళ్లపై తాము నిలబడేందుకు 9,000 కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకానికి ప్రారంభించామని, జూన్ 2న సాంక్షన్ లెటర్లు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ పథకం ద్వారా ఐదు లక్షల మంది నిరుద్యోగ యువతీ యువకులకు ప్రయోజనం చేకూరుతుందనీ డిప్యూటీ సీఎం అన్నారు.

ఓరుగల్లులో సందడి చేసిన

# సుందరీమణులు !

పద్ధతిలో మేళతాళాలు, బతుకమ్మలతో స్వాగతం పలికారు. అనంతరం హరిత కాకతీయ ప్రాంగణంలో స్థానిక మహిళలతో కలిసి ఈ సుందరీమణులు బతుకమ్మ ఆడారు.

ఆ తర్వాత అందగత్తెల బృందం యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప ఆలయానికి బయలుదేరింది. ఆలయ ప్రాంగణంలో వారందరూ కలిసి గ్రూప్ ఫోటో దిగారు. టూరిజం గైడ్ లు వారికి ఆలయ విశిష్టత, కాకతీయ నిర్మాణ నైపుణ్యాల గురించి వివరంగా వివరించారు. రామప్ప నిర్మాణ శైలి, శిల్పాలలోని జీవకళను చూసి వారు అబ్బురపోయారు.
తెలంగాణ సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ నృత్యానికి, ప్రపంచ ప్రఖ్యాత రామప్ప ఆలయ శిల్ప సౌందర్యానికి వారు మంత్రముగ్ధులయ్యారు. ఈ పర్యటన కోసం జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. మొత్తంగా వెయ్యి మందికి పైగా పోలీసు సిబ్బందితో ఈ పర్యటనకు భద్రత కల్పించారు.

# పిల్లర్ గుంతలో పడి ఇద్దరు చిన్నారుల దుర్మరణం

హైదరాబాద్, : ఓ భవన నిర్మాణంలో పిల్లర్ గుంతలో పడి ఇద్దరు చిన్నారులు ప్రాణాలు కోల్పోయి సంఘటన ఉప్పల్ లో చోటు చేసుకుంది. మృతి చెందిన బాలురు అర్జున్ (8) , మణికంఠ (15)గా గుర్తించారు. జోగులాంబ గద్వాల జిల్లా నుంచి కుటుంబంతోపాటు వలస వచ్చి ఉప్పల్‌లోని కుర్మానగర్‌లో నివాసం ఉంటున్నారు.
చిన్నారుల తల్లిదండ్రులు అక్కడే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు చేసుకుంటే జీవనం కొనసాగిస్తున్నారు. ఇద్దరు చిన్నారులు మంగళవారం సాయంత్రం నుంచి కనిపించక పోవటంతో తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు కుటుంబసభ్యుల ఇచ్చిన ఫిర్యాదులో మిస్సింగ్ నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు రాత్రి నుండి గాలింపు చేపట్టగా బుధవారం ఉదయం భాగాయత్‌లో కుల సంఘాల భవన నిర్మాణానికి కేటాయించిన స్థలంలో తవ్విన పిల్లర్ గుంతలో అర్జున్, మణికంఠ మృతదేహాలు లభ్యమైంది.

అనేక కోణాల్లో దర్యాప్తు
ఈ ఘటనపై అనేక కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. బాలురు ఆ గుంత దగ్గర ఆడుకుంటూ ప్రమాదవశాత్తు పడ్డారా? లేక మరేదైనా కారణం ఉందా..? అనే కోణం దర్యాప్తు చేస్తున్నారు. స్పష్టత కోసం కుటుంబ సభ్యులతోపాటు చుట్టు పక్కల వారి విచారిస్తున్నారు. బాలురును వెతికేందుకు హైడ్రా అధికారులు, అగ్నిమాపక సిబ్బంది, డిఆర్ఎఫ్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని సహాయ సహకారాలు అందించారు. జీవనోపాధి కోసం వచ్చి ఇలా ఇద్దరు పిల్లలు కోల్పోవటంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. పోలీసులు చిన్నారు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.

# అప్పులకు వడ్డీలు చెల్లిస్తున్నాం

మధిర, : రాష్ట్రంలో ఆశించిన స్థాయిలో ఆదాయం లేకపోయినా.. అప్పులకు మాత్రం క్రమం తప్పకుండా వడ్డీలు చెల్లిస్తూనే ఉన్నామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం మధిర నియోజకవర్గం ఎర్రుపాలెంలో మీడియాతో ఆయన మాట్లాడారు. గత పదేళ్ల పాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇండ్లు ఇస్తామని మభ్య పెట్టిందని ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తున్నామన్నారు. ధనిక రాష్ట్రాన్ని బీఆర్ఎస్ చేతిలో పేడితే.. రూ. 7లక్షల కోట్ల అప్పులు చేసి వెళ్లిపోయిందని ఆరోపించారు. ఆర్థిక ఇబ్బందులు చుట్టుముట్టినా.. రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. 90లక్షల కుటుంబాలకు సన్న బియ్యం అందజేస్తున్నామన్నారు.

నిరుద్యోగులకు ఉపాధి..
నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా రూ. 9వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించామని మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. జూన్ 2న లబ్ధిదారులకు ఆర్థిక సాయానికి సంబంధించి ధ్రువీకరణ పత్రాలను అందజేస్తామన్నారు. రాజీవ్ యువ వికాసం స్కీమ్‌కు సంబంధించి సోషల్ మీడియాలో సిబిల్ స్కోర్ పేరుతో అసత్య ప్రచారం జరుగుతోందని ఆయన మండిపడ్డారు. ఫేక్ ప్రచారాలను ఎవరూ నమ్మొద్దని యువతకు విజ్ఞప్తి చేశారు.

నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు..
రాష్ట్ర వ్యాప్తంగా నిరుపేదలకు ఇదిరమ్మ ఇండ్లు నిర్మించి ఇచ్చేందుకు ప్రభుత్వం రూ. 22,500 కోట్లు ఖర్చు చేస్తుందని భట్టి తెలిపారు. ఇళ్లు లేని వాళ్లు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఇక వ్యవసాయం, ఉచిత విద్యుత్ కోసం ప్రభుత్వం ఏటా రూ. 12,500 కోట్లు ఖర్చు చేస్తోందని పేర్కొన్నారు. ఈనెల 18న నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేటలో సీఎం రేవంత్ రెడ్డి పథకాన్ని ప్రారంభించబోతున్నారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.

# జలసౌధలో కొలువుల పండుగ..

ఇది కేవలం ఉద్యోగం కాదు, ఒక భావోద్వేగం. ఈ భావోద్వేగానికి ప్రతినిధులు మీరు అని ముఖ్యమంత్రి అన్నారు. మీ భావోద్వేగంతో కొన్ని పార్టీలు రాజకీయ లబ్ది పొందాయి అని విమర్శించారు.

2 లక్షల కోట్లు ఖర్చుపెట్టినా తెలంగాణలో ఉమ్మడి రాష్ట్రంలో మొదలు పెట్టిన ప్రాజెక్టులు పూర్తి కాలేదన్నారు. "ప్రాజెక్టులు ఎందుకు పూర్తి కాలేదు? ఆ నిధులు ఎవరి జేబుల్లోకి వెళ్లాయి?" అని ప్రశ్నించిన ముఖ్యమంత్రి, ఈ అంశంపై మేధావులు, ఉద్యోగులు ఆలోచన చేయాలని సూచించారు.
నీటిపారుదల శాఖలో ఖాళీలను భర్తీ చేసి, ప్రాజెక్టుల పూర్తి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని వివరించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ పదిహేను నెలల్లో ఒక నీటిపారుదలశాఖలోనే 1161 ఉద్యోగా ఖాళీలను భర్తీ చేసినట్టు తెలిపారు.ఆనాడు ఇరిగేషన్ ప్రాధాన్యతగా తీసుకుని నెహ్రూ సాగునీటి ప్రాజెక్టులు కట్టారు.. గతంలో కట్టిన సాగునీటి ప్రాజెక్టులు ఎన్ని ఉపద్రవాలు వచ్చినా ఇప్పటికీ చెక్కు చెదరలేదు. కానీ కాళేశ్వరం మూడేళ్ళలోనే కట్టడం, కూలడం రెండూ జరిగిపోయాయి అని విమర్శించారు.లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరంతో 50 వేల ఎకరాలకు కూడా సాగునీరు ఇవ్వలేకపోయారు. ఎలా కట్టకూడదో, ఎలా కడితే ప్రజలకు నష్టం జరుగుతుందో అనే దానికి ఉదాహరణ కాళేశ్వరం. అందుకే ఇంజనీర్ల పని ఇంజనీర్లే చేయాలి, రాజకీయ నాయకుల పని రాజకీయ నాయకులే చేయాలి అని స్పష్టం చేశారు.తెలంగాణ ప్రజల బిగ్గెస్ట్ సెంటు మెంట్ నీళ్లు అని.. నీళ్లు అందించే సాగునీటి ప్రాజక్టుల నిర్మాణంలో జాగ్రత్తలు పాటించాలి రేవంత్ రెడ్డి తెలిపారు. పరిమిత జ్ఞానంతో రాజకీయ నాయకులు చెప్పే మాటలు వింటే నష్టపోయేది మీరే అని అన్నారు. కాగా, మఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్ఎల్బీసీ, సీతారామ, దేవాదుల, నెట్టెంపాడు, సమ్మక్క సారక్క ప్రాజెక్టులను ప్రాధాన్యంగా తీసుకొని పూర్తి చేస్తామని తెలిపారు. అలాగే, గ్రూప్ వన్ నియామకాలను త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

సరిహద్దు ఉద్రిక్తతలతో.. అందాల పోటీలకు

# ముడిపెట్టొద్దు

నిర్వహించిన హెరిటేజ్ వాక్‌కు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు ప్రారంభం కావడానికి ఏడాది ముందే అందాల పోటీల నిర్వహణ కసరత్తు మొదలైందని గుర్తుచేశారు.
ఓరుగల్లు అంటేనే తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, చరిత్రకుకు నిలువెత్తు నిదర్శనమన్నారు. మిస్‌వరల్డ్ పోటీలు ప్రపంచ వేడుక అని, పర్యాటక ప్రాముఖ్యతను ప్రపంచానికి చాటేందుకు ఇది చక్కటి అవకాశమని అన్నారు. వరంగల్ భవ్య, దివ్య, నవ్య నగరంగా పేర్గాంచిందని, ఇక్కడి సంస్కృతి, సంప్రదాయాలు, వారసత్వ సంపద, చారిత్రక ప్రదేశాలు గొప్ప అనుభూతిని కలిగిస్తాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో వరంగల్ నగరాన్ని రెండో రాజధానిగా అభివృద్ధి చేస్తున్నట్టు వివరించారు. త్వరలో మామునూరుకు ఎయిర్‌పోర్టు రానుందన్నారు.

# మే 20 వ తేదీన జరిగే దేశ వ్యాప్త కార్మిక సమ్మెను విజయవంతం చేయండి




**చొప్పదండి/ కరీంనగర్, మే 14( అక్షరం న్యూస్)**
చొప్పదండి బజారు హమాలీలతో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పోస్టర్స్ ఆవిష్కరణ చేశారు.
ఈ కార్యక్రమంకీ సీఐటీయూ మండల కార్యదర్శి గంగిపెల్లి కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ హమాలి కార్మికులు మే 20వ తేదీన జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె లో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని కోరారు.బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కార్మికుల పొట్ట కొట్టే చట్టాలను తీసుకువచ్చిందని, పూర్వకాలంలో పోరాడి సాధించుకున్న కార్మికవర్గం అనేక త్యాగాలు,పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్స్ లుగా తీసుకొచ్చి వాటి అమలుకు కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోందని,.దిన్ని నిరసిస్తూ మే 20 తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని కేంద్ర రాష్ట్ర సంఘాలు పిలుపునిచ్చాయని అన్నారు.నాలుగు లేబర్.కోడ్స్ అమలు జరిగితే కార్మిక సంఘాల ఏర్పాటు కష్టతరం అవుతుందని,కార్మికుల సమష్టి బేరసారాల శక్తి నిర్వీర్యం చేయబడుతుందని,ఉద్యోగ భద్రత,ఉపాధి భద్రత కోల్పోతారని,కార్మిక శాఖ కూడా నిర్వీర్యం చేయబడుతుందని అన్నారు.అందుకని 4 లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలని,కనీస వేతనం రూ 26000 రూపాయలు ఇవ్వాలని,సామాజిక భద్రత కల్పించాలని కోరారు. పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాల బోనస్,ప్రావిడెంట్ ఫండ్ ఇవ్వాలి . హమాలీలకు ప్రభుత్వమే గుర్తింపు కార్డులు ఇవ్వాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని యూనియన్ పని హక్కు ప్రాథమిక హక్కుగా గుర్తించాలని, ఉచిత విద్య వైద్యం , నీరు మరియు . అందరికీ గృహ నిర్మాణ వసతి కకల్పించాలని డిమాండ్ చేశారు.పై అంశాలపై ఈ సమ్మె నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ శేఖర్,పెద్ది రవి, కనకరాజు ,భూమయ్య,అంజయ్య,రమేష్,అశోక్ ,కనుకయ్య తిరుపతి పాల్గొన్నారు.

# ఆటోపల్టీ... 8 మందికి గాయాలు

## క్షతగాత్రులను 108 వాహనంలో ఖమ్మం గవర్నమెంట్ హాస్పిటల్ తరలింపు..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 14/ తల్లాడ (అక్షరంన్యూస్ )**

తల్లాడ : ఆటో పల్టీ కొట్టిన ప్రమాదంలో 8 మంది గాయాలైన ఘటన బుధవారం తల్లాడ మండలంలో జరిగింది. 108 సిబ్బంది, స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ హమాలీ కాలనీకి చెందిన మహిళలు తల్లాడ మండలం పాత మిట్టపల్లి లోని దశదినకర్మ హాజరై తిరిగి వస్తుండగా అంజనాపురం సమీపంలో జాతీయ రహదారిపై ఆవుదూడ ఎదురుగా వస్తుందని ఓ కారు డ్రైవర్ సడన్ బ్రేక్ వేశాడు. ఆవు దూడ బెదిరి ఆటో, బైక్ కు తగలడంతో
వీరు ప్రయాణిస్తున్న ఆటో పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో తల్లాడకు చెందిన వ్యక్తి గురుపాదం బైక్ పై నుంచి పడటంతో రెండు కాళ్లు విరిగిపోయాయి.
పాల్వంచ హమాలి కాలనీకి చెందిన గొర్రె ముచ్చు అరుణ, ఎం ఆరోగ్యమ్మ, జి మౌనిక, మణెమ్మ, సిరి, జ్ఞాన సుందరి, ఝాన్సీ ఒకే కుటుంబానికి చెందినవారు గాయపడ్డారు. క్షతగాత్రులను 108 వాహనంలో ఖమ్మం గవర్నమెంట్హాస్పిటల్ తరలించారు.ఆటోలో కొణిజర్ల మండలానికి చెందిన మరో ఇద్దరు ఉన్నట్లు తెలిసింది. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# అభివృద్ధి పనులు పది కాలాల పాటు ఉండేలా నాణ్యతతో చేపట్టాలి....

### రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు రఘునాథపాలెం మండలం చింతగుర్తిలో రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల..

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 14 (అక్షరంన్యూస్)

అభివృద్ధి పనులు పది కాలాలపాటు
ఉండేలా నాణ్యతతో చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత,
జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

బుధవారం మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు రఘునాధపాలెం మండలం చింతగుర్తి గ్రామం ఎస్.సి. కాలనీలో సి.ఆర్.ఆర్. (ఎస్.సి.పి.) నిధులు 40 లక్షల అంచనా విలువతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్ ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా లిమంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి రఘునాధపాలెం మండలంలో అభివృద్ధి పనులను క్రమపద్ధతిలో చేపట్టామని తెలిపారు. సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులను వర్షాకాలం లోగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని, ప్రస్తుతం చేసే పనులు పది కాలాలపాటు ఉండేలా నాణ్యతతో పూర్తి చేయాలని అన్నారు.



మన పరిసరాలను మనం శుభ్రంగా ఉంచుకోవాలని, పారిశుధ్యం పాటిస్తేనే మన ఆరోగ్యం బాగా ఉంటుందని అన్నారు. రైతులు పంట మార్పిడి విధానం అమలు చేయాలని, ఆయిల్ పామ్ వంటి లాభ సాటి పంటలు సాగు చేయాలని తెలిపారు. విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులు చేపట్టిందని మంత్రి తెలిపారు. రఘునాథ పాలెం మండలంలో వైద్య కళాశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మిస్తున్నామని, ఆదర్శ మండలంగా దీనిని అభివృద్ధి చేసేందుకు అన్ని చర్యలు పకడ్బందీగా చేపట్టామని మంత్రి తెలిపారు.

# వేసవి తీవ్రతకు అల్లాడుతున్న భారతావనికి చల్లటి కబురు.

**అక్షరం న్యూస్. మే 14**
దేశానికి అత్యధికంగా వర్షపాతాన్నిచ్చే నైరుతి రుతుపవనాలు మరింత చురుగ్గా కదులుతున్నాయి. 0మంగళవారం మధ్యాహ్నం నాటికి అవి దక్షిణ అండమాన్ సముద్రం, నికోబార్ దీవులు, దక్షిణ బంగాళాఖాతంతో పాటు ఉత్తర అండమాన్ సముద్రంలోని కొన్ని భాగాలకు విస్తరించినట్లు భారత వాతావరణ విభాగం (ఐఎండీ) వెల్లడించింది. రుతుపవనాల ఆగమనం దృష్ట్యా గత రెండు రోజులుగా నికోబార్ దీవుల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయని పేర్కొంది. దక్షిణ బంగాళాఖాతం, నికోబార్ దీవులు, అండమాన్ సముద్రంపై పశ్చిమ దిశ నుంచి వీస్తున్న గాలుల బలం పెరిగింది. సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎగువన వీటి వేగం 20 నాట్లకు చేరింది. కొన్ని ప్రాంతాల్లో అవి 4.5 కిలోమీటర్ల వరకూ విస్తరించాయి.మేఘావృతానికి సూచికగా పరిగణించే ఔట్ గోయింగ్ లాంగ్వేవ్ రేడియేషన్ (ఓఎల్ఆర్) కూడా ఈ ప్రాంతంలో తగ్గింది. రానున్న మూణ్నాలుగు రోజుల్లో దక్షిణ అరేబియా సముద్రం, మాల్దీవులు, కొమొరిన్ ప్రాంతంలోని మరిన్ని భాగాలకు, అండమాన్ నికోబార్ దీవులంతటికి, అండమాన్ సముద్రంలోని మిగతా భాగాలకు విస్తరించేందుకు ఇవి దోహదపడతాయని ఐఎండీ వివరించింది. మే 27 నాటికి ఈ రుతుపవనాలు కేరళను తాకే అవకాశం ఉన్నట్లు తెలిపింది. సాధారణంగా ఇవి జూన్ 1 నాటికి కానీ ఈ రాష్ట్రానికి చేరుకోవు. 2009లో అవి మే 23నే కేరళను తాకాయి. ఆ తర్వాత.. మళ్లీ ఇవి సాధారణం కన్నా ముందుగా రావడం ఇదే మొదటిసారవుతుంది. ఈసారి సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. మన దేశంలో 52% నికర సాగు భూమికి ఇప్పటికీ వర్షపాతమే ప్రధాన ఆధారం. దేశ మొత్తం వ్యవసాయ ఉత్పత్తిలో ఈ సాగు భూమి నుంచి ఏకంగా 40% దిగుబడి వస్తుంది. అందుకే భారత ఆహార భద్రత, ఆర్థిక స్థిరత్వంలో నైరుతి రుతు పవనాలు కీలక పాత్ర పోషిస్తాయి. దేశవ్యాప్తంగా తాగునీరు, విద్యుత్ ఉత్పత్తికి కీలకమైన జలాశయాలను తిరిగి నింపడానికి, జీడీపీ తోడ్పాటుకు ఇది ఎంతో ముఖ్యం.

# గోదావరిఖని వ్యాపారులకు అండగా నిలిచిన మనాలి ఠాకూర్

జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బుధవారం నూతన వ్యాపార నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అక్కడ ఉన్న స్థానిక వ్యాపారస్తులను కలుసుకుని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. నిర్మాణ సమయంలో ఎదురయ్యే అసౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని, రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ గారి ఆదేశాల మేరకు తాత్కాలికంగా వారి వ్యాపారాల నిమిత్తంగా ప్రత్యామ్నాయ స్థలాన్ని కేటాయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు శ్రీ రాజ్ ఠాకూర్ గారి సతీమణి, మక్కాన్ సింగ్ సేవ సమితి చైర్మన్ శ్రీమతి మనాలి ఠాకూర్ పాల్గొని వ్యాపారస్తులకు ధైర్యం చెబుతూ సహకారాన్ని అందించారు. అలాగే పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మహంకాళి స్వామి బొంతల రాజేష్ కార్యక్రమంలో పాల్గొని తమ సంపూర్ణ మద్దతును తెలియజేశారు.



## 18న వస్తానవి సంతాప సభ : పోస్టర్ల ఆవిష్కరణ..



**ఖమ్మంస్టాఫ్ రిపోర్టర్ మే 14 (అక్షరంన్యూస్)**

ప్రపంచ ప్రసిద్ధ ధార్మిక పండితులుగా , గొప్ప మానవతా వాదిగా పేరు గాంచిన హజరత్ మౌలానా మొహమ్మద్ వస్తానవి
( రహ్ ) సంతాప సభ ఈ నెల 18 తేదీన( ఆది వారం) జరుగ నున్న సందర్భంగా బుధ వారం స్థానిక జైన్ మసీదు లో సభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఇమామో ఖతీబ్ మోతి మసీద్ మౌలానా అబ్దుల్ ఘని రషాది ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో హాఫిజ్ మహమ్మద్ జవ్వాద్ అహ్మద్ , ముఫ్తీ అబ్దుల్ ఖలీక్, హాఫిజ్ ఇమ్రాన్ , సాద్, మౌలానా జబీయుల్లా ఖా స్మి , సయ్యద్ ఫరూక్ హుస్సేని, ఫర్హాన్ , బిఆర్ఎస్ మైనార్టీ జిల్లా అధ్యక్షుడు తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపట్నం లోని ఎల్లమ్మ పట్నాలకి హాజరైన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**చొప్పదండి /కరీంనగర్,మే 14 (అక్షరం న్యూస్)**
చొప్పదండి మండలంలోని భూపాలపట్నం గ్రామంలో జరుగుతున్న ఎల్లమ్మ పట్నాలకు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం హాజరై,అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస్ పథకంకీ సిబిల్ నిబంధన తొలగించటం హర్షణీయం

**–తొందరగా ఇంటర్వూలు నిర్వహించాలి**
**–ఎమ్మార్పీఎస్ జిల్లా యూత్ అధ్యక్షులు దీకొండ కుమార స్వామి**



**చొప్పదండి /కరీంనగర్,మే 14 (అక్షరం న్యూస్)**
రాజీవ్ యువ వికాస్ పథకానికి సిబిల్ స్కోర్ అవసరం లేదని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కరికి ఎంఆర్పిఎస్ కరీంనగర్ జిల్లా యూత్ అధ్యక్షులు దీకొండ కుమారస్వామి కృతజ్ఞతలు తెలియచేశారు.రాజీవ్ యువ వికాస్ తో యువతీ యువకులను స్వయం ఉపాధిలో ముందుకు పోవాలని దృఢ సంకల్పంతో ఈ పథకాన్ని అమలు అయ్యేలా చొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం చొరవ తీసుకొని త్వరగా ఇంటర్వ్యూలు పూర్తిచేసి, యూనిట్లు కేటాయించి అన్ని తెలంగాణ జిల్లాలోని అందరికంటే ముందు చొప్పదండి మండలంలో ఎక్కువ యూనిట్లు ఇచ్చి బడుగు, బలహీన, దళిత బిడ్డల అభివృద్ధికీ తోడ్పడాలని కవంఆర్పిఎస్ కరీంనగర్ జిల్లా యూత్ అధ్యక్షులు దీకొండ కుమారస్వామి కోరారు.

# ఏన్కూర్ జడ్.పి.హెచ్.ఎస్ కిపూర్వ విద్యార్థులచే రొటేటింగ్ చైర్ వితరణ..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 14/ వైరా (అక్షరంన్యూస్)**
2003- 2004 ఎస్ ఎస్ సి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా రొటేటింగ్ చైర్ జడ్పిహెచ్ఎస్ ఏనుకూరు కు ఇవ్వడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు కే సైదయ్య తెలిపారు .ఈ కార్యక్రమంలో 2003 -2004 బ్యాచికి చెందిన షేక్ ఇబ్రహీం, బి హరికృష్ణ, పి నరేష్ ,ఎల్ ప్రసాద్, ఎల్ సీతారాం,ఇతర విద్యార్థులు పాల్గొన్నారు.

# రక్త దాతలే ప్రాణదాతలు..

### నేలకొండపల్లి ఎస్సై సంతోష్..
### రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన పంచాయతీ కార్యదర్శి భాషా..
### నీ తోడు వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో
### మెగా రక్తదాన శిబిరం విజయవంతం..

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 14 /వైరా (అక్షరంన్యూస్ )
ఆపదలో ఉన్న రక్త అవసరత కలిగిన వారికి రక్తదానం చేస్తున్న రక్తదాతలే ప్రాణదాతలని నేలకొండపల్లి ఎస్సై సంతోష్ పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం చెరువు మాదారం ప్రభుత్వ పాఠశాలలో నీ తోడు వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతమైంది. నీ తోడు వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు నందిగామ మనోహర్ అధ్యక్షత వహించిన ఈ రక్తదాన శిబిరాన్ని చెరువు మాదారం గ్రామ కార్యదర్శి భాషా ప్రారంభించి,రక్తదానం చేసిన యువకులను అభినందించారు. అనంతరం శిబిరానికి మరో ముఖ్యఅతిథిగా హాజరైన నేలకొండపల్లి ఎస్సై సంతోష్ మాట్లాడుతూ యువకుల్లో చైతన్యాన్ని నింపి రక్త అవసరతపై అవగాహన కల్పించి రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన చెరువు మాదారం గ్రామానికి చెందిన నీ తోడు వెల్ఫేర్ సొసైటీ పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి వూటుకూరి రమేష్ ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.. ప్రాణాపాయ స్థితిలో ఉన్న మరెందుకు రక్త సాయం చేసేందుకు మరెన్నో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్సై సంతోష్,రమేష్ ను కోరారు. ఈ కార్యక్రమంలో రక్తదానం చేసిన రక్త దాతలకు సర్టిఫికెట్లను ఎస్ఐ చేతుల మీదుగా అందజేశారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జె సీతారాములు, కానిస్టేబుల్ వి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.





# ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు

**డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు**
**22 కోట్లతో 50 పడకల ఆసుపత్రి నిర్మాణం..**
**రాష్ట్ర ప్రజలకు వైద్య భరోసా అందించేలా ఆరోగ్యశ్రీ పథకం అమలు..**
**9 వేల కోట్ల రూపాయలతో రాజీవ్ యువ వికాసం పథకం అమలు..**
**22 వేల 500 కోట్ల రూపాయలతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు..**
**11 వేల 600 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం..**
**మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం, మధిర, బోనకల్ మండలాల్లో పర్యటించి కమ్యూనిటీ హెల్త్ సెంటర్, వివిధ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సి.ఎం.**



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 14 (అక్షరంన్యూస్)**

ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు తెలిపారు.బుధవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మధిర నియోజకవర్గంలో పర్యటించారు. ముందుగా ఎర్రుపాలెం మండల కేంద్రంలో 50 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా లిడిప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూలి దశాబ్దాల కాలంగా ప్రజల ఆకాంక్ష మేరకు ఎర్రుపాలెం మండల హెడ్ క్వార్టర్ లో 22 కోట్ల రూపాయలతో 50 పడకల ఆసుపత్రిని ప్రజా ప్రభుత్వం మంజూరు చేసి నేడు శంకుస్థాపన చేసుకుంటున్నామని అన్నారు. ఆసుపత్రి నిర్మాణ పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టి వేగవంతంగా పూర్తి చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు.గత సంవత్సర కాలంలో వైద్యశాఖ ద్వారా ప్రజా ప్రభుత్వం 11 వేల 600 కోట్ల రూపాయలను ఖర్చు పెట్టిందని అన్నారు. పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన దాదాపు 90 లక్షల కుటుంబాలకు వైద్యం కోసం ఆస్తులు అమ్ముకోవాల్సిన దుస్థితి రావద్దని ఆరోగ్య శ్రీ పథకం క్రింద కార్పొరేట్ ఆసుపత్రులలో 10 లక్షల వరకు వైద్యం చేయించుకునేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని అన్నారు.

పేదలకు 100 రోజుల ఉపాధి హామీ పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని, పేదల పిల్లల చదువు కునేందుకు వీలుగా రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్వహిస్తున్నామని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో నూతనంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులు 11 వేల 600 కోట్లతో ప్రారంభించామని అన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న 90 లక్షలకు పైగా కుటుంబాలకు ఇంజనీరింగ్, ఫార్మసీ, ఎంబీఏ వంటి పెద్ద పెద్ద కోర్సులు చదివేందుకు ఫీజు రీయంబర్స్మెంట్ పథకం అమలు చేస్తున్నామని, రేషన్ ద్వారా ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, అర్హులకు 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ సరఫరా, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రభుత్వ పరిధిలో ఉన్న ఖాళీలను పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా పరీక్షలు నిర్వహించి భర్తీ చేస్తున్నామని, ప్రైవేట్ రంగంలో భారీగా పెట్టుబడులను ఆకర్షించి ఉద్యోగ అవకాశాలను సృష్టించామని, స్వయం ఉపాధి యూనిట్ల స్థాపన క్రింద యువతను ప్రోత్సహించేందుకు 9 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకం జూన్ రెండున రాష్ట్ర అవతరణ దినోత్సవం నాడు ప్రారంభిస్తున్నా మని అన్నారుపేదలు చాలా రోజులుగా ఎదురుచూస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రజా ప్రభుత్వం రాగానే ప్రారంభించిందని, 22 వేల 500 కోట్ల రూపాయలతో ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలో 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లు చొప్పున మంజూరు చేసి ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామని, రాబోయే ఐదు సంవత్సరాలలో ఇండ్లు లేని అందరికీ ఇండ్లు వచ్చేలా చూస్తామని అన్నారు.



ఆర్.ఓ.ఎఫ్.ఆర్. పట్టాలు ఉన్న గిరిజన, ఆదివాసి రైతులకు ఇందిర సౌర గిరి జల వికాస పథకం క్రింద 12 వేల 500 కోట్ల రూపాయలతో సోలార్ పంపు, మోటార్ డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రైతుల కోసం రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ వంటి పథకాలు అమలు చేశామని అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించామని తెలిపారు.

రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన లబ్ధి వివరాలను తయారుచేసి వివరాలు వెల్లడిస్తామని అన్నారు. విద్యా, వైద్య రంగాలకు ప్రభుత్వం ప్రాధాన్యత కల్పించిందని అన్నారు. గత పాలకులు సృష్టించిన ఆర్థిక విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని కష్టపడి బయట పడేస్తూ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేస్తున్నామని అన్నారు.

మహిళలకు గతంలో పావలా వడ్డీ రుణాలు ఇచ్చామని, గత పాలకులు వీటిని విస్మరిస్తే ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటి సంవత్సరం 21 వేల కోట్ల రూపాయలను మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించామని అన్నారు. మహిళా సంఘాలకు మొత్తం లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు అందించేలా ప్రణాళిక తయారు చేశామని అన్నారు.మహిళా సంఘాల ద్వారా వెయ్యి మెగా వాట్ల సౌర విద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు చేపట్టామని, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్, ఆర్టిసి అద్దె బస్సులు, పెట్రోల్ పంపు, రైస్ మిల్ ఏర్పాటు వంటి వాణిజ్య యూనిట్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.కార్యక్రమంలో లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, ఖమ్మం జిల్లాకు 3 యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను ప్రభుత్వం మంజూరు చేసిందని, వీటి నిర్మాణ పనులకు టెండర్లు పూర్తి చేశామని, మరో 6 నుంచి 8 నెలల కాలంలో వాటి నిర్మాణం పూర్తి చేసి అంతర్జాతీయ స్థాయిలో మన విద్యార్థులకు విద్యాబోధన అందిస్తామని అన్నారు.

గతంలో ఎన్నడూ లేని విధంగా 2 లక్షల మెట్రిక్ టన్నుల కంటే అధికంగా వరి ధాన్యం కొనుగోలు చేసి మద్దతు ధర క్రింద 200 కోట్లకు పైగా, బోనస్ ద్వారా 30 కోట్లకు పైగా రూపాయలను రైతులకు చెల్లింపులు చేశామని అన్నారు. ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం ద్వారా రైతులకు అధిక లాభాలు అందించేలా కృషి చేస్తున్నామని అన్నారు. ఎర్రుపాలెం మండలంలో 50 పడకల ఆసుపత్రిని నిర్మించడం ద్వారా ఇక్కడి ప్రజలకు అనారోగ్యం సమయాలలో ప్రైవేటు వైద్యశాలలకు పోవాల్సిన అవసరం ఉండదని అన్నారు. జిల్లా పెద్ద ఆసుపత్రి అభివృద్ధికి 30 కోట్ల రూపాయల నిధులను డిప్యూటీ సీఎం కేటాయించారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి లోనే నాణ్యమైన వైద్యం అందించడం ద్వారా ప్రజల ఆదాయం కాపాడటంతో పాటు వారి సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు.


ఈ సందర్భంగా 34 మంది కళ్యాణలక్ష్మి పథక లబ్ధిదారులకు రూ. 34,03,944 విలువ గల చెక్కుల పంపిణీ చేశారు.అనంతరం ఎర్రుపాలెం మండలం కండ్రిక గ్రామంలో 2 కోట్ల 62 లక్షలతో కండ్రిక నుండి పెద్ద గోపవరం వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, బనిగండ్లపాడు గ్రామంలో బనిగండ్లపాడు నుండి బంజర రోడ్డు వరకు 5 కోట్ల 74 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, బోనకల్ మండలం కలకోట గ్రామంలో కలకోట నుండి మోటమర్రి వరకు 20 కోట్ల రూపాయలతో చేపట్టనున్న రోడ్డు విస్తరణ పనులకు, 10 లక్షల రూపాయలతో నిర్మించనున్న అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు, 12 లక్షల రూపాయలతో నిర్మించనున్న మత్స్య సంఘ భవన నిర్మాణ పనులకు, రావినూతల గ్రామంలో 280 లక్షల రూపాయలతో రావినూతల నుండి ఆళ్లపాడు వరకు రోడ్డు నిర్మాణ పనులకు, 800 లక్షల రూపాయలతో రావినూతల నుండి గోవిందాపురం వరకు బిటి రోడ్ రెనివల్ పనులకు డిప్యూటీ సి.ఎం. శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ట్రాన్స్కో ఎస్ఇ శ్రీనివాసా చారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, ఏడిఏ విజయ్ చందర్, తహశీల్దార్లు ఉషా శారద, పున్నంచందర్, ఎంపిడివో లు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో పై కలెక్టర్ కు ఫిర్యాదు

**ఎంపీడీవో వేధిస్తున్నాడంటున్న, మహిళా పంచాయతీ కార్యదర్శులు**
**విధుల పట్ల హెచ్చరించినందుకే ఫిర్యాదు: ఎంపీడీవో**

**కరీంనగర్/చిగురుమామిడి/మే 14(అక్షరం న్యూస్)**



ప్రజాప్రతినిధులు అధికారంలో లేకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు,ప్రత్యేక అధికారుల పాలన సాగుతున్న నేపథ్యంలో గ్రామాల్లో పరిపాలన వ్యవస్థ కుంటుపడకుండా ప్రత్యేక అధికారులతో కలిసి పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేస్తూ గ్రామాలలో ప్రజా సమస్యలు పరిష్కరించడంతో పాటు అభివృద్ధిలో భాగస్వాములు కావాలి అప్పుడే గ్రామాల అభివృద్ధి సాధ్యపడుతుంది.పంచాయతీ కార్యదర్శులు సమయ పాలన పాటించాలని ఆదేశిస్తే తనపై కుట్రపూరీతంగా ఫిర్యాదు చేశారని చిగురుమామిడి మండల ఎంపీడీఓ మధుసూదన్ మాట,కాగా మహిళలు అని కూడా చూడకుండా తమను మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని మహిళా పంచాయతీ కార్యదర్శులు సోమవారం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల పంచాయతీ కార్యదర్శులు,మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి పనితీరు వ్యవహారం మండల ప్రజలను ముక్కున వేలేసుకుని ఆలోచింపజేస్తుంది.మండలానికి చెందిన వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు 10 మంది,మండల ప్రజా పరిషత్ కార్యాలయం సిబ్బంది కంప్యూటర్ ఆపరేటర్లు ముగ్గురు మొత్తం 13 మంది కలిసి సోమవారం జిల్లా కలెక్టర్ కు చిగురుమామిడి మండల ఉన్నత స్థాయిలో అధికారి మహిళా పంచాయతీ కార్యదర్శులను మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఫిర్యాదు చేశారు.విషయం బయటికి రావడంతో సోషల్ మీడియాలో మండలంలోని వివిధ వాట్సాప్ గ్రూపుల్లో ఫిర్యాదు తాలూకు కాపీ హల్ చల్ చేస్తుంది.మహిళా పంచాయతీ కార్యదర్శులు తమను మానసికంగా ఇబ్బందులకు గురి చేశారానడంలో ఓ అర్థం ఉంది కానీ ఆ మండల అధికారి పురుష పంచాయతీ కార్యదర్శులను ఏవిధంగా మానసికంగా ఇబ్బందులకు గురించేశారో అనే ఈ హాట్ టాపిక్ మండల ప్రజలలో చక్కర్లు కొడుతోంది.ఈ పంచాయతీని ఉన్నతాధికారులు సమన్వయ పరిచి గ్రామాల అభివృద్ధి వైపు వెళుతుందా మరి వారిపై వేటు పడే స్థాయికి వెళుతుందా అనే ఆసక్తి జనాలలో చక్కర్లు కొడుతోంది.ఇదిలా ఉండగా ఫిర్యాదుపై మండల పంచాయతీ అధికారి రాజశేఖర్ రెడ్డిని వివరణ కోరగా ఫిర్యాదు ఇచ్చిన కార్యదర్శులను అడిగి తెలుసుకోండని మాట దాటావేశారు.అలాగే ఫిర్యాదు చేసిన పంచాయతీ మహిళా పంచాయతీ కార్యదర్శులను వివరణ అడగగా ఒకరిపై ఒకరు చెప్పుకుంటున్నారు.సీతారాంపూర్ ఉల్లంపల్లి



పంచాయతీ కార్యదర్శిని వివరణ కొరడానికి ప్రయత్నించగా మాకైతే ఇబ్బందులు అవుతున్నాయి అని కొండాపూర్,రామంచ, ముదిమాణిక్యం పంచాయతీ కార్యదర్శులను వివరణ అడగండి అని మాటతో నిరాకరించారు.ఈ ఫిర్యాదులో నిజమెంత ఉందొ చూడాలి అదే విధంగా ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శులకు మధ్య చిచ్చు రాజేస్తూ ఎంపీఓ రెచ్చగొడుతున్నట్లు పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇది ఎంతవరకు నిజమో ఉన్నతాధికారులు విచారణ చేపట్టి నిగ్గు తేల్చాల్సి ఉంది.

సమయ పాలన పాటించాలని ఆదేశించా...లిఎంపీడీఓ మధుసూదన్

ఇటీవల కాలంలో పలు వార్త పత్రికల్లో గ్రామాల్లోని ప్రజా సమస్యలు ప్రచురితం కాగా వాటిపై సంబంధిత గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు వివరణ నిమిత్తం సమన్లు జారీ చేశాం.ప్రజా సమస్యల దృష్ట్యా పంచాయతీ కార్యదర్శులు సమయపాలన పాటించాలని ఆదేశించాము,ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డుల మంజూరు అమలుకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారికి పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని గ్రామాల నుండి వచ్చే ఫిర్యాదులను పరిగణలోకి తీసుకొని కార్యదర్శులను ఆదేశించా%శీ%,కొండాపూర్,గాగిరెడ్డిపల్లె తో పాటు పలు గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితాలో అనర్హుల ఎంపిక జరిగినట్లు ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదుతో కార్యదర్శులను హెచ్చరించగా నాపై కుట్ర చేసి ఫిర్యాదు చేశారు.ఇటీవల కాలంలో బొమ్మనపల్లి గ్రామ పంచాయతీకి సంబందించిన ఇంటి పన్నుల నిధులు రికవరి చేయించాము,ప్రభుత్వం,ఉన్నతధికారుల ఆదేశాల మేరకే సాయంత్రం 5.00 గంటలు దాటినా కూడా ఎంపీడీఓ కార్యాలయంలో సమావేశాలు,మీటింగులు నిర్వహిస్తున్నాం తప్ప మహిళా కార్యదర్శులను ఇబ్బందులకు గురిచేయాలని కాదు.

## నేడు గోదావరిఖనిలో శాంతి ర్యాలీ కి తరలి రండి

**ఆదివాసి హక్కుల సంఘీభావ వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమన్వయకర్త మల్లన్న**

జ్యోతి నగర్ఎన్టిపిసి, మే 14: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ మధ్య భారతంలో ఆదివాసులపై జరుగుతున్న మారన కాండను నిలిపివేయాలని, అమాయకపు ఆదివాసులకు అండగా నిలవాలని ఈనెల 15న సాయంత్రం 5 గంటలకు పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఆదివాసి హక్కుల సంఘీభావ వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే శాంతియుత ర్యాలీలో పాల్గొనాలని వేదిక సమన్వయకర్త ఎం మల్లన్న పిలుపునిచ్చారు. వివిధ పార్టీల నాయకులు, ట్రేడ్ యూనియన్ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు మేధావులు, బుద్ధి జీవులు, కార్మికులు, కర్షకులు, లాయర్లు, డాక్టర్లు, టీచర్లు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆ సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమన్వయకర్త ముడిమడుగుల మల్లన్న గురువారం ఒక ప్రకటనలో కోరారు.

## ఆడపిల్ల పుట్టడం అదృష్టం... ఆడవాళ్లు అన్నిరంగాల్లో ముందుండే లాగా ప్రోత్సహించాలి..

**స్పెషల్ ఆఫీసర్ శివ కుమార్, ఎంపీడీవో సురేష్ బాబు , సీడీపీఓ**





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 14 /తల్లాడ (అక్షరంన్యూస్)**

మా ఇంటి మణి దీపం కార్యక్రమం లో భాగంగా తల్లాడ మండల పరిధిలోని మాల్సూర్ తండా లో బానోత్ నిహారిక భర్త రవి మొదటి సంతానం ఆడ శిశువు కు జన్మనిచ్చిన సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ శివ కుమార్ పండ్లు, స్వీట్స్ ఇచ్చి శాలువా తో సత్కరించారు. ప్రశంస పత్రం అందించారు. ఆడపిల్ల పుట్టడం అదృష్టం అని ఆడవాళ్లు అన్నిరంగాల్లో ముందుండే లాగా ప్రోత్సహించా లని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ పాల్గొని ఆడపిల్లల పట్ల వివక్ష చూపకుండా ఉన్నత మైన చదులు చదివించాలి అని చెప్పారు, ఎంపీడీఓ సురేష్ బాబు మాట్లాడుతూ ఆడ పిల్ల అంటే మరో అమ్మ మన ఇంటికి వచ్చింది అని అమ్మపట్ల ప్రేమ గౌరవం కలిగి ఉండాలని మంచి విద్యావంతులు గా తీర్చి దిద్దాలని చెప్పారు.. ఈ కార్యక్రమానికి ఏసీడీపీ నవ్యశ్రీ ఐసిడిఎస్ సూపెర్వైజర్లు రత్నకుమారి, రోజా, సత్యవతి, అంగన్వాడీ టీచర్స్ కమల, సుభద్ర, ఆశ కార్యకర్తలు, పంచాయతీ సెక్రటరీ కె. హారతి గ్రామస్తులు పాల్గొని పాప తల్లి దండ్రులకు శుభాకాంక్షలు తెలియజేసారు.

## రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తో మర్యాదపూర్వక భేటీ...

**అయిన మంత్రి పొంగులేటి, ఖమ్మం ఎంపీ రామసహాయం, టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 14 (అక్షరంన్యూస్)

రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తో మర్యాదపూర్వక భేటీ అయిన మంత్రి పొంగులేటి, శ్రీనివాసరెడ్డి ఖమ్మం ఎంపీ రామసహాయం, టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు ఈ భేటీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టం అమలు,ఇందిరమ్మ ఇళ్ల పథకం గురించి గవర్నర్ కి సవివరంగా తెలియచేసారు.
ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి, ఈ ఏడాది ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున, రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 4.5 లక్షల ఇళ్లను మంజూరు చేస్తున్నామని తెలియచేసారు.

గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆలోచన, ముఖ్యమంత్రి అనుమల రేవంత్ రెడ్డి సూచనల మేరకు గిరిజన నియోజకవర్గాలకు అదనంగా 500 నుంచి 700 ఇళ్లను మంజూరు చేయడం, అలాగే ఐటిడిఎ పరిధిలోని చెంచు గిరిజన కుటుంబాలకు 10,000 ఇళ్లను అందజేస్తున్నామని తెలియచేసారు. మొదటి దశలో అత్యంత నిరుపేదలకు ప్రాధాన్యత క్రమంలో ఇళ్లను అందించేలా పకడ్బందీగా కార్యాచరణ చేపట్టామని తెలియచేసారు.


గవర్నర్ దత్తత తీసుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పూసుకుంట, గోగులపూడి గ్రామాలు, ఆదిలాబాద్ జిల్లాలోని ఝర్కి, మంగ్లీ, మరియు నాగర్కర్నూల్ జిల్లాలోని అప్పాపూర్, బౌరాపూర్ గ్రామాల్లో కూడా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిన విషయాన్ని తెలియచేసారు.

రాష్ట్రంలో గత పదేళ్లుగా నెలకొన్న భూసమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించాలన్న లక్ష్యంతో తీసుకువచ్చిన భూభారతి చట్టాన్ని గత నెల 17వ తేదీ నుంచి రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో ప్రారంభించి ప్రయోగాత్మకంగా అమలు చేశామని, ఈ నెల 5వ తేదీ నుంచి 28 మండలాల్లో అమలు చేస్తున్నామని, ఎలాంటి రుసుములు లేకుండా ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి సమస్యల పరిష్కారానికి రెవెన్యూ యంత్రాంగం పనిచేస్తోందని తెలియచేసారు.
ఈ భేటీలో హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ విపి గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.



# పాకిస్తాన్ ఓ విఫల దేశం

## భారత ముస్లిం ల ప్రథమ శత్రు దేశం




**సుల్తానాబాద్, అక్షరం ప్రతినిధి. మే 14.**
**(మహమ్మద్ యూసుఫ్ అలీ )**

భారత్ నుంచి విడిపోయిన పాకిస్తాన్ తీసుకున్న ప్రతీ నిర్ణయం, భారత ముస్లింల జీవితాలను ఆస్థిర పరిచేంధుకు,భారత ముస్లింలకు వ్యతిరేకంగా ఉంటూ వస్తున్నాయి. పాకిస్తాన్ ఎప్పుడు కూడ భారత ముస్లింల క్షేమం కోరుకోలేధు, మతం ముసుగు లో ఇక్కడి యువతను స్వార్థం కోసం తీవ్రవాధ కార్య క్రమాలకు ఉపయోగించుకోవాలని ప్రయత్నాలు చేసింది. భారత్ లోని ముస్లిం యువకులను మత ఆధారంగా సెంటిమెంట్ రగిల్చి తద్వారా శాంతి భద్రతల సమస్య లను సృష్టించాలని పాకిస్తాన్ మొదటి నుంచి ప్రయత్నాలు చేస్తూనే ఉంది. కొందరు యువకులలో మతఛాందస వాదాన్ని నింపి, వారిని ఉగ్ర కార్యకలపాలకు ఉసిగొల్పడం తో దేశంలో ముస్లిం ల పట్ల సామాన్య జనాల్లో సైతం అనుమానం మొదలయ్యింది. ఇక్కడో విషయం గమనించాలి. కేవలం పాకిస్తాన్ విధానాల వల్ల నే భారత ముస్లిం లను ఉగ్ర కార్య కలాపాలలో ప్రమేయం ఉన్నట్లుగా అనుమానించడం మొదలైంది. 90 దశకం వరకు మత ఆధారంగా కొంత మంధి ముస్లిం యువకులు పాకిస్తాన్ ఉచ్చులో ఇరుక్కున్నా,ఆ తర్వాత పాకిస్తాన్ అసలు విషయం తేలుసుకుని పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్ర వాదానికి దూరం అవ్వడం గమనించ వచ్చు. ఫలితంగా ముస్లిం యువకుల్లో ఆధునిక సాంకేతిక విద్య పెరుగడం మొదలయ్యింది. ముస్లిం లకు అసలు శత్రువు పాకిస్తాన్ అనే విషయాన్ని యువత గ్రహించేసింది. ఇస్లాం పేరిట ఆ దేశం తీసుకుంటున్న నిర్ణయాలను ప్రపంచం లో ఏ ముస్లిం దేశం కూడ సమర్ధించడం లేధు. ప్రపంచం లోనే అతి ఎక్కువ ముస్లిం జనాబా దేశం కలిగిన ఇండోనేషియా,ఇస్లాం మతానికి కేంద్రంగా ఉన్న సౌదీ అరేబియా తో పాటు సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్న దుబాయి, కువైట్,బహ్రైన్,ఈగిప్ట్ లాంటి ఎన్నో ఇస్లామిక్ దేశాల్లో శాంతి స్థాపన కోసం ఎన్నో చర్యలు తీసుకుంటున్నారు.ఆయా దేశాల్లో ఉగ్రవాద కార్యకలాపాలు లేవు, వారెవరూ ఇతర దేశాల ఆంతరంగిక విషయాల్లో తల దూర్చరు. కానీ అర్థాంతరంగా పుట్టుకొచ్చిన పాకిస్తాన్ మాత్రం కేవలం ఉగ్రవాదాన్ని పెంచి పోషించే దేశంగా, ఎన్నో ఆంక్షలకు గురై , ఆర్థికంగా దివాళా తీసింది. ఎంత సేపు భారత్ తో వివాదాలు కొని తెచ్చుకోవడం లోనే లీనమయ్యరే గాని దేశ అభివృద్ధి కోసం ఏమి చేయ లేక పోయారు. అమెరికా ఆడిన నాటకంలో ఓ పావుగా మారి రష్యాకు వ్యతిరేకంగా అఫ్ఘనిస్తాన్ యుద్ధ సమయం లో అమెరికా చేసిన ఆర్థిక సహాయంతో అణు బాంబు తయారు చేసుకున్నారు. తాము కూడ అణు శక్తి కలిగిన దేశమని భారత్ ను యుద్ధానికి కవ్విస్తూనే ఉంది. ఇంత జరుగుతున్నా భారత్ తొందర పాటు చర్యలు ఏమి తీసుకోలేధు. అంతర్జాతీయంగా పాకిస్తాన్ నిజ స్వరూపాన్ని ప్రపంచ దేశాల ముందు బట్ట బయలు చేసి, ఆ తర్వాత దాడులు చేసింది. అనుకున్నట్లు గానే ఉగ్ర స్థావరాలను నెల మట్టం చేసింది. రెండడుగులు ముందుకు వెళ్ళి హెచ్చరించి మరీ సేనలు వేను తిరిగాయి. పరి పక్వ భారత్ నిర్ణయాల పుణ్యమా అని యుద్ధం ఆగింది. దశాబ్దాలు గడిచినా తాము చేస్తున్న తప్పు ను పాకిస్తాన్ గ్రహించలేక పోతుంది. అధికారం కోసం రాజకీయ ఆస్థిరతతో నిరుద్యోగం. పేదరికం,నిండి ప్రపంచ దేశాల ముందు అడుక్కునే స్థాయి కు దిగజారిపోయింది. ఇంత జరుగుతున్నా ఆ దేశ విధానంలో మార్పు లేధు, వాస్తవానికి అక్కడి నాయకత్వం మార్పు దిశగా అడుగులు వేయలేక పోతుంది. సవాలక్ష ప్రశ్నల మద్య ఆ దేశం రాబేయో సమయం లో ఓ విఫల ఉగ్రవాద దేశంగా చరిత్ర లో లిఖించబడుతుంది.

## మే 20 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

**మే 20 సమ్మెలో పారిశ్రామిక ప్రాంత కార్మిక వర్గమంతా పాల్గొనాలని సిఐటియు పిలుపు**



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస**

మే 20 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పోస్టర్ ను రామగుండం అంబేద్కర్ సెంటర్లో, రామగుండం హమాలి సంఘం సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ కన్వీనర్ గీట్ల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నది. వందేళ్లుగా పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి ఈ లేబర్ కోడ్లను తీసుకువచ్చారు. పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు కార్మిక వర్గాన్ని బానిసలుగా మార్చే ఈ చట్టాలను రద్దు చేయాలని, మేడే స్ఫూర్తితో సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలు చేసే ప్రయత్నాన్ని తిప్పి కొట్టాలని, సామాజిక భద్రతా పథకాలను నీరుగార్చడానికి నిధులు తగ్గిస్తున్నది. కార్మిక సంఘాలు ఏర్పాటు చేయకుండా చట్టాలను కఠినతరం చేస్తున్నది. కార్మికులు పని స్థలాలలో గేట్ మీటింగ్లు పెట్టుకోవడానికి కూడా అవకాశం లేకుండా ఈ చట్టాలు నిషేధిస్తున్నాయి. సమ్మె చేస్తే క్రిమినల్ చట్టాల కింద కేసులు పెట్టే విధంగా తయారుచేసారు. ఈపీఎఫ్, ఈఎస్ఐ, ఈడిఎల్ఐ లాంటి సంక్షేమ స్కీములకు యాజమాన్యాలు చెల్లించాల్సిన బకాయిలపై 25% పినల్ వడ్డీని ఒక్క శాతానికి తగ్గించి యజమానులకు మేలు చేస్తున్నారు. అంతేకాకుండా ఈ సందర్భంగా కనీస వేతనాలను 26 వేలుగా నిర్ణయించాలని, తదితర డిమాండ్ల కోసం మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను యావత్ కార్మిక వర్గం చేయనున్నది. దానిలో భాగంగా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని సంఘటిత, అసంఘటిత కార్మికులు హమాలీలు, షాప్ గుమస్తాలు, రైల్వే కార్మికులు, అంగన్వాడి, ఆశ, మున్సిపల్ రంగాలలో పనిచేస్తున్న యావత్ కార్మిక వర్గం ఈ సమ్మెలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ బిక్షపతి, జిల్లా కోశాధికారి ఎం రామాచారి, ఎన్ టి పి సి రామగుండం ఏరియా కమిటీ కన్వీనర్ గీట్ల లక్ష్మారెడ్డి, హమాలీ సంఘం నాయకులు ఎల్లయ్య, పోచం, వెంకటేష్ సతీష్ మరియు భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పోచం హమాలి కార్మికులు పాల్గొన్నారు.

## నిరుపేద వధువు వివాహానికి పుస్తే, మట్టెల వితరణ



**రాజన్న సిరిసిల్ల / ముస్తాబాద్/మే-14(అక్షరం న్యూస్)**

ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన గౌరీ శంకర్ - లక్ష్మి కూతురు వివాహం ఈనెల 17వ తేదీన జరుగునుండడంతో మాజీ సెస్ డైరెక్టర్ ఏనుగు విజయరామారావు సామాజిక సేవకులు చిట్నేని మాధవి- వెంకటేశ్వరరావు ల దృష్టి కి తీసుకెళ్లడంతో పుస్తె మట్టేలను ఆ కుటుంబానికి విద్యాసాగర్ రావు చేతుల మీదుగా వధువు కుటుంబ సభ్యులకు అందచేసారు. ఈ కార్యక్రమం లోమాజీ ఏఎంసి చైర్మన్ కొమ్మటి రాజమల్లు, గౌరీ సురేష్, కన్నయ్య,పాల్గొన్నారు నిరుపేద కుటుంబం చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు దంపతులకు ధన్యవాదాలు తెలిపారు

## గతం కంటే ఎన్నో రెట్లు

# వేగవంతంగా కొనుగోలు చేస్తున్నాం

**.... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది**
**13 మే నాటికి 2024 లో 2,11,449 మెట్రిక్ టన్నులు, 2023 లో 88,930 మెట్రిక్ టన్నుల వడ్ల కొనుగోలు**
**ప్రస్తుత సంవత్సరం 2 లక్షల 18 వేల 392 మెట్రిక్ టన్నుల వడ్ల కొనుగోలు పూర్తి - నాణ్యత ప్రమాణాల ప్రకారం ధాన్యం కొనుగోలు - చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి ధాన్యం కొనుగోలు చేస్తాం**
**రైతులు అనవసర ఆందోళన చెందవద్దు- ధాన్యం కొనుగోలు పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి మే -14 అక్షరం న్యూస్**

గతం కంటే ఎన్నో రెట్లు వేగవంతంగా రైతుల పండించిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేగవంతంగా వడ్ల కొనుగోలు జరుగుతుందని, రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. జిల్లాలో యాసంగి మార్కెటింగ్ సీజన్ మే 13 నాటికి 2022-23 లో 11 వేల 26 మంది రైతుల నుంచి 88 వేల 930 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 11 శాతం చెల్లింపులు, 2023-24 లో 28 వేల 427 మంది రైతుల నుంచి 2 లక్షల 11 వేల 449 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 72 శాతం చెల్లింపులు చేయగా ప్రస్తుత సంవత్సరం 29 వేల 206 మంది రైతుల నుంచి 2 లక్షల 18 వేల 392 మెట్రిక్ టన్నులను కొనుగోలు చేసి 82% చెల్లింపులు పూర్తి చేశామని అన్నారు.మే 13 నాటికి గతం కంటే ఎన్నో రెట్లు అధికంగా ధాన్యం కొనుగోలు చేయడమే కాకుండా కొనుగోలు చేసిన ధాన్యంలో రైతులకు వడ్ల డబ్బులు సకాలంలో చెల్లిస్తున్నామని తెలిపారు. భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకుని వస్తే వెంటనే కొనుగోలు చేస్తున్నామని, నాణ్యత ప్రమాణాలను పరీక్షించి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. ధాన్యం కొనుగోలు పట్ల రైతులు అనవసర ఆందోళనలకు గురి చేయవద్దని, ప్రభుత్వం చివరి గింజ వరకు ప్రతి రైతు వద్ద నుంచి ధాన్యం సేకరించి మద్దతు ధరను ప్రభుత్వం చెల్లిస్తుందని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## లిమే 20 జాతీయ సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని మున్సిపల్ కార్మికులకు సిఐటియు పిలుపులి

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్లో బుధవారం మున్సిపల్ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు తరపున మే 20 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని మున్సిపల్ కార్మికులను కోరుతూ కరపత్రాలు పంచి సిఐటియు నాయకులు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ బిక్షపతి, ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ కన్వీనర్ గీట్ల లక్ష్మారెడ్డి కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 4 సం.ల క్రితం పెట్టుబడిదారుల, కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం పార్లమెంట్లో 4 లేబర్ కోడ్లను ఆమోదించింది. దేశములోని కార్మిక వర్గం వాటిని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలతో పాటు అనేక ఆందోళన పోరాటాలతో ప్రతిఘటించడంతో లేబర్ కోడ్లను అమలు చేయలేక పోయింది. మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ వారి కోసం మళ్లీ లేబర్ కోడ్లను అమలు చేయడానికి సన్నాహాలు చేస్తుంది. 100 సంవత్సరాలు పోరాటాలు, త్యాగాలతో సాధించుకున్న 29 లేబర్ చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చి కార్మికులను బానిసలుగా




మారుస్తున్నారు. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయడంతో పాటుగా కనీస వేతనం 26000గా నిర్ణయించాలని, కాంట్రాక్టు విధానం రద్దుచేసి, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేయాలని,ఈఎస్ఐ, బోనస్ చట్టాల వేతన సీలింగ్ పరిమితిని పెంచాలని తదితర డిమాండ్ల సాధన కోసం మే 20వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కేంద్ర కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపునిచ్చింది. కావున రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో పనిచేస్తున్న ఉద్యోగ, కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. అందులో భాగంగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లోని మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులు అందరూ పాల్గొని మే 20 సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ బిక్షపతి, సిఐటియు ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ కన్వీనర్ గీట్ల లక్ష్మారెడ్డి, గుంటి నాగభూషణం, రంగు శ్రీనివాస్, మున్సిపల్ నాయకులు లక్ష్మణ్, లక్ష్మి మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## గిట్టుబాటు ధరల కోసం మే 20 దేశ వ్యాప్తంగా గ్రామీణ బంద్ ..

**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, మండల కార్యదర్శి తుళ్ళూరు రమేష్**





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 14 /వైరా ( అక్షరంన్యూస్)**
బోనకల్:- నరేంద్ర మోడీ నాయకత్వం లో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, గిట్టుబాటు ధరల కోసం మే 20 దేశ వ్యాప్తంగా జరుగుతున్న గ్రామీణ బంద్ విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, మండల కార్యదర్శి తూళ్లూరు రమేష్ కోరారు.బుధవారం బోనకల్ మండలం తూటికుంట్ల గ్రామం లో జరిగిన రైతు సదస్సులో రాంబాబు, రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యవసాయ విధానాలు రైతులను మరణశయం వైపు కి నెట్టుతున్నాయి అని అన్నారు . రైతులు చెమటోడ్చి పండించిన పంట మార్కెట్లో విక్రయం చేయుటకు వ్యాపారలను కాళ్ళు చేతులు పట్టుకుని ప్రాధేయ పడే పరిస్థితి నెలకొంది అని అన్నారు,రైతులు అధిక దిగుబడులు సాధించిన గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేసి వ్యవసాయ ఉత్పత్తుల ధరలకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రెండవ సారి అధికారం చేపట్టిన తరువాత వాణిజ్య సుంకాలు పెంపుదల పేరుతో వాణిజ్య యుద్ధం ప్రకటించడం ద్వారా భారత దేశంలో వ్యవసాయం మరింత సంక్షోభం లోకి పోతుంది అని అన్నారు, కార్పొరేట్ సంస్థలు భారత వ్యవసాయ మార్కెట్ పై కన్నేసి ప్రభుత్వం పైన ఒత్తిడి పెంచేందుకు ప్రయత్నాలు తీవ్రతరం చేశారు అని అన్నారు, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన వ్యవసాయ మార్కెట్ విధాన పత్రం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20 సార్వత్రిక సమ్మె గ్రామీణ బంద్ కు కార్మిక, రైతు సంఘాలు సంయుక్త పిలుపు గ్రామాల్లో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, ఈ సదస్సులో మాజీ ఎంపిటిసి గుమ్మా ముత్తు రావు, పాపినేని రమేష్, పాపినేని వెంకట్రావు, నోముల పుల్లయ్య, తాళ్లూరి రామారావు, నిరంజన్, గుమ్మా శ్రీనివాసరావు, సాధినేని ప్రసాద్ , పెద్ద గోపాల రావు రైతులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల ద్వారా వృద్ధాశ్రమం నిర్వహణ

## ..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**70 లక్షల రూపాయలతో వృద్ధాశ్రమం నిర్మాణం**

**వృద్ధాశ్రమం నిర్వహణ అవగాహన ఒప్పందం కుదుర్చుకునే కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి మే -14 అక్షరం న్యూస్:**
మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా పెద్దపల్లి జిల్లాలో వృద్ధాశ్రమం నిర్వహించనున్నట్లు లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరెట్ లో వృద్ధాశ్రమం నిర్వహణ అవగాహన ఒప్పందం కుదుర్చుకునే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి మహిళా సంఘాలు పొదుపు తదితర విషయాలే కాకుండా సామాజిక సేవకు ముందుకు రావడం ఎంతో సంతోషకరమైన విషయమని జిల్లా కలెక్టర్ అన్నారు. పెద్దపల్లి జిల్లాలో వయోవృద్ధుల సంక్షేమం కోసం 70 లక్షల రూపాయల ఖర్చుతో వృద్ధాశ్రమాన్ని నిర్మించామని ఆయన తెలిపారు. వృద్ధాశ్రమంలో నిరాదరణ లో ఉన్న 50 వయోవృద్ధులు మందికి ఆశ్రయం కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. అయితే ఈ ఆశ్రమాన్ని నిర్వహించటానికి జిల్లాలోని స్వచ్ఛంద సంస్థల నుండి దరఖాస్తులు కోరగా అర్హతగల సంస్థలు ఏవీ రాకపోవడంతో జిల్లా మహిళా సమాఖ్య వారికి ఈ బాధ్యతను అప్పగించినట్లు కలెక్టర్ తెలిపారు. వృద్ధాశ్రమాన్ని నిర్వహించడమే కాకుండా సంవత్సరానికి సుమారు ఆరు లక్షలు వృద్ధుల కోసం మహిళా సంఘం ఖర్చు చేయడానికి ముందుకు రావడం వారి సామాజిక బాధ్యతను గుర్తు చేస్తుందని కలెక్టర్ అన్నారు. అనంతరం వృద్ధాశ్రమం నిర్వహణ విషయమై జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాలరావు తో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు స్నేహ కార్యదర్శి శోభ ,కోశాధికారి స్వప్న అవగాహన ఒప్పందం పై సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికుల సంక్షేమ మన అందరి బాధ్యత

**.. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రతి పారిశుధ్య కార్మికునికి తప్పనిసరిగా ప్రమాద బీమా కల్పించాలి**

**ఇంటి వద్దనే తడి చెత్త పొడి చెత్త వేరు వేరు చేయాలి -డిసెంబర్ నాటికి సింగల్ యూసెజ్ ప్లాస్టిక్ పూర్తి స్థాయిలో నిర్మూలించేలా కార్యాచరణ**

**యూనిసెఫ్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికుల భద్రత రక్షణ గౌరవం అంశంపై ఎంపిడిఓ లకు , సంబంధిత అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి మే -14 అక్షరం న్యూస్**
మన గ్రామ పంచాయతీలలో మల్టీ పర్పస్ వర్కర్లు గా పని చేస్తున్న పారిశుధ్య కార్మికుల సంక్షేమం మనందరి బాధ్యతగా భావించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో యూనిసెఫ్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికుల భద్రత రక్షణ గౌరవం అంశంపై ఎంపిడిఓ లకు , సంబంధిత అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి మన గ్రామాల పరిశుభ్రతకు, ప్రజల ఆరోగ్య భద్రతకు నిరంతరం శ్రమిస్తున్న పంచాయతీ పారిశుధ్య సిబ్బంది క్షేమం, కుటుంబ భద్రత చూడాల్సిన అవసరం మనందరిపై ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. పెద్దపల్లి జిల్లాలోని గ్రామాలలో పనిచేస్తున్న మల్టీ పర్పస్ వర్కర్లైన లిప్రతి పారిశుధ్య కార్మికునికి తప్పనిసరిగా ప్రమాద బీమా గ్రామ పంచాయతీ నిధుల నుంచి ప్రీమియం చెల్లించి తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారులి. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పి.ఎం.జే.జే.బి.వై, పి.ఎం.ఎస్.బి.వై పోస్టల్ వినియోగించుకొని బీమా తప్పనిసరిగా చేయించాలని అన్నారు. పారిశుధ్య కార్మికులకు రెగ్యులర్ గా సమీపంలోనే ఆరోగ్య కేంద్రంలో అవసరమైన హెల్త్ చెకప్ చేయించాలని, అవసరమైన వారికి వైద్య చికిత్సలు అందించాలని అన్నారు. గ్రామాలలో ఇంటి వద్దనే తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో చెత్తను ఇంటి వద్దనే వేరువేరు చేయుట, తడి చెత్తతో ఎరువుల తయారీ, ఆదాయ ఎలా సమీకరించుకోవాలి వంటి అంశాలను కలెక్టర్ తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టిసారించాలని అన్నారు. గ్రామా లలో సింగిల్ యూసెస్ ప్లాస్టిక్ నివారణకు కార్యాచరణ సిద్ధం చేయాలని, డిసెంబర్ నాటికి జిల్లాలో ఎక్కడ గ్రామా లలో సింగిల్ చేసేది ప్లాస్టిక్ ఉండటానికి వీలులేదని, రోడ్లపై ఎక్కడ ప్లాస్టిక్ చేత కనపడవద్దని కలెక్టర్ తెలిపారు. అనంతరం పారిశుద్ధ కార్మికులను జిల్లా కలెక్టర్ సన్మానించారు.ఈ సమావేశంలో యూనిసెఫ్ శిక్షకు లు కిషన్ స్వామి , ఫణీంద్ర, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, జడ్పీ సీఈఓ నరేందర్, స్వచ్ఛ భారత్ మిషన్ మేనేజర్ రాఘవులు, ఎంపీడీవోలు మండల పంచాయతీ అధికారులు పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పారదర్శకంగా యువ వికాసం అర్హుల జాబితా ఎంపిక

**..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష -బ్యాంకర్లు యువ వికాసం పథకం క్రింద అర్హుల జాబితాను వెంటనే అందించాలి**

**కాల్వల రిన్నోవేషన్ పనులను గుర్తించి ప్రతిపాదనలు అందించాలి**

**రాజీవ్ యువ వికాసం, నీటి పారుదల శాఖ కాల్వల రిన్నోవేషన్ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి మే -14 అక్షరం న్యూస్**
రాజీవ్ యువ వికాసం కోసం పథకం క్రింద అర్హుల జాబితా ఎంపిక ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రాజీవ్ యువ వికాసం, నీటి పారుదల శాఖ కాల్వల రిన్నోవేషన్ పై సంబంధిత అధికారులతో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి రాజీవ్ యువ వికాసం పథకం క్రిందస్వయం ఉపాధి యూనిట్ల స్థాపనకు అర్హులైన దరఖాస్తుల వివరాలను బ్యాంకర్లు వెంటనే సంబంధిత ఎంపీడీఓ లకు అందజేయాలని కలెక్టర్ సూచించారు. బ్యాంకర్లు అందించిన జాబితాను ఎంపిడిఓ పరిశీలించి గత ఐదు సంవత్సరాలలో కార్పొరేషన్ ద్వారా ఇతర రుణాలు, యూనిట్ల ఏమైనా పొంది ఉన్నారా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత ఉందో పరిశీలించి తుది అర్హుల జాబితాను పారదర్శకంగా ఎంపిక చేసి ఎమ్మెల్యేలకు త్వరితగతిన రిపోర్ట్ అందించాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలోని వివిధ సాగునీటి ప్రాజెక్టుల కింద ఉన్న కాల్వల రిన్నోవేషన్, కాల్వలలో ఉన్న పిచ్చి మొక్కలు,చెత్త తొలగింపు, అక్కడక్కడ మరమ్మత్తు పనులను గుర్తించి ఉపాధి హామీ పథకం కింద చేపట్టేందుకు ప్రతిపాదనలు తయారు చేసి సమర్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులన ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, జడ్పీ సీఈఓ నరేందర్, లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్...



## రైతులకు అండగా ఎమ్మెల్యే విజయ్

**కాల్వశ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, మే 14 అక్షరం న్యూస్:**
పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ఎల్లవేళలా రైతులకు అండగా ఉంటారని కాల్వ శ్రీరాంపూర్ మండల మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మండల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని బుధవారం వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాతావరణ శాఖ తాజా సమాచార ప్రకారం అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు ఈ నేపథ్యంలో రైతులు తమ ధాన్యం కుప్పలపై టార్పాలిన్ కప్పి వాటిని రక్షించుకోవాలని సూచించారు వాన మబ్బులు వచ్చిపోతూ అప్పుడప్పుడు వర్షాలు కొడుతూ రైతులను భయపెడుతున్నాయని, దీంతో అక్కడక్కడ కొంత వరి ధాన్యం తడిసి రైతుల ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. ఈ విషయంపై ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన వరి ధాన్యమును రైతులు ఏమాత్రం నష్టపోకుండా వడ్లు తడిసిన గాని, రంగు మారినా గాని కొనుగోలు జరిపిస్తున్నారు అన్నారు. వడ్లు తడిసి రంగు మారకుండా. ఉండాలంటే కొంత ఉప్పునీటితో వరి ధాన్యంపై చల్లాలని దీంతో వరి రంగు మారకుండా ఉంటుంది అన్నారు. వరి ధాన్యం తడిసిన రైతుల ధైర్యపడవద్దని గింజ కటింగ్ లేకుండా ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టితో వరి ధాన్యం కాంటాలు పెట్టించడం జరుగుతుంది అన్నారు. ఈ వేసవిలో గుంట ఎండకుండా ఎమ్మెల్యే సాగునీరు అందించి ఆదుకున్నాడు అన్నారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నాడు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ బంగారు రమేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ మునీర్, యువజన సంఘం మండల అధ్యక్షులు శివరామకృష్ణ, మార్కెట్ డైరెక్టర్లు ఎనగంటి రవి, ధ్యాగేటి రామచందర్, తాండ్ర సురేష్,కానుగంటి రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో భేటీ

**అయిన రెవెన్యూ మంత్రి పొంగులేటి, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి**

**గవర్నర్ దత్తత తీసుకున్న గ్రామాల్లో కూడా ఇందిరమ్మ ఇళ్లు భూభారతి అమలుపై వివరణ..**

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 14 (అక్షరంన్యూస్)**
హైదరాబాద్: రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణుదేవ్ వర్మతో రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టం అమలు, మరియు ఇందిరమ్మ ఇళ్ల పథకం గురించి సవివరంగా వివరించారు. ఈ ఏడాది ప్రతినియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్ల చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4.50 లక్షల ఇండ్లను మంజూరు చేస్తున్నామని వివరించారు.
లి గవర్నర్ ఆలోచన, ముఖ్యమంత్రి సూచనల మేరకు గిరిజన నియోజకవర్గాలకు అదనంగా 500 నుంచి 700 ఇళ్లను మంజూరు చేస్తున్నామని, ఐటీడీఏ పరిధిలో చెంచు కుటుంబాలకు పదివేల ఇండ్లను మంజూరు చేస్తున్నామని, మొదటి దశలో అత్యంత నిరుపేదలకు ప్రాధాన్యతాక్రమంలో కేటాయిస్తామని వివరించారు.
లి గవర్నర్ దత్తత తీసుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పూసుకుంట, గోగులపూడి గ్రామా లు, ఆదిలాబాద్ జిల్లా ఝర్కి, మంగ్లీ , నాగర్ కర్నూల్ జిల్లా అప్పా పూర్ , బౌరాపూర్ గ్రామాల్లో కూడా ఇందిరమ్మ ఇళ్లను మం జూరు చేశామని తెలిపారు. రాష్ట్రం లో గత పదేళ్లుగా నెలకొ న్న భూసమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించాలన్న లక్ష్యం తో తీసుకువచ్చిన భూభారతి చట్టాన్ని గత నెల 17వ తేదీ నుంచి రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేశామని, ఈనెల 5వ తేదీ నుంచి 28 మండలాల్లో అమలు చేస్తున్నామని వివరించారు. ఎలాంటి రుసుము లేకుండానే ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. గవర్నర్ గారిని కలిసిన వారిలో ఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబు, హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వీపీ.గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.



# సేవా కార్యక్రమాలు మరింత విస్తరణ ..

### వై విక్రమ్, వై శ్రీనివాసరావు



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 14 (అక్షరంన్యూస్)**

మాజీ ఎమ్మెల్యే బోడేపూడి వెంకటేశ్వరరావు ట్రస్ట్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో సేవా కార్యక్రమాలను మరింత విస్తరణకు ప్రయత్నాలు చేస్తున్నట్లు బివికె ట్రస్ట్ కమిటీ సభ్యులు వై విక్రమ్, వై శ్రీనివాసరావు పేర్కొన్నారు. గత 3 నెలలుగా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా మహిళలకు ఉచిత టైలర్ శిక్షణా కేంద్రం మొదటి బ్యాచ్ పూర్తి అయిన సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడారు. మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన వారు మాట్లాడుతూ గతంలో కారోనా సమయంలో సంవత్సరం పాటు వందలాది మందికి బివికె ఆధ్వర్యంలో పూర్తి స్థాయిలో హాస్పిటల్ టైపు ఏర్పాటు చేసి వందలాది మంది ప్రాణాలు కాపాడిన ఘనత బోడేపూడి విజ్ఞాన కేంద్రం కు ఉందని తెలిపారు. ప్రతి నెలా ఉచిత మెడికల్ క్యాంపు కూడా జరిపి పేదలకు కొంతయినా వైద్యం అందేవిధంగా చూడాలని విజ్ఞాన కేంద్రం ప్రతి నెలా ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహణకు పూనుకున్నట్లు తెలిపారు. ఈ మధ్య నగరంలో వరదలు వచ్చినప్పుడు దాతలు సహాయం తీసుకుని లక్షలాది విలువే చేసే ఆహారం, ఫర్నిచర్ వరద బాధితులకు అందించినట్లు తెలిపారు. గత 3 నెలలుగా పేద మహిళలకు ఉచితంగా టైలరింగ్ నేర్పడానికి ప్లాన్ చేసినట్లు భవిష్యత్తులో కూడా ఈ కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగింపు చేస్తామని చెప్పారు. దాతలు సహాయం తీసుకుని మరిన్ని రంగాల్లో పేద, మధ్యతరగతి ప్రజలకు సహాయ పడేవిధంగా సేవ రంగాల్లో ముందు వుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి వీరభద్రం, ఎల్ వి రావు, గోవిందరావు, శ్రీనువాసురావు , ట్రైనర్ పాల్గొన్నారు.

# పడి లేచిన కెరటం రాయల శేషగిరిరావు..

### ఉన్నత విలువలతో కూడిన రాజకీయాల్లో రాణించిన నాయకుడు రాయల..

### రాయల వెంకట శేషగిరిరావు విగ్రహానికి నివాళులర్పించిన మాజీ ఎంపీ నామ..





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 14 (అక్షరంన్యూస్)**

ఉన్నత విలువలతో కూడిన రాజకీయాల్లో రాణించిన గొప్ప నాయకుడు రాయల వెంకట శేషగిరిరావు అని బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్గొన్నారు. బుధవారం నాడు తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామంలో కీర్తిశేషులు రాయల శేషగిరిరావు నివాసానికి తల్లాడ మండలం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు రాయల అభిమానులతో కలిసి వెళ్లి ఇటీవల బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవిష్కరించిన రాయల విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాయల కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. రాయల శేషగిరిరావు 50 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో తన ప్రధాన అనుచరుడుగా 20 సంవత్సరాలు పాటు ఆయనతో అనుబంధం ఉందన్నారు. రాయల, తాను రాజకీయ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నామన్నారు. ఆయనకు రావాల్సిన పదవులు రాలేదనీ అయినా ఏనాడు నిరుత్సాహానికి గురికాలేదనీ ఆయన పడి లేచిన కెరటంలా ముందుకు సాగారన్నారు. ఎప్పుడు ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా సమస్యలపై పని చేశారని, రైతు నాయకుడిగా రైతాంగ సమస్యలపై పోరాడి వారి గుండెల్లో చిరస్థాయిగా ఇప్పటికీ, ఎప్పటికీ నిలిచి ఉంటారన్నారు. రైతాంగ సమస్యలపై పోరాటం చేస్తూ రైతు నాయకుడిగా, డిసిసిబి డైరెక్టర్ గా, డీసీఎంఎస్ చైర్మన్ గా ఎనలేని కృషి చేశారని తెలిపారు. రాయల ఒక తల్లాడ మండలం కు మాత్రమే పరిమితమైన వ్యక్తి కాదు, ఆయనకు జిల్లా వ్యాప్తంగా అభిమానులు ఉన్నారని, ఆయన ద్వారా ఎందరో లబ్ధి పొందినారన్నారు. రాయల లేని లోటు ఇటు కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ పార్టీకి తీరనిలోటన్నారు. అనంతరం అదే గ్రామంలో కొండపల్లి చంద్రశేఖర్ ఇటీవల మరణించారు, ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను కూడా నామ పరామర్శించారు

ఈ కార్యక్రమం లో ఆయన వెంట నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, తల్లాడ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి, కార్యదర్శి దుగ్గిదేవర వెంకటలాల్, వైరా మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మోరంపూడి ప్రసాదరావు మొండితోక జయకర్, రంగిశెట్టి కోటేశ్వరరావు, వజ్రాల రామిరెడ్డి, బద్దం కోటిరెడ్డి, కేతినేని చలపతిరావు, మువ్వ మురళీధర్ రావు, నాయుడు శ్రీను, మాజీ ఎంపీటీసీ, కోపేల కనకయ్య, నూతనకల్ మాజీ సర్పంచ్ శెట్టిపల్లి లక్ష్మణరావు, పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణ ప్రసాద్, సూతగాని రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఏఎస్ఐని సన్మానించిన బహుజన నాయకులు



**పెద్దపల్లి టౌన్ మే 14 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ గౌస్ ని ఏఎస్ఐ గా పదోన్నతి పొందిన సందర్భంగా వివిధ బహుజన నాయకులు సన్మానించారు బహుజన రక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు అల్వాల రాజేందర్ శాలువాతో సన్మానించి అభినందనలు తెలుపగా ఎమ్మార్పీఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు కల్వల మల్లేష్ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నెరువట్ల రామస్వామి ఎమ్మార్పీఎస్ పెద్ద కల్వల ఉపాధ్యక్షులు కల్వల విజయ్ కుమార్ పాత్రికేయులు శాలువాలతో సన్మానించారు ఈ సందర్భంగా కల్వల మల్లేష్ మాట్లాడుతూ ఏఎస్ఐ గౌస్ పెద్దపల్లి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న సమయంలో ప్రజలతో ప్రవర్తించే విధానాన్ని బట్టి ఆయనకు సన్మానం చేయడం జరిగిందని మృదుస్వభావి న్యాయబద్ధంగా ప్రవర్తించే వ్యక్తిగా మంచి గుర్తింపు ఉన్న ఏఎస్ఐ ఇంకా ఉన్నతంగా ఎదగాలని కోరుకుంటున్నామని అన్నారు బహుజన రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు అల్వల రాజేందర్ మాట్లాడుతూ క్రమశిక్షణ నిబద్ధత కలిగిన ఏఎస్ఐ గౌస్ ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు కల్వల మల్లేష్ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నెరువట్ల రామస్వామి బహుజన రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు అలువాల రాజేందర్ ఎమ్మార్పీఎస్ పెద్ద కల్వల ఉపాధ్యక్షులు కల్వల విజయ్ కుమార్ చార్మినార్ ఎక్స్ ప్రెస్ పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ బోయిని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన దంపతులకు మాజీ ఎంపీ నామ ఆశీర్వాదం..

### చింతనపు సత్యం కుటుంబ సభ్యులకు నామ ఆత్మీయ పలకరింపు..





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 14 (అక్షరంన్యూస్)**

పెనుబల్లి మండలం, కొత్త కారాయిగూడెం గ్రామ వాస్తవ్యులు నరుకుళ్ళ సత్యనారాయణ కుమారుడు శ్రీనాథ్ వివాహం వర్షిత తో ఇటీవల జరిగింది. ఈ సందర్భంగా బుధవారం నామ వారి స్వగృహానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు... అనంతరం చింతనపు సత్యం కోడలు ప్రమీల ఇటీవల మరణించారు. ఈ సందర్భంగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పలకరించి పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో నామ వెంట తాళ్లూరు జీవన్ కుమార్, బిఆర్ఎస్ వైరా మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మోరంపూడి ప్రసాద్ రావు, కారాయిగూడెం సొసైటీ చైర్మన్ చింతనిప్పు సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి చెక్కిలాల మోహన్ రావు, పసుమర్తి వెంకటేశ్వరరావు, మందడపు అశోక్, కొప్పుల గోవిందరావు, షేక్ గౌస్, బెల్లంకొండ చలపతిరావు, షేక్ సుభాన్, చీకటి మోహన్ రావు, దొడ్డపనేని రవి, లగడపాటి శ్రీనివాసరావు, రాచబంటి నరసింహారావు, చింతనిప్పు శ్రీనివాసరావు, చింతనిప్పు రవికుమార్, తన్నీరు కృష్ణ, దొడ్డపునేని ప్రసాద్, మొగిలిపువ్వు వెంకటేశ్వరరావు, పాల్వంచ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# చెత్త రోడ్ల పై వేస్తే జరిమాన తప్పదు మున్సిపల్ కమిషనర్



**పెద్దపల్లి టౌన్ మే 14 అక్షరం న్యూస్**

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశాలతొ బుధవారం పెద్దపల్లి పట్టణలోని ప్రగతి నగర్ లో గల ఇనుప సామాను దుకాణ యజమానికి రోడ్డు పై చెత్త వేసినందుకు 20,000 రూపాయలు జరిమానా విధించడం జరిగింది ఈసందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణ ప్రజలు మురికి కాలువలో గాని రోడ్లపై గాని చెత్త ప్లాస్టిక్ కవర్లు వేసినట్లయితే జరిమానాలు తప్పవని అన్నారు పెద్దపల్లి పట్టణాన్ని స్వచ్ఛ పెద్దపల్లి పట్టణంగా తీర్చిదిద్దడానికి ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలన్నారు మీ ఇండ్లలో వెళ్లే తడి పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ శానిటేషన్ సిబ్బందికి అందజేయాలన్నారు పొడి చెత్తను ప్రతి మంగళవారం మరియు శుక్రవారం తీసుకోవడం జరుగుతుందని తడి చెత్త కిచెన్ రూం నుండి వెళ్లే చెత్త ప్రతిరోజు తీసుకోవడం జరుగుతుందని అన్నారు మీవద్దకు వచ్చే మా వార్డ్ ఆఫీసర్లు మరియు శానిటేషన్ సిబ్బందికి సహకరించలని అన్నారు మీవార్డు లో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే మా మున్సిపల్ టోల్ ఫ్రీ నంబర్ 6303127484 కాల్ చేసినట్లయితే సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు ఈకార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్లు అనిల్ ప్రదీప్ సాగర్ సురేష్ నాయక్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# కాబోయే వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీ నామ..






**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 14 (అక్షరంన్యూస్)**

పాల్వంచ పట్టణం లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో బుధవారం నాడు బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మేనమామ మారెడ్డి రంగయ్య మనమరాలు ప్రియాంక అనుదీప్ ల నిశ్చితార్థ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ నామ హాజరై కాబోయే వధువులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు అలానే నామ సోదరులు నామ రామారావు, నామ సీతయ్య సతీ సమేతంగా పాల్గొని కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. నామ తో పాటు వారి కుటుంబ సభ్యులు కమ్మ శ్రీనివాస్, మారెడ్డి సీతారామయ్య, నాగేశ్వరరావు, వీరయ్య, నామ సాయిరాం తదితరులు పాల్గొన్నారు.ముత్తినేని కుటుంబానికి నామ పరామర్శ..పాల్వంచ పట్టణం దమ్మపేట రోడ్డు సెంటర్లో ముత్తినేని శ్రీనివాసరావు తండ్రి నాగేశ్వరరావు ఇటీవల మరణించారు. ఈ సందర్భంగా నామ వారి స్వగృహానికి వెళ్లి ముత్తినేని నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమాల్లో నాయకులు తాళ్లూరు జీవన్ కుమార్, పాల్వంచ టౌన్, రూరల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజు గౌడ్, పూసల విశ్వనాథం, వైరా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మోరంపూడి ప్రసాదరావు, మహిళా నాయకురాలు సింధు తపస్వి తదితరులు వున్నారు.

# పుష్పాలంకరణ పంచకట్టు వేడుకలో పాల్గొన్న... అఖిల భారత యాదవ మహాసభ ఖమ్మం

### జిల్లా నాయకులు మల్లి బాబు యాదవ్ సింహాద్రి యాదవ్

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 14 (అక్షరంన్యూస్)**



కొణిజర్ల మండలం సింగరాయపాలెం గ్రామానికి చెందిన పొదిల నరేష్ యాదవ్ - ఉమా ల కుమార్తె యశ్విత కు జరిగిన పుష్పా లంకరణ, కుమారుడు లోకేష్ కు జరిగిన పంచ కట్టు వేడుకలో ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, యాదవ యువజన జిల్లా అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ లు పాల్గొని చిరంజీవులను అక్షింతలు వేసి నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో యాదవుల అభి వృద్ధి గురించి జరిగిన చర్చలో వారు మాట్లాడుతూ ముఖ్యంగా మన యాదవుల మంతా ఐక్యంగా ఉంటే ఎలాంటి సమస్యలైనా పరిష్కరించుకోవచ్చుని, ముఖ్యంగా యాదవులు సాంప్రదాయపరమైన వృత్తినే కాకుండా, పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉన్నదని పలికారు. విద్యావంతులు అయితేనే రాజకీయ చైతన్యం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లి వాగదాని కోటేశ్వరరావు యాదవ్, పల్లెబోయిన రవి, తుప్పతి రవికుమార్, బట్ట ఉమేష్ యాదవ్, రామారావు, రవి, కృష్ణ తదితరులు చిన్నారులని ఆశీర్వదించారు.

# సింహాచలం అప్పన్నస్వామి చందనోత్సవంలో అపశ్రుతి..

## గోడ కూలడంతో ఎనిమిది మంది భక్తులు మృతి



విశాఖ జిల్లా: ఏపీ విశాఖ జిల్లా సింహాద్రి అప్పన్నస్వామి చందనోత్సవంలో అపశ్రుతి చోటు చేసుకున్నది. స్వామివారి నిజరూపాన్ని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులపై గూడకూలడంతో ఎనిమిది మంది మృతి చెందారు. మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బుధవారం వేకువ జామున 2.30 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకున్నది. సింహాచలంలో ఈదురుగాలులతో భారీ వర్షం కురిసింది. సింహగిరి బస్టాప్ నుంచి ఎగువకు వెళ్లే మార్గంలో షాపింగ్ కాంప్లెక్స్ వద్ద రూ.300 టికెట్ క్యూలైన్‌పై సిమెంట్ గోడ కుప్పకూలింది. ఈదురుగాలులకు భారీ టెంట్ ఎగిరి గోడపై టెంట్ పడడంతో కూలినట్లు తెలుస్తున్నది. ఇటీవలనే రూ.300 టికెట్ క్యూలైన్ వద్ద భారీ గోడను నిర్మించారు. శిథిలాలల కింద మరికొంత మంది చిక్కుకొని ఉండవచ్చని అనుమానిస్తున్నారు. సంఘటనా స్థలంలో ఎస్‌డీఆర్‌ఎఫ్, అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను కేజీహెచ్‌కు తరలించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. హోంమంత్రి వంగలపూడి అనిత సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. విశాఖ కలెక్టర్ హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. అక్షయ తృతీయ సందర్భంగా సింహాచలం వరాహ లక్ష్మీనరసింహస్వామి భక్తులకు నిజరూపంలో దర్శనం ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా స్వామివారి దర్శనం కోసం పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వేకువజామున ఒంటిగంటకు స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపారు. అనంతరం ఆ తర్వాత స్వామివారి దేహంపై ఉన్న చందనాన్ని వెండి బొరిగెలతో అత్యంత సున్నితంగా వేరు చేసి.. నిజరూపంలోకి వచ్చిన స్వామికి విశేష అభిషేకాలు జరిపారు. వైదిక కార్యక్రమాల అనంతరం ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు, ఆయన కుటుంబ సభ్యులకు నిజరూప దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా స్వామివారికి తొలి చందనాన్ని సమర్పించారు. అనంతరం ప్రభుత్వం తరపున రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, తిరుమల తిరుపతి దేవస్థానం తరపున అధికారులు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆ తర్వాత భక్తులకు స్వామివారి దర్శనాలు కల్పించారు.

# అన్నలను మెప్పించిన కేసీఆర్ సంక్షేమం

### ఆదివాసీ గ్రామాలకూ అభివృద్ధి ఫలాలు
### పదేండ్లు ప్రశాంతంగా తెలంగాణ రాష్ట్రం
### -కేసీఆర్ ప్రభుత్వ విధానాల నేపథ్యంలో

### వందలాది మంది నక్సలైట్ల లొంగుబాటు
### రైతుబంధు, బీమాతో పెరిగిన ధీమా
### గిరిజన, ఆదివాసీల రిజర్వేషన్లు పెంపు

### అటవీ, భూముల పరిరక్షణకు కంకణం
### ఆపరేషన్ కగార్‌ను ఆపాలన్న కేసీఆర్
### డిమాండ్‌కు అన్నివర్గాల నుంచి మద్దతు

హైదరాబాద్: (అక్షరంన్యూస్)

అడవి గుండెల్లో అభివృద్ధి గానం వినిపించింది. అరణ్య గర్భాన ప్రగతి ఫలాలు పరిఢవిల్లాయి. కొండల్లో, కోనల్లో, గిరిజన తండాల్లో, అణగారినవాడల్లో అన్నల అభివృద్ధి ఎజెండా రెపరెపలాడింది. ఉమ్మడి పాలనలో అన్యాయాలు, అక్రమాలను చూసి వానవాసానికి పూనుకున్న అన్నలు సైతం.. బీఆర్‌ఎస్ హయాంలో ప్రతి పల్లెలో వికసించిన ప్రగతి ఫలాలు చూసి జన జీవన స్రవంతిలోకి అడుగుపెట్టారు. నాడు ఉమ్మడి పాలనలో అభివృద్ధికి నోచుకోని ఆదివాసీ గూడెలు, గిరిజన తండాలు, అటవీప్రాంత గ్రామాలు.. స్వరాష్ట్రంలో మాజీ సీఎం కేసీఆర్ అమలు చేసిన అన్నల అజెండాకు సలామ్ కొట్టాయి. ఉమ్మడి పాలనలో అభివృద్ధి కోసం ఆయుధాలెత్తిన వారు.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి అరణ్యవాసాన్ని వీడారు. నాడు జరిగిన అభవృద్ధిపై 'నమస్తే తెలంగాణ' అందిస్తున్న ప్రత్యేక కథనం.



నిరుపేదలకు ఆహారం, ఇల్లు లేని వారికి ఇల్లు, బలహీనులకు విద్య, ఉపాధి అవకాశాలు కల్పించే న్యాయమైన డిమాండ్ల సాధనకు నక్సలైట్లు పోరాడుతున్నందున.. స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆ నక్సలైట్ల ఎజెండానే అమలు చేస్తాం.-తెలంగాణభవన్ వేదికగా మలిదశ ఉద్యమ సారథిగా 15 ఏండ్ల క్రితం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలివినేను మీకొక విషయం స్పష్టం చేయాలె.. తెలంగాణలో నక్సలిజం పెరిగింది. తెలంగాణ ప్రజలంటే తుపాకులు చేతిలో పట్టుకొనే పుడుతారు. ప్రత్యేక రాష్ట్రం వస్తే తెలంగాణలో నక్సలిజం పెరిగిపోతది. పరిశ్రమలు రావు, పెట్టుబడులు ఉండవు.. మళ్లీ తెలంగాణలో కరువు తాండవిస్తది అని వితండవాదం చేస్తున్నారు. మనం స్వరాష్ట్రం సాధించుకుంటే చిన్నరాష్ట్రం అయితది. మనమే నక్సలైట్ల ఎజెండాను అమలు చేస్తే.. ఇక నక్సలిజం ఎక్కడుంటది? తెలంగాణ సాధిస్తే నేను చేసే పని అదే.

-దుబ్బాకలో ట్రాన్స్‌పోర్టు ఆపరేటర్ ప్రభాకర్‌రెడ్డి నాడు బీఆర్‌ఎస్‌లో చేరిక సందర్భంగా కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు..హైదరాబాద్, ఏప్రిల్ 29 (నమస్తే తెలంగాణ): ఎన్‌కౌంటర్లు, రక్తపాతాల ద్వారా నక్సల్ సమస్య పరిష్కారం కాదని, మారుమూల ఆదివాసీ గ్రామాలకు సైతం సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అందించడం ద్వారా, మానవీయ కోణంలో ప్రభుత్వ సేవలను అందించడం ద్వారానే మౌలిక మార్పు సాధ్యమని కేసీఆర్ తన పాలనాకాలంలో రుజువు చేశారు. మలి దశ ఉద్యమం సాగుతున్న రోజుల్లో స్వరాష్ట్రం సిద్ధిస్తే అన్నల అజెండాను అమలు చేస్తామని చెప్తూ వచ్చిన కేసీఆర్ ప్రాణత్యాగానికి సిద్ధపడి సాధించుకున్న స్వరాష్ట్రంలో బృహత్తరమైన అభివృద్ధి పనులు చేపడుతూ మాట నిలుపుకున్నారు. ఇప్పుడు ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాగిస్తున్న మారణకాండను ప్రతిపక్షనేతగా నిరసించారు. కేసీఆర్ చేసిన ప్రకటనకు సబ్బండ వర్గాల నుంచి మద్దతు లభిస్తున్నది. స్వరాష్ట్రం సిద్ధించిన తర్వాత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కేసీఆర్ ప్రభుత్వ పాలన ఉండటంతో రాష్ట్రంలోని ప్రజలందరి జీవన ప్రమాణాలు పెరిగాయి. 75 ఏండ్ల స్వతంత్ర భారతంలోని తెలంగాణలో అభివృద్ధికి నోచుకోని ఆదివాసీ గూడేలు, గిరిజన తండాలు, అటవీప్రాంత గ్రామాలు స్వరాష్ట్రం సిద్ధించిన తర్వాత ఇతర గ్రామాలతో అభివృద్ధిలో పోటీ పడుతున్నాయి. నాడు కేసీఆర్ ప్రభుత్వమే తెలంగాణకు హరితహారం పేరుతో అటవీ, భూముల సంరక్షణకు పూనుకున్నది. వెరసి నక్సలిజం వైపు మొగ్గుచూపే వారి సంఖ్య తగ్గిపోయింది.

స్వరాష్ట్రంలో వీడిన వనవాసం.:ోరి, కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో సబ్బండ వర్గాలకు ప్రభుత్వం కల్పించిన అవకాశాలను చూసి, అనేక మంది నక్సలైట్లు జనజీవన స్రవంతిలో కలిశారు. 2018 నుంచి 2022 వరకు దాదాపు 250 మంది లొంగిపోయారు. వీరిలో 65 మంది మెయిన్ క్యాడర్ నేతలు ఉన్నారు. ఒక్క 2022లోనే సుమారు 35 మంది లొంగిపోయారు. పదేండ్ల బీఆర్‌ఎస్ పాలనలో 550 మందికిపైగా అరణ్యవాసం వీడారు. తెలంగాణలో బీఆర్‌ఎస్ అందించిన ప్రజారంజక పాలనను చూసి, మావోయిస్టు ముఖ్య నేతలంతా ఛత్తీస్‌గఢ్, ఒడిశాలకు మకాం మార్చారు.

ప్రభుత్వ ఆధ్వర్యంలో కమ్యూనిటీ పోలీసింగ్..తెలంగాణలో నక్సల్ ప్రభావిత జిల్లాలైన కొత్తగూడెం, ములుగు, భూపాలపల్లి, మంచిర్యాల, ఆసిఫాబాద్, పెద్దపల్లి జిల్లాల్లో బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో 'కమ్యూనిటీ పోలీసింగ్'ను పక్కాగా అమలు చేశారు. ఆదివాసీ, గిరిజన గ్రామాల్లోని ప్రజల కోసం రోడ్లు, మంచినీరు, విద్యుత్తు, జలశుద్ధి యంత్రాలు, పిల్లలు చదువుకునేందుకు వసతులు, యువతకు ఉపాధి కల్పన, క్రీడా మైదానాల ఏర్పాటులో పోలీసులు, గ్రేహౌండ్స్ దళాలు కేసీఆర్ ఆదేశాల మేరకు పటిష్టంగా పని చేశాయి. లొంగిపోయిన వారికి పునరావాస పథకం..జనజీవన స్రవంతిలో కలిసిన వారి కోసం కేసీఆర్ ప్రభుత్వం పునరావాస పథకాన్ని పక్కాగా అమలు చేసింది. ఇంటి పట్టా, వ్యవసాయ భూమి, వ్యాపారం చేసుకునేందుకు రుణాలు ఇవ్వడం, వసతులు కల్పించడం, వారిపై ఉన్న చిన్నచిన్న కేసులు కొట్టివేయడం వంటి కార్యక్రమాలు అమలయ్యాయి. తగ్గిపోయిన కొత్త రిక్రూట్‌మెంట్లు..మావోయిస్టుల ప్రాబల్యం ఎక్కువగా ఉండే ఆరు జిల్లాల్లో తాగునీరు, వైద్యం, విద్య, గురుకులాలు, వ్యవసాయ, రవాణా సౌకర్యాలను ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన కల్పించింది. ఆదివాసీ, గిరిజనులు, గిరిజనేతరులు సైతం మార్పు దిశగా పయనించారు. పొరుగు రాష్ట్రాలతో పోల్చితే.. కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి పనులు సత్ఫలితాలను ఇవ్వడాన్ని అన్నలు సైతం స్వాగతించారు. యుక్త వయసులోనే ఉద్యమంలోకి అడుగుపెట్టేవారి సంఖ్య తెలంగాణ రాష్ట్రంలో పూర్తిగా తగ్గిపోయింది. అడవిలో క్షణక్షణం భయంతో చనిపోవడం కంటే.. ధైర్యంగా ఉద్యోగాలు చేస్తూ తమ వారికి సేవ చేయాలని ఆలోచనతో వాపస్ వచ్చినవారి సంఖ్యే అధికంగా ఉన్నదని నిఘా వర్గాలు తెలిపాయి.

ఆ ఆరు జిల్లాల రైతుల్లో ధీమా!ద..బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రతీ రైతుకు రూ.5 లక్షలు బీమా సదుపాయం అందించి, రైతుల కుటుంబాలకు దీమా ఇచ్చింది. రైతుబంధు పథకం ద్వారా పెట్టుబడి సాయం అందించి, వ్యవసాయంలో నష్టాలుపాలు కాకుండా కాపాడింది. నక్సల్ ప్రభావిత ఆసిఫాబాద్, కొత్తగూడెం, మంచిర్యాల, పెద్దపల్లి, ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో సుమారుగా 4 లక్షల మంది రైతులున్నారు. వీరిలో ఎస్టీ రైతులు సుమారు 63 వేల మంది ఉన్నారు. 2018 నుంచి వీరికి రైతుబంధు అందించింది.

విద్య, వైద్యంపై దృష్టి..తెలంగాణ ట్రైబర్, బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో కేజీ టు పీజీ మిషన్‌లో భాగంగా అద్భుతమైన హాస్టల్ వసతితో నాణ్యమైన విద్యను అందించింది. గురుకులాల్లోని ఒక్కో విద్యార్థి కోసం కేసీఆర్ సర్కారు ఏటాసుమారు రూ.1.2లక్షలు ఖర్చు చేసింది. వీటికి తోడు ఏజెన్సీలో వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నది. ప్రతీ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాలు ఏర్పాటు చేసింది. బిడ్డలకు నాణ్యమైన పోషకారాన్ని అందించింది.

ఉద్యోగాల కల్పనలోనూ ముందంజస్వరాష్ట్రం సాధించిన తర్వాత మన ఉద్యోగాలు మన ప్రాంత బిడ్డలకే చెందాలన్న సంకల్పంతో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎనిమిదేండ్లలోనే సుమారు 22 లక్షల ప్రైవేట్ ఉద్యోగాలు కల్పించింది. 2022 నాటికే వివిధ రిక్రూట్‌మెంట్ బోర్డుల ద్వారా సుమారు లక్షా 35 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించింది. ఆ తర్వాత పోలీసు కొలువులే 15వేల వరకు భర్తీ అయ్యాయి. తెలంగాణ ప్రభుత్వం గిరిజన (ఎస్టీ) రిజ్వరేషన్లను 6% నుంచి పది శాతానికి పెంచింది. దీంతో మరిన్ని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగాయి.మా లక్ష్యం నెరవేరుతున్నది.. నాటి పరిస్థితులకు, నేటి పరిస్థితులకు చాలా తేడా ఉన్నది. కండ్లమందే బోలెడు అవకాశాలున్నాయి. మా బిడ్డలు గురుకులాల్లో చదువుతున్నారు. ప్రభుత్వం కల్పించిన వ్యవసాయ భూమిలో ఏటా రెండు పంటలు సాగు చేసుకుంటున్నాం. రైతుబంధు ఏడాదికి రూ.పదివేలు అందాయి. రైతుబీమాకు కూడా బీఆర్‌ఎస్ ప్రభుత్వమే డబ్బులు కట్టింది. అడవులను వదిలిన మాలాంటి కొందరు అన్నలు వ్యవసాయం, వ్యాపారం చేసుకుంటున్నారు. ఇప్పుడు నలుగురిలో గౌరవంగా బతుకుతున్నాం. బీఆర్‌ఎస్ ప్రభుత్వం కల్పించిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో మా లక్ష్యం నెరవేరింది.జన జీవన స్రవంతిలో కలిసిన మావోయిస్టు దంపతులు11 నెలల్లో 14 మంది అన్నలు హతంఏడాది ప్రజాపాలనతో మావోయిస్టులపై ఉక్కుపాదం16 మందిని చంపారంటున్న పౌరహక్కులు సంఘంప్రజాస్వామ్యం, ప్రజాహక్కుల పునరుద్ధరణే 7వ గ్యారెంటీగా ప్రచారం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన అంటూనే తొలి ఏడాదిలోనే 14 మంది మావోయిస్టులను ఎన్‌కౌంటర్ చేసింది. ఈ విషయాన్ని పోలీసు క్రైమ్ వార్షిక నివేదికలోనే అధికారికంగా వెల్లడించింది. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలోనే మొత్తం 16 మందిని బూటకపు ఎన్‌కౌంటర్ల ద్వారా చిత్రహింసలు పెట్టి హతమార్చినట్టు పౌరహక్కుల సంఘం నేతలు ఆరోపిస్తున్నారు. ప్రజాస్వామ్యం పునరుద్ధరణ పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. ఈ తరహాలో మోసం చేస్తుందని ఊహించలేకపోయామని ప్రజా సంఘాలు, పౌరహక్కుల నేతలు అంటున్నారు.


## లష్కరే కమాండర్ సయీద్‌కు పాక్ ప్రభుత్వ భద్రత..

### వెలుగులోకి ఉపగ్రహ చిత్రాలు



జమ్ము కశ్మీర్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతం పెహల్‌గామ్ ఉగ్రదాడి వెనుక పాకిస్థాన్‌కు చెందిన నిషేధిత ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా టాప్ కమాండర్ హఫీజ్ సయీద్ హస్తం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ దాడికి పాల్పడింది తామే అని 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్‌ఎఫ్)' ప్రకటించినప్పటికీ.. దీని వెనుక హఫీజ్ హస్తం ఉందని ఇప్పటికే పలు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. అయితే, ఈ కరుడుగట్టిన ఉగ్రవాదికి పాకిస్థాన్ ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రతను కల్పిస్తుండటం గమనార్హం.హఫీజ్ మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది అయినప్పటికీ రహస్య ప్రదేశంలో కాకుండా.. లాహోర్)లోని జోరమ్ తౌమ్ అనే అత్యంత రద్దీ ప్రాంతంలో తన ఫ్యామిలీతో కలిసి నివాసం ఉంటున్నాడు. అతడికి పాక్ ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రతను కల్పిస్తుండటం గమనార్హం. హఫీజ్ నివాసం వద్ద పాక్ ప్రభుత్వానికి చెందిన సెక్యూరిటీ సిబ్బంది నిరంతరం భద్రత కల్పిస్తున్నట్లు అంతర్జాతీయ మీడియా వెల్లడిస్తోంది. ఇందుకు సంబంధించిన ఉపగ్రహ చిత్రాలు కూడా ప్రస్తుతం బయటకు వచ్చాయి. హఫీజ్ ఇంటి వద్ద 24ఐ7 ప్రభుత్వం భద్రత కల్పిస్తున్నట్లు సమాచారం. అతని ఇంటి వద్ద పార్క్, మసీదు, మదర్సాలు కూడా ఉన్నట్లు ఉపగ్రహ చిత్రాల ద్వారా తెలుస్తోంది. భవనం కింద ఓ బంకర్ కూడా ఉందని మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి.అయితే పాక్ ప్రభుత్వం మాత్రం హఫీజ్ జైల్లో ఉన్నాడంటూ బుకాయిస్తుండటం ఆందోళన కలిగించే విషయం. ఉగ్ర సంస్థకు నిధులు సమకూర్చిన కేసులో అతడికి 31 ఏళ్ల జైలు శిక్ష పడిందని, అతడు జైల్లోనే ఉన్నాడని వాదిస్తోంది. కానీ, హఫీజ్ మాత్రం చాలా ఏళ్లుగా బహిరంగంగా ప్రజల మధ్యలోనే స్వేచ్ఛగా తిరుగుతున్నట్లు సదరు కథనాలు పేర్కొంటున్నాయి.లష్కరే తోయిబాకు అనుబంధంగా ఉండే కరుడుగట్టిన ఉగ్రవాదుల బృందం ఈనెల 22న బైసరాన్‌లో నిర్దాక్షిణ్యంగా 26 మంది అమాయకులను పొట్టనపెట్టుకున్న విషయం తెలిసిందే. నిఘా వర్గాల సమాచారం ప్రకారం ఆ బృందంలో ప్రధానంగా విదేశీ ఉగ్రవాదులు ఉంటారు. ఆ ఉగ్రవాదులకు స్థానిక ఉగ్రవాదులతోపాటు కశ్మీర్‌లో మద్దతుదారులు కొందరు సహకరించినట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పాకిస్థాన్ ప్రభుత్వ మద్దతుతో హఫీజ్ సయీద్, అతడి ముఖ్య అనుచరులు ఈ ఉగ్రమూకలకు నేరుగా సాయపడి ఉండవచ్చని నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి.ముంబైలో 26/11 దాడికి కారకుడైన హఫీజ్ సయీద్ ఈ దాడిలో పాల్గొన్న టెరరిస్టులకు కూడా అన్ని రకాలుగా సహాయసహకారాలు అందించి ఉండవచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఉగ్రదాడికి పాల్పడిన బృందం చాలాకాలంగా కశ్మీర్ లోయలో క్రియాశీలకంగా ఉన్నట్టు నిఘా వర్గాలు చెబుతున్నాయి. గత ఏడాది సోనామార్గ్, బూతాపత్రీ, గందేర్బల్ దాడుల్లో ఈ బృందమే పాలుపంచుకున్నట్లు తెలిసింది. గత అక్టోబర్‌లో బూతాపత్రిలో జరిగిన దాడిలో ఇద్దరు ఆర్మీ జవాన్లు సహా మొత్తం నలుగురు మృతి చెందారు. అదే నెలలో సోనామార్గ్ టన్నెల్ కార్మికులను టార్గెట్ చేస్తూ జరిగిన దాడిలో ఆరుగురు కార్మికులతో పాటు ఓ డాక్టర్ మరణించారు. ఇక సయీద్‌ను భారత్ మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్‌గా ప్రకటించింది. ఐక్యరాజ్య సమితి కూడా అతడిని అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించింది. అతడి తలపై అమెరికా 10 మిలియన్ డాలర్ల రివార్డ్ ప్రకటించింది. అన్నలను మెప్పించిన కేసీఆర్ సంక్షేమం అడవి గుండెల్లో అభివృద్ధి గానం వినిపించింది. అరణ్య గర్భాన ప్రగతి ఫలాలు పరిఢవిల్లాయి. కొండల్లో, కోనల్లో, గిరిజన తండాల్లో, అణగారినవాడల్లో అన్నల అభివృద్ధి ఎజెండా రెపరెపలాడింది. ఉమ్మడి పాలనలో అన్యాయాలు, అక్రమాలను చూసి వానవాసానికి పూనుకున్న అన్నలు సైతం..

## పథకం ఆగలేదు అనడానికి సీఎం రేవంత్‌కు సిగ్గుండాలి : హరీశ్‌రావు



హైదరాబాద్: (అక్షరంన్యూస్)

తెలంగాణలో అన్ని సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి రవీంద్ర భారతి వేదికగా చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ప్రజలు కష్టాల్లో ఉంటే ఎందుకు రావడం లేదని నువ్వే అంటున్నావు, మరోవైపు ప్రజలకు కష్టాలు లేవు, మాది ప్రజా పాలన అంటున్నావు రేవంత్‌కు జపాన్ వెళ్లి వచ్చి మైండ్ పాడైనట్లుంది లేకుంటే రజతోత్సవ సభకు వచ్చిన జనాన్ని చూసి మైండ్ బ్లాంక్ అయినట్లుంది.సిగ్గులేకుండా ఏ పథకం ఆగిపోయిందో చెప్పాలి అంటున్నడు కేసీఆర్ కిట్టు ఆగిపోలేదా, దళిత బంధు ఆగిపోలేదా, బీసీ బంధు ఆగిపోలేదా, గొర్రెల పంపిణీ ఆగిపోలేదా, రెండు నెలల పింఛన్లు ఆగలేదా, డబుల్ బెడ్ రూం ఇళ్లులు ఆగలేదా, స్కాలర్ షిప్స్ ఆగలేదా, ఫీజు రీయింబర్స్ మెంట్ ఆగలేదా. మీ 15 నెలల పాలనలో ఆగని పథకం ఏదైనా ఉందా? విద్యార్థులను ముందు పెట్టుకొని, ఇచ్చిన మాట మీద నిలబడుతా అని గొప్పలు చెప్పి సప్పట్లు కొట్టించుకుంటున్నవు అని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు ఫైర్ అయ్యారు.నీ ఆరు గ్యారెంటీలు ఏమైనయి, నీ 420 హామీలు ఏమైనయి, ఏడాదిలో రెండున్నర లక్షల ఉద్యోగాలు ఏమైనయి జాబ్ క్యాలెండర్ ఏమైంది, విద్యార్థులకు విద్యాభరోసా కార్డు ఏమైంది, విద్యార్థినులకు స్కూటీ ఏమైంది, మహిళలకు 2500 ఏమైంది, తులం బంగారం ఏమైంది, కౌలు రైతులకు భరోసా ఏమైంది, 15వేల రైతు భరోసా ఏమైంది, ఇంకా సిగ్గు లేకుండా మాట తప్పను, శత్రువులు కూడా నన్ను ఏమనరు అంటడు. ఒక్కసారి నీ మేనిఫెస్టో చూసుకో రేవంత్ రెడ్డి. నీ మాట తప్పుడు ఏందో నీకే అర్థమైతది నీ సవాల్‌ను నేను స్వీకరిస్తున్నా రేవంత్ రెడ్డి, నువ్వు అన్నట్లు కాళేశ్వరం మీద చర్చ పెడుదామా? రుణమాఫీ మీద పెడుదామా? రైతు బంధు మీద పెడుదామా? నీ బోగస్ 60 వేల ఉద్యోగాల మీద పెడుదామా, కులగణన మీద పెడుదామా? దేని మీదైనా చర్చకు సిద్ధం, ప్లేస్, టైం నువ్వే చెప్పు అని రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు సవాల్ విసిరారు.రుణమాఫీ మీద చర్చ అని ఇప్పటికే తోకముడిచినవు ఇప్పుడు కూడా అలా చేసి తప్పించుకోకు పదేళ్లు అధికారంలో ఉంటా అని పగటి కలలు కంటున్న రేవంత్ రెడ్డి, ఉన్న మూడేళ్లు నీ కుర్చీ సక్కగ ఉండేలా చూసుకో. ఏ పక్క నుంచి ఎవరు వచ్చి లాక్కుంటరో చూసుకో నువ్వు ఎంత మేకపోతు గాంభీర్యం చూపినా, కాంగ్రెస్ సర్కారు అట్టర్ ఫ్లాప్ అన్నది రోజుకోసారి నిరూపితమవుతున్నది. ఇదెక్కడి దిక్కుమాలిన ప్రభుత్వం అని అనుకోని ప్రజానీకం ఉందా అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే ఇంత ఘోరంగా విఫలమైన ప్రభుత్వం మరొకటి లేదు అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల ప్రజలతో తిట్లు తింటున్న ఏకైక సీఎం రేవంతే అని హరీశ్‌రావు పేర్కొన్నారు. శిశుపాలుడి లెక్క తప్పు మీద తప్పు చేస్తున్న నీ వైఖరిని ప్రజలు అందరూ గమనిస్తున్నారు. తగిన సమయంలో బుద్ధి చెబుతారు. నీ పేరును కేసీఆర్ పలకాలని ఎన్నో రోజుల నుంచి అడుక్కుంటున్నవు. కుసంస్కారం, కుంచిత స్వభావం ఉన్న నీలాంటి వారి పేరును కేసీఆర్ తీయవలిసిన అవసరం ఏమిటి? అని సీఎంను హరీశ్‌రావు ప్రశ్నించారు.

## కార్మిక హక్కుల పై దాడిని ప్రతికడించండి ... జేఏసీ.



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మే 14/ అక్షరం న్యూస్ –:
కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్స్ అమలు చేయాలని పర్మినెంట్ ఉద్యోగ స్థానంలో ఫిక్స్ టర్మ్ ఎంప్లాయ్మెంట్ తీసుకురావాలని యూనియన్ల మనుగడ లేకుండా చేయాలని చూస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా మే 20 సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని కోరుతూ (జేఏసీ ) ఏఐటీయూసీ, ఐఎన్టియుసి, సిఐటియు, టిజిబికేఎస్, ఐఎఫ్టియు నాయకులు పిలుపునిచ్చారు. కొత్తగూడెం ఏరియా వర్క్ షాప్ గేట్ మీటింగ్ లో జేఏసీ నాయకులు మాట్లాడుతూ సీఎం పిఎఫ్ కాంట్రిబ్యూషన్ 12 శాతం నుండి 10 శాతానికి తగ్గించడం వల్ల కార్మికుడు రిటైర్డ్ అయ్యే సమయానికి లక్షలాది రూపాయలు నష్టపోతారని, లేబర్ ఇన్స్పెక్టర్ పేరు ఫెసిలిటేర్ గా మార్చి లేబర్ కు అనుకూలంగా ఉండే అధికారిని యాజమాన్యానికి అనుకూలంగా మారుతాడని ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి మల్లిఖార్జున్, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, సిఐటియు బ్రాంచి కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఉద్యోగికి చెల్లించే అలవెన్సులు అతని మూలవేతనంలో 50 శాతానికి మించకూడదని నిబంధన ఈ కోడ్ లో ఉందని దీనివల్ల వేతనాల్లో భారీ కోత పడుతుందని అన్నారు. ఎనిమిది గంటల పనిని రద్దుచేసి 12 గంటల పని విధానం ప్రవేశ పెట్టాలని కార్పొరేట్లకు అనుకూలంగా చట్టాల మార్పు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గట్టయ్య, ఉమాయిన్, మధు కృష్ణ, బూట్ల రాజేశ్వరరావు, సత్తార్, అశోక్, అయిమస్, సంధ్య బోయిన శ్రీనివాస్, సీహెచ్ కుమారస్వామి, రాజేందర్, మల్లిఖార్జున్, రోషన్, భాను, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని ఎలాంటి చరిత్ర లేకుండా కొనుగోలు చేయాలి తాండ్ర సదానందం



ఓదెల/ పెద్దపల్లి మే 14(అక్షరం న్యూస్) అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాండ్ర సదానందం డిమాండ్ చేశారు ఈ సందర్భంగాఓదెల మండలం పుత్కపల్లి గ్రామంలో ఐకెపి కేంద్రాలలో తడిసిన వడ్లను పరిశీలించారు అనంతరం రైతులను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా తాండ్ర సదానందం మాట్లాడుతూ నిన్న కురిసిన అకాల వర్షాలను పడటంవల్ల ఆరు నెలలు కష్టపడి పండించిన పంట నీటిమట్టం కావడంతో రైతులు కంటతడి పెడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని అకాల వర్షాలు ద్వారా రైతులకు అనేక నష్టాలు జరుగుతున్నాయి అందుకని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు తడిసిన వడ్లకు ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని మరియు తడిసిన వడ్లకు ప్రభుత్వం రైతులకు ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా రైతులకు వెంట వెంటనే ధాన్యం తరలించకుండా జాప్యం చేయడం వల్లనే ఇలాంటి నష్టం వాటిల్లుతుందని ప్రభుత్వం ఇంత జరిగినా నిమ్మకు నీరెత్తినట్టు ఉండడం సమంజసం కాదని రైతుల కన్నీరు ఊరికనే పోదని తప్పకుండా ప్రభుత్వానికి రైతుల గోస తగులుతదని గుర్తు చేశారు కార్యక్రమంలో సిపిఐ ఓదెల మండల కార్యదర్శి కామ్రేడ్ కోడం స్వామి మరియు మండల సహకార దర్శి ఆళ్ల శ్రీనివాసరెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది రైతులు పాల్గొనడం జరిగింది

## ఆర్ఎంపీపై కేసు నమోదు

- మందులు సీజ్

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మే 14: మండలంలోని శ్రీమన్నారాయణపురంలో బత్తిని రవీందర్ అనే వ్యక్తి వైద్య అర్హతలు లేకపోయినప్పటికీ ప్రమాదకరమైన మందులతో వైద్య సేవలు అందిస్తున్నాడని జిల్లా వైద్యాధికారి (డిఎంహెచ్ఐ) మల్లికార్జున్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై దూదిమెట్ల నరేష్ బుధవారం తెలిపారు. గ్రామానికి చెందిన రవీందర్ అనే వ్యక్తి వైద్య అర్హతలు లేకపోయినప్పటికీ ప్రమాదకరమైన మందులను నిల్వ చేసి గ్రామంలో వైద్య సేవలు అందిస్తున్నాడని పిర్యాదు అందింది. దీంతో డిఎంహెచ్ఐ మండల వైద్యాధికారి కమలహాసన్, ఔషధ తనిఖీ అధికారి ఆలె బాలకృష్ణ, మాస్ మీడియా ఎం ప్రభాకర్, ఏఎన్ఎం నిర్మల సంయుక్తంగా క్లినిక్ పై దాడులు నిర్వహించారు. అర్హత గల వైద్యుడి మాదిరిగా చికిత్స కోసం మందులు ఉపయోగిస్తున్నట్లు గుర్తించారు. అక్రమంగా నిల్వచేసిన గర్భధారణ ఔషదం, కాంబిప్యాన్ ఆఫ్ మిఫై పిసోన్, మిసో పొటోల్ టాబెట్ కిట్స్ 5 అబార్టివ్ డ్రగ్ టాబ్లెట్, ఇతర ముందులు సీజ్ చేశారు. జిల్లా వైద్య అధికారి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# 20న సమ్మెను జయప్రదం చేయండి





- లేబర్ కోడ్ బిల్లులు వెనక్కు తీసుకునే వరకు ఉద్యమం చేస్తాం.
- పలు సంస్థల యజమానులకి సమ్మె నోటీసుల అందజేసిన సీఐటీయూ నాయకులు.
- కార్మిక వర్గ మనుగడకి లేబర్ కోడ్ లు అత్యంత ప్రమాదకరం
- వివిధ కార్మికుల పని ప్రాంతాల్లో సీఐటీయూ విస్తృత ప్రచారం.
- సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు - భూక్య రమేష్ హెచ్చరిక.

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మే 14 / అక్షరం న్యూస్ – :
ప్రజలంతా ప్రాణాలను అర చేతిలో పెట్టుకొని బిక్కు బిక్కుమంటూ కాలం గడుపుతున్న కరోనా సమయంలో 2020 లో పార్లమెంట్ లో ఏకపక్షంగా అప్పటి వరకు అమలులో ఉన్న 29జరద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మికవర్గ ఉనికే ప్రశ్నార్థకం చేసిందని,నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మే 20 న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె తో కేంద్రం బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ పిలుపునిచ్చారు.కార్మికుల భవిష్యత్ కి ప్రమాదకరంగా మారిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,ఇండస్ట్రీస్,పబ్లిక్ సెక్టార్ లను రక్షణ కోసం జరుగుతున్న మే 20 తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని కొత్తగూడెం పట్టణంలో కార్మికుల పని ప్రాంతాల్లో సీఐటీయూ ఆద్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. పలు సంస్థల యజమానులకు సమ్మె నోటీసులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం వంద సంవత్సరాల పాటు కార్మికవర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేయడం అంటే కార్మికవర్గ హక్కులను కార్పొరేట్ వర్గాలకు తాకట్టు పెట్టడం తప్ప మరొకటి కాదని అన్నారు. కార్మికుల పని గంటలను 8 నుండి 12 గంటలకు పెంచడం ద్వారా కార్మికవర్గాన్ని మరింత దోపిడీకి గురి చేసి కార్పొరేట్ శక్తుల సంపదను పెంచుకోవడానికి తప్ప మరొకటి కాదని అన్నారు.1991 నుండి నూతన ఆర్థిక విధానాలను అమలు చేయడం వల్ల దేశం లో తీవ్ర అసమానతలు పెరిగిపోయాయని ఈ విషయాన్ని ఆక్స్ఫామ్ సంస్థ వెల్లడించిందని అన్నారు. దేశం లో పెరుగుతున్నఅసమానతలను కేంద్ర బడ్జెట్ కి ముందు ఆర్థిక సర్వే కూడా చెప్పిందన్నారు. మోడీ ప్రభుత్వం అమలు చేసే లేబర్ కోడ్ ల వల్ల కార్మిక హక్కులు హరించి, బానిస రోజులు రాబోతున్నాయని అన్నారు. 2020 లో పార్లమెంట్ లో ఆమోదించబడిన లేబర్ కోడ్ లను ఇప్పటి వరకు అమలు కానివ్వకుండా కార్మికవర్గం చేసిన పోరాటాలను చేసిందన్నారు. ప్రపంచ వ్యాపితంగా సరళీకరణ ఆర్థిక విధానాలకు వ్యతిరేఖంగా సమరశీల పోరాటాలు జరుగుతున్నాయని,మన దేశం లో కూడా విద్యుత్ ప్రవేతికరణ కి వ్యతిరేఖంగా ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్ వంటి రాష్ట్రాలలో కార్మికులు, ఉద్యోగులు వీరోచిత పోరాటం చేయడం వల్ల అనివార్యంగా ప్రభుత్వాలు దిగి వచ్చాయని అన్నారు. ఎస్మా వంటి చట్టాన్ని ప్రయోగించినా దీనిని లెక్క చేయలేదన్నారు. రద్దు చేసిన 29 కార్మిక చట్టాల్లో అత్యధిక భాగం బ్రిటిష్ కాలం లో వచ్చాయని, సంఘం పెట్టుకునే హక్కు,సమ్మె చేసే హక్కు,ఎనిమిది గంటల పని దినం హక్కు,ఉమ్మడి బేరసారాలు ఆడే హక్కు వంటి చట్టాలన్ని రద్దు ఐపోతున్నాయని అన్నారు. సామాజిక భద్రత అన్నా పీయేఫ్ , ఈ ఎస్ ఐ గ్రాట్యూటి చట్టాల్లో అనేక మార్పులు తెచ్చారని, ఈ మార్పులన్నీ కార్మికులను తీవ్ర అన్యాయానికి గురి చేసేదిగా ఉన్నదని అన్నారు. లేబర్ కోడ్ లలో కార్మిక సమస్యలపై అండ గా యూనియన్ నాయకత్వం ఉండి పోరాటాలు చేస్తే భారత న్యాయ సంహిత చట్టాల ద్వారా అరెస్టు చేసి, కేసు నమోదు చేసి, ఆరు నెలలు జైలు కి పంపాలని, సమ్మె లకి ప్రేరేపించినా, సహకరించిన వారెవరికైనా ఇదే పద్ధతిలో శిక్షలు ఉంటాయని పొందుపరచారన్నారు. ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే విధంగా ఉన్న లేబర్ కోడ్ ల రద్దు కోసమే మే 20 న సమ్మె జరుగుతున్నదని అన్నారు. ఈ సమ్మె కి మద్దతుగా సంయుక్త కిసాన్ మోర్చా గ్రామీణ భారత్ బంద్ కి పిలుపు ఇచ్చిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రామకృష్ణ,, రాధాకృష్ణ, శ్రీను , రవి, రాంబాబు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో ఇస్మాయిల్ మృతి





- భౌతిక కాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కూనంనేని, సాబీర్ పాషా.

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మే 14/ అక్షరం న్యూస్ – : డివికె యూత్ సభ్యులు అలి సోదరుడు ఇస్మాయిల్ మృతి చెందిన విషయం తెలుసుకున్న కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా ఇస్మాయిల్ భౌతికకాయనికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. అధైర్యపడవద్దని అండగ ఉంటామని హామీ ఇచ్చారు. వారి వెంట సిపిఐ పార్టీ మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాశి వెంకన్న, వైఎస్ఆర్ యూత్ యాండ్ర మహేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలున్న ఇల్లు సంతోషాల హరివిల్లు......

# జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్







- అమ్మాయి జన్మిస్తే ఇంటిల్లిపాది పండగ చేసుకోవాలి..
- మగవారితో సమానంగా ప్రతి రంగంలో
- మహిళలు ముందంజలో నిలుస్తున్నారు...
- ఎర్రుపాలెం మండలం పెద్దగోపవరం గ్రామంలో ఆడపిల్ల జన్మించిన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి స్వీట్ బాక్స్ అందించి, శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 14( అక్షరంన్యూస్)
సమాజంలో ఆడపిల్లలు ప్రతి రంగంలో రాణించి ఉత్తమ ప్రతిభతో మొదటి స్థానాల్లో ముందు ఉంటున్నారని, అడపిల్లలున్న ఇల్లు సంతోషాల హరివిల్లుగా నిలుస్తుందని ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఆడపిల్లలు పుట్టడం అదృష్టమని తెలుపుతూ, ప్రతి బుధవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న లిమా పాప – మా ఇంటి మణిదీపంలి కార్యక్రమంలో భాగంగా ఎర్రుపాలెం మండలం పెద్దగోపవరం గ్రామంలో కోటేశ్వరి కుటుంబ సభ్యులు, అంగన్ వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు కలిసి రంగుల ముగ్గులతో వాకిలిని, మామిడి తోరణాలతో ఇంటిని అందంగా అలంకరించి కలెక్టర్ కు ప్రత్యేక ఆహ్వానంగా ఘనంగా స్వాగతించారు. గూడూరు కోటేశ్వరి- లక్ష్మినారాయణ రెడ్డి దంపతులకు 16 ఏప్రిల్, 2025న ఆడపిల్ల పుట్టిన విషయం తెలిసి, వారి ఇంటికి వచ్చిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పాప తల్లిదండ్రులతో పాటు నాన్నమ్మ, తాతయ్య, అమ్మమ్మ, తాతయ్య లను కలిసి స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, సర్టిఫికెట్, పాపకు నూతన దుస్తులు అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. చేతులతో పాపను ఎత్తుకొని, పూలతో ముస్తాబుచేసిన ఊయలలో పాపను ఉంచి, ఊయలను ఊపుతూ చిన్నిపాప చిరునవ్వుకు కలెక్టర్ మురిసిపోయారు. ప్రపంచానికి ఆడపిల్లల అవసరం ఏలాంటిదో వివరించారు. మా పాప మా ఇంటి మణిదీపం ఆలోచనతో పాటు అమలు చేసే విధానంకు గ్రామస్థులుఅభినందనలుతెలియజేశారు.ఆశా కార్యకర్తలు అందరూ కలిసి ఆడబిడ్డ సంరక్షణ అవగాహన కల్పించే విధముగా పాట రూపంలో పాడారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి అమ్మాయిల భవిష్యత్తుకు తల్లిదండ్రులు, కుటుంబం భరోసా ఉండాలని తెలిపారు. ఆడపిల్లలు ప్రతి రంగంలో రాణించి మొదటి మూడు స్థానాల్లో వారే ముందు ఉంటున్నారని, మహిళలు అంతరిక్షానికి వెళ్లి వస్తున్న తరుణంలో తల్లిదండ్రులు తమ ఇంట్లో జన్మించిన ఆడపిల్లలకు అండగా ఉండి ఎదగనిచ్చి, మంచిగా చదివించి ఉన్నత స్థానంలో ఉండే విధంగా తీర్చిదిద్దాలని సూచించారు.ఆడపిల్లలు ఉన్న ఇల్లు ఆనందాలతో ని ం డ ి ఉంటుందని, మగ పిల్లల కంటే ఎక్కువగా ప్రేమ, ఆప్యాయతతో ఉంటారని, వారిని ఎదగనిచ్చి, సమాజంలో ఒక స్థాయిలో ఉండేందుకు అండగా నిలవాలని అన్నారు. ఆమ్మాయిలకు మంచి జీవితం అందించేందుకు ఆడబిడ్డలను గొప్పగా ఎదగనివ్వాలని, మనం ఆశించే మార్పు మన ఇంటి నుండే ప్రారంభించాలని, అమ్మాయి పుడితే ఇంటికి దేవత వచ్చిందని భావించాలని కలెక్టర్ సూచించారు.ఖమ్మం జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టినా జిల్లా అధికారులు వారి ఇంటికి వెళ్లి తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి, మంచి సందేశం అందించాలని, మహాలక్ష్మి ఇంట్లో పుట్టినందుకు శుభాకాంక్షలు తెలపాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ, మా ఇంటికి కలెక్టర్ వచ్చి పాపకు ఆశీస్సులు అందించి, పాప భవిష్యత్తు గురించి చెప్పడం ఎంతో సంతోషంగా ఉందని, కలెక్టర్ చెప్పిన విధంగా పాపను మంచిగా చదివించి ఉన్నత స్థాయిలో ఉండే విధంగా తీర్చిదిద్దుతామని, పాప పెద్దయిన తర్వాత ఇంటికి కలెక్టర్ గారే స్వయంగా వచ్చి దీవించి వెళ్లారని తెలిపి ఈ నాటి మధుర క్షణాలను పంచుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, జిల్లా వైద్య, ఆర్యోగ శాఖ అధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక స్వాతంత్ర్యంతో మహిళలకు
# సొంత అస్తిత్వం సాధ్యం...






- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- అర్హులకు యువ వికాసం క్రింద స్వయం
- ఉపాధి యూనిట్లు మంజూరు..
- ప్రతి మండల కేంద్రంలో దివ్యాంగ మహిళలచే జిరాక్స్ సెంటర్ల ఏర్పాటు..
- ఖమ్మం రూరల్ మండలం తరుణిహాట్ లో నిర్వహిస్తున్న ఎస్బీఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 14 (అక్షరంన్యూస్)

ఆర్థిక స్వాతంత్ర్యంతో మహిళలకు సొంత అస్తిత్వం సాధ్యం అవుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.పాన్ ఇండియా స్థాయిలో 10 జిల్లాలలో అమలు అవుతున్న డిజిటల్ ఇండియా కామన్ సర్వీస్ సెంటర్ ప్రాజెక్టు ను సుగమ్య భారత్ మార్గదర్శకాల్లో భాగంగా ఖమ్మం ను పైలట్ జిల్లా గా ఎంపిక చేసింది. ఇందులో భాగంగా బుధవారం తరుణిహాట్ లో నిర్వహిస్తున్న ఎస్బీఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. వ్యాపార నైపుణ్య శిక్షణ పొందిన వారితో కలెక్టర్ సమావేశమయ్యారు. వివిధ రకాల వ్యాపార శిక్షణలో నేర్చుకొన్న విషయాలను కలెక్టర్ కు వివరించారు. ఎస్.జి.హెచ్. మహిళలు, మోడల్ సిజిఎస్ కేంద్రాలు ఏర్పాటు చేసుకునేందుకు రాజీవ్ యువ వికాసం క్రింద గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందిన వారికి ప్రాధాన్యత కల్పించి యూనిట్లు మంజూరు చేయాలని వారు కలెక్టర్ ను కోరారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి నేటికీ మన సమాజంలో పురుషులతో సమానంగా మహిళలకు అవకాశాలు అందడం లేదని, అన్ని రంగాలలో మహిళలు రాణిస్తున్నప్పటికీ కొంత వివక్ష ఉందని వీటిని నిర్మూలించేందుకు మనమంతా కృషి చేయాలని అన్నారు. మానవ సంబంధాలతో పాటు మహిళలకు సొంత అస్తిత్వం ఉండటం చాలా కీలకమని అన్నారు.మన బ్యాంకు ఖాతాలో డబ్బులు ఉంటేనే మనకు సొంతంగా అస్తిత్వం ఉంటుందని, మహిళలు ఆర్థికంగా ఇతరులపై ఆధారపడకుండా ఉండేందుకు స్వయం ఉపాధి యూనిట్ స్థాపనకు ఇందిరా మహిళా శక్తి, వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల క్రింద ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు. మారుతున్న ప్రపంచం అనుగుణంగా మనమూ మారాలని, ఉద్యోగాల కోసం వేచి చూడకుండా మనమే 10 మందికి ఉపాధి కల్పించేలా ఔత్సాహిక వేత్తలుగా ఎదగాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ పథకాలకు అర్హులైన వారు మండల స్థాయిలోనే దరఖాస్తు చేసుకునేలా ఖమ్మం జిల్లాలో వ్యవస్థ ఏర్పాటు చేశామని, మండల స్థాయిలో తహసిల్దార్ ప్రజావాణి జరుగుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సేవలు అందించే దిశగా ఆలోచన చేయాలని కలెక్టర్ తెలిపారు. సమాజంలో ప్రజలకు ఉన్న సమస్యలను పరిశీలించి వాటిని తొలగించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పథకాలను రూపొందిస్తాయని, అర్హులైన వారు వాటిని వినియోగించు కునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.మనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించే అవకాశాలను వినియోగించుకుంటూ గొప్ప స్థాయికి ఎదగాలని, ఎదిగిన తర్వాత మన చుట్టూ ఉన్న 10 మంది ఎదిగేందుకు మన వంతు సహకారం అందించాలని కలెక్టర్ తెలిపారు. మనలో ఉన్న సామర్థ్యాన్ని నమ్ముకోవాలని, ఎన్ని కష్టాలు వచ్చినా వాటిని దాటుకొని ఎలా నిలబడాలో ఆలోచించాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న రాజీవ్ వికాసం పథకం క్రింద అందరికీ సహకారం అందించడం జరుగుతుందని అన్నారు. సిటిజన్ సర్వీస్ సెంటర్, జిరాక్స్ షాపులను షీ రాక్స్ పేరిట ప్రతి తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ముందుగా దివ్యాంగ మహిళలచే జిరాక్స్ కేంద్రాలు ప్రారంభిస్తామని, అనంతరం దశల వారీగా కామన్ సర్వీస్ సెంటర్ వద్ద శిక్షణ తీసుకున్న మహిళలకు కూడా కేటాయిస్తామని అన్నారు. అధికారులపై నమ్మకంతో ప్రజలు కార్యాలయాలకు వచ్చేలా సానుకూల దృక్పథ్యంతో జిల్లా యంత్రాంగం పని చేస్తుందని అన్నారు.అనంతరం తరుణీహాట్ ఆవరణలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ఆదనపు డిఆర్డీవో నూరోద్దీన్, ఎస్బీఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం డైరెక్టర్ సి. చంద్రశేఖర్, బేతోజు హరికృష్ణ కుమార్, ఫయాజ్, సురేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి వేళల్లో సంక్షేమ పథకాలు

**ప్రతి ఇంటికి, ప్రతి ఊరికి ప్రభుత్వం ఖర్చు చేసిన వివరాలు లెక్కల తో సహా త్వరలో వెల్లడిస్తాం**

**ఇల్లు ఇస్తామని టిఆర్ఎస్ నాయకులు 10 సంవత్సరాలు మోసం చేశారు**

**రాష్ట్రంలో ఇల్లు లేని వారందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తాం..**



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 14 (అక్షరంన్యూస్)

రైతు రుణమాఫీ, రైతు భరోసా, రాజీవ్ యువ వికాసం, సన్న బియ్యం ఇలా ప్రతి ఇంటికి వేళల్లో రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం మధిర నియోజకవర్గము ఎర్రుపాలెం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు.ప్రతి ఇంటికి, ప్రతి ఊరికి ప్రభుత్వం ఖర్చు చేసిన వివరాలు లెక్కల తో సహా త్వరలో వెల్లడిస్తాం అన్నారు.ధనిక రాష్ట్రాన్ని చేతిలో పెడితే పదేళ్లు పాలించిన వారు రాష్ట్రాన్ని గాలికి వదిలేసారు, 7 లక్షల కోట్ల అప్పులు చేసి వెళ్లిపోయారు.ఆదాయం లేకపోయినా, అప్పులకు వడ్డీలు చెల్లిస్తూ మొదటి ఏడాదిలోనే పెద్ద సంఖ్యలో ప్రజల కోసం ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా వైద్య శాఖకు 11,600 కోట్లు ఖర్చు పెడుతున్నాము రాబోయే రోజుల్లో వైద్య రంగానికి మరింత నిధులు కేటాయిస్తాం అన్నారు.

ఇల్లు ఇస్తామని టిఆర్ఎస్ నాయకులు 10 సంవత్సరాలపాటు రాష్ట్ర ప్రజలను మోసం చేశారని వివరించారు.ప్రజా ప్రభుత్వం ఐదు సంవత్సరాలలో రాష్ట్రంలో ఇల్లు లేని వారందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తాం అన్నారు.మొదటి సంవత్సరం ప్రతి నియోజకవర్గంలో 3500 ఇల్లు నిర్మిస్తున్నామని, ఇ 0దుకు 22,500 కోట్లు కేటాయించాం అన్నారు.

అడవి హక్కు చట్టం ద్వారా పట్టా పొందిన రైతులందరికీ ఇందిరా గిరి జలవికాసం ద్వారా ఉచితంగా బోర్లు, పంప్ సెట్లు, సోలార్ విద్యుత్తు, పామ్ ఆయిల్, అవకాడో మొక్కలు ఉచితంగా అందజేస్తామన్నారు.

ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. అందులో భాగంగా మొదటి సంవత్సరం స్వయం సహాయక సంఘాలకు 21 వేల కోట్ల పుట్టి లేనివాడు అందజేశాం అన్నారు.

రాష్ట్రంలో 90 లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయి వారందరికీ 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా వైద్యం అందిస్తున్నామని తెలిపారు. గతంలో పెద్ద రోగం వస్తే ఇల్లు వాకిలి అమ్ముకోవాల్సిన పరిస్థితి ఉండేది అన్నారు.రాజు ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని ఐదు లక్షల నుంచి పది లక్షలకు పెంచాం, ఆధారంగా కొత్త చికిత్సలను చేర్చాం రాష్ట్ర ప్రజలకు ప్రజా ప్రభుత్వం ఇస్తున్న పెద్ద భరోసా ఇది అన్నారు.

తెల్ల రేషన్ కార్డు ఉన్న కుటుంబానికి వందరోజుల పని కల్పిస్తున్నాం, అదే కుటుంబంలో పిల్లలు చదువుకునేందుకు ప్రపంచ స్థాయి నైపుణ్యం కలిగిన యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభించారు, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక యంగ్ ఇండియా స్కూల్ నిర్మిస్తాం అన్నారు. ఈ పాఠశాల నిర్మాణానికి 11,600 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు.తెల్ల రేషన్ కార్డు ఉన్న పిల్లలు చదువుకుంటే వారి ఫీజు రియంబర్స్మెంట్ చేస్తున్నాం అన్నారు.90 లక్షల కుటుంబాలకు సన్న బియ్యం అందిస్తున్నాం అన్నారు.

500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 2 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, మహిళలు రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కలిగిస్తున్నాం అన్నారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను ప్రక్షాళన చేసి ఇప్పటికే 56 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం, మరో 30 వేల ఉద్యోగాలు త్వరలో భర్తీ చేయబోతున్నాం అన్నారు.ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు యువత తమ కాళ్లపై తాము నిలబడేందుకు 9,000 కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకానికి ప్రారంభించామని, జూన్ 2న సాంక్షన్ లెటర్లు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ పథకం ద్వారా ఐదు లక్షల మంది నిరుద్యోగ యువతీ యువకులకు ప్రయోజనం చేకూరుతుందనీ డిప్యూటీ సీఎం అన్నారు.

## గాలివానకు కరెంటు వైర్ తెగి 24 మూగజీవాలు మృతి

- శోకసముద్రంలో యజమాని ఆర్థిక సాయం చేయాలని వినతి



ఓదెల/ పెద్దపల్లి మే14(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని మడక గ్రామంలో మంగళవారం రాత్రి విపరీతంగా గాడ్పు ద్వారంతో వర్షం రావడం ద్వారా విపరీతమైన గాలి దుమారం ఈదురు గాలులు రావడంతో మడక గ్రామానికి చెందిన వేల్పుల రాజ కొమురయ్య కు సంబంధించిన గొర్రెల దొడ్డిపై కరెంటు వైర్ తెగిపడి దాదాపు 11 గొర్రెలు 14 మేకలు కరెంటు చాకుకు మృతి చెందాయని దాదాపు రెండున్నర లక్షల పైసలకే నష్టం వాటిల్లి రైతు బజార్లో పడే పరిస్థితి ఏర్పడిందని రైతు కన్నీరు మునీరుగా విలపిస్తున్నాడు చెట్టు చెట్టుకు తిరిగి కన్న పిల్లల లాగా పెంచుకుంటున్న జీవాలు కరెంటు షాక్ తో మృత్యువాత పడడం చూసి తట్టుకోలేకపోయామని ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించి మా కుటుంబాన్ని కాపాడాలని కొమురయ్య వేడుకున్నారు

## బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి మాజీ ఎమ్మెల్యే దాసరి




ఓదెల/ పెద్దపల్లి మే 14/(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోనిమడక గ్రామంలో రాత్రి కురిసిన వర్షానికి, గాలులకి కరెంట్ వైర్ తెగి వేల్పుల రాజకొమురయ్య చెందిన 25 గొర్రెలు మృతి చెందాయని విషయం తెలుసుకొని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి గంట రాములు హుటాహుటిన మడక గ్రామానికి చేరుకొని బాధిత కుటుంబాన్నిపరామర్శించి ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. . ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ బాధితులకి ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా రాజకొమురయ్యకి సంబందించిన 14మేకలు,11గొర్రెలు కరెంట్ షాక్ తగిలి మరణించటం బాధాకరం అని.సుమారు రెండున్నర లక్షల ఆస్థి నష్టం జరిగింది అని .విద్యుత్ శాఖ ఎస్ ఈ తో మరియు వివిధ శాఖల అధికారులతో మాట్లాడి చాలా నిరుపేద కుటుంబం అని ఆ కుటుంబానికి నష్టపరిహారం అందే విధంగా కృషి చేయాలని కోరారు ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గంట రాములు యాదవ్,బి ఆర్ ఎస్ యూత్ మండల అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్,నాయకులు నోముల ఇంద్రారెడ్డి,గొర్లకుమార్, సదారెడ్డి,క్రాంతి ,మల్లయ్య,లింగమూర్తి, నరేష్,రవీందర్,ఐలయ్య,శ్రీధర్,సత్యనారాయణ రెడ్డి, కొమురయ్య, సమ్మయ్య,సదయ్య,రాజు,రవి,రమేష్,కనుకయ్య, పాల్గొన్నారు

## భారీ హిట్ దిశగా సింగిల్

చిన్న సినిమాగా వచ్చి సంచలన విజయం సాధించింది సింగిల్. కింగ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్ శ్రీవిషు హీరోగా కేతికా శర్మ, ఇవానా హీరోయిన్లుగా నటించారు. మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో కార్తీక్ రాజు దర్శకత్వం వహించగా.. గీతా ఆర్ట్స్, కళ్యా ఫిల్మ్స్ పతాకాలపై విద్య కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరిలు సంయుక్తంగా సింగిల్ చిత్రాన్ని నిర్మించారు. వెన్నెల కిశోర్, వీటీవీ గణేష్, కల్పలత తదితరులు ఇతర కీలకపాత్రలు పోషించారు. సింగిల్ సినిమా బడ్జెట్ ఎంత? ప్రీ రిలీజ్ బిజినెస్ ఎంత? ఐదు రోజుల్లో ఈ సినిమా ఎన్ని కోట్లు వసూలు చేసింది ? అనే వివరాల్లోకి వెళితే.. సింగిల్ చిత్రాన్ని సుమారుగా 15 కోట్ల రూపాయల బడ్జెట్‌తో రూపొందించగా, ఈ సినిమాకు దాదాపు 7 కోట్ల రూపాయలు జరిగినట్లుగా ఫిలింనగర్ వర్గాలు తెలిపాయి. సింగిల్ చిత్రం లాభాల్లోకి రావాలంటే రూ.8 కోట్ల షేర్.. రూ.16 కోట్ల గ్రాస్ వసూలు చేయాలని ట్రేడ్ పండితులు విలువ కట్టారు. మే 9న సుమారుగా తెలుగు రాష్ట్రాల్లో 400 స్క్రీన్లలో, ప్రపంచవ్యాప్తంగా 700 స్క్రీన్లలో సింగిల్ సినిమాను రిలీజ్ చేశారు. సింగిల్ మూవీకి తొలి రోజు ఇండియాలో రూ.2.5 కోట్ల ఓపెనింగ్స్ రాగా.. ప్రపంచవ్యాప్తంగా రూ.4.15 కోట్ల వసూళ్లు వచ్చినట్లు ట్రేడ్ వర్గాలు తెలిపాయి. హీరో శ్రీవిష్ణు కెరీర్‌లో అత్యధిక ఓపెనింగ్స్ రాబట్టిన సినిమాగా సింగిల్ నిలిచింది. ఆ తర్వాత రెండో రోజు రూ.3.5 కోట్ల నెట్, మూడో రోజు రూ.3.55 కోట్ల నెట్, నాలుగో రోజు రూ.1.7 కోట్ల చొప్పున నాలుగు రోజుల్లో సింగిల్ మూవీ రూ.11 కోట్ల నికర వసూళ్లు సాధించింది. యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన సింగిల్ మూవీకి యువత బ్రహ్మరథం పడుతున్నారు. శ్రీవిష్ణు - వెన్నెల కిషోర్ కామెడీతో థియేటర్‌లో ప్రేక్షకులు పడిపడి నవ్వుకుంటున్నారు. ఐదో రోజైన మంగళవారం సింగిల్ మూవీకి 24.34 శాతం థియేట్రికల్ ఆక్యూపెన్సీ నమోదైనట్లు సాక్‌నిల్క్ తెలిపింది. ఐదో రోజు హైదరాబాద్‌లో 328, బెంగళూరులో 155, విజయవాడలో 99, విశాఖలో 119 షోలు పడినట్లు వెల్లడించింది. మంగళవారం సింగిల్ మూవీ ఇండియాలో నికరంగా రూ.1.33 కోట్లు రాబట్టింది. తద్వారా ఐదు రోజుల వరకు ఇండియా వైడ్ రూ.12.58 కోట్ల నెట్, రూ.13.72 కోట్ల గ్రాస్ వసూళ్లు అందుకుంది శ్రీవిష్ణు సినిమా. ఇండియాలో గ్రాస్ ం ఓవర్సీస్‌లో వచ్చిన 3.42 కోట్ల రూపాయల కలెక్షన్స్‌తో కలిపి సింగిల్ మూవీ ప్రపంచవ్యాప్తంగా రూ.17 కోట్లు వసూలు చేసింది. దీంతో వారం తిరిగేసరికి శ్రీవిష్ణు సినిమా లాభాల్లోకి చేరుకున్నట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియలు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు : అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మే 14/ అక్షరం న్యూస్ – :

సేకరణలో ఎవరైనా వారి యొక్క విధులు పట్ల నిర్లక్ష్యం ఇస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా అదనపు కలెక్టర్ టి వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రుగొండ మరియు పాల్వంచ మండలాల్లో ధాన్యం సేకరణలో వచ్చిన ఫిర్యాదులు పై విచారణ జరిపి పాల్వంచ మండలం సోమల గూడెం మరియు చంద్రుగొండ మండలం తుంగారం (%ూాజూ%) ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్చార్జిలను సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపారు. ధాన్యం సేకరణలో ఎటువంటి నిర్లక్ష్యం లేదా పొరపాట్లు చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురి చేస్తే వారిపై కూడా చర్యలు చేపడతామన్నారు.

## రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మే 14/ అక్షరం న్యూస్ – :

భూ సమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తులు అందజేసిన వెంటనే భూ సమస్యలు పరిష్కారం చేస్తామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పేర్కొన్నారు. భూ భారతి చట్టం అమలులో భాగంగా రెవెన్యూ సదస్సుల నిర్వహణకు పైలట్ ప్రాజెక్టుగా సుజాతానగర్ మండలం ఎంపికైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సుజాతానగర్ మండలంలోని సర్వరం, కోయగూడెం గ్రామాల్లో భూ భారతిలో భూ సమస్యలపై రైతులు ఇచ్చిన దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈ రెవెన్యూ సదస్సులో భూ రికార్డులలో పేర్ల తప్పులు, భూమి విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్–బిలో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించి భూ భారతి కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపడుతారన్నారు. అలాగే నిర్దేశిత గడువు లోపు భూములు పరిష్కరిస్తారన్నారు. మండలంలోని రెవెన్యూ గ్రామాల్లో సదస్సులు పూర్తయ్యాక జిల్లాలోని అన్ని మండలాల్లో జూన్ మొదటి వారంలో రెవెన్యూ గ్రామాల వారీగా సదస్సులు నిర్వహిస్తామన్నారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తహసీల్దార్‌ను అదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట కొత్తగూడెం ఆర్డీవో మధు, సుజాతనగర్ తాసిల్దార్ శిరీష మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా:- తుమ్మల



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 14 (అక్షరంన్యూస్) ఖమ్మం నగరంలోని లెనిన్ నగర్ వాసి షేక్ నాగుల్ షరీఫ్ తండ్రి నాగుల్ మీరా అనారోగ్యంతో హైదారాబాద్ లోని నిమ్స్ లో ట్రీట్మెంట్ కోసం యువ నాయకుడిని వారి కుటుంబ సభ్యులు సంప్రదించగా 24గంటల్లోనే ముఖ్యమంత్రి సహాయనిది( ఎల్ ఓసి ) నుండి సుమారు ₹2,50000 రూ మంజూరు చేయించిన వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు మన తుమ్మల యుగంధర్

## టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు క్యాంప్ ఆఫీసులో ఘనంగా పిడమర్తి రవి జన్మదిన వేడుకలు..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 14 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి : మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పిడమర్తి రవి పుట్టినరోజు సందర్భంగా టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు క్యాంప్ ఆఫీస్ (వాటర్ ప్లాంట్ నందు) కేక్ కట్ చేసి, జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా, పిడమర్తి రవి అభిమానులు పాల్గొన్నారు.

## భారత ప్రభుత్వం కీలక నిర్ణయం

న్యూఢిల్లీ, మే14 ( (అక్షరంన్యూస్) భారత సాయుధ బలగాలపై తప్పుడు సమా చారం ప్రచారం చేస్తున్నాయన్న కారణంతో భారత ప్రభుత్వం బుధవారం కీలక నిర్ణయం తీసుకుంది. చైనా ప్రభుత్వ అధికార మీడియా సంస్థలైన గ్లోబల్ టైమ్స్ మరియు జిన్హువా కు చెందిన ఎక్స్ ఖాతాలను నిషేధించింది. ఈ సందర్భంగా, చైనాలోని భారత రాయబార కార్యాలయం ఇటీవల వాటిని తప్పుడు వార్తల ప్రచారం చేయొద్దని హెచ్చరించినా, అవి తప్పుదోవ పట్టించే ప్రచారాన్ని కొనసాగించడంతో ఈ చర్య తీసుకుంది. పాకిస్థాన్ అనుకూల ఖాతాలు మరియు కొన్ని అంతర్జాతీయ మీడియా వేదికలు భారత రాఫెల్ యుద్ధ విమానం కూల్చివేశారన్న తప్పుడు వార్తను వైరల్ చేయగా, పీఐబీ ఫ్యాక్ట్ చెక్ బృందం దానిని తప్పుడు సమాచారం అని ఖండించింది. పాకిస్తాన్ ప్రచారం చేసిన ఫోటో 2021లో పంజాబ్‌లోని మోగా జిల్లాలో కూలిన మిగ్–21 కు సంబంధించినదని అధికారికంగా స్పష్టం చేసింది. అరుణాచల్ ప్రదేశ్ ప్రాంతాల పేర్ల మార్పుపై భారత విదేశాంగ శాఖ ఘాటుగా స్పందన ఇక, అరుణాచల్ ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలకు చైనా నకిలీ పేర్లు పెట్టడాన్ని భారత విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది. "అరుణాచల్ ప్రదేశ్ భారతదేశానికి విడదీయరాని భాగం" అని స్పష్టం చేసిన విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ం "చైనా ఎన్నిసార్లు పేర్లు పెట్టినా వాస్తవం మారదు" అని పేర్కొన్నారు.

# కాల్పుల విరమణతో మోడీ ఇమేజ్ పెరిగిందా..తగ్గిందా!



(అక్షరంన్యూస్)

పాకిస్తాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందం ప్రధాని మోడీ రాజకీయ ఇమేజ్‌ను ప్రభావితం చేసిందా అన్న చర్చ దేశ ప్రజల మధ్య తీవ్రంగా సాగుతోంది. ఆపరేషన్ సిందూర్, బాలాకోట్ దాడులతో ఉగ్రవాద వ్యతిరేక యోధుడుగా ఇమేజ్‌ని సొంతం చేసుకున్న మోడీ ఇప్పుడు ఎందుకిలా చేశారు అనే ప్రశ్న అందరి మదిలో మెదులుతోంది. ఆపరేషన్ సిందూర్ తో పాకిస్తాన్ ఎంతగానో బెదిరిపోయింది. అది అనివార్యంగా చర్చలకు వచ్చేలా చేసింది. అయితే, యుద్ధ క్షేత్రంలో దాయది పై పూర్తిగా పై చేయి సాధించిన భారత్.. మరోమారు అది వికృత చేష్టలకు పాల్పడకుండా ఎలాంటి ఒప్పందాలు లేకుండానే కాల్పుల విరమణకు ఎందుకు ఒప్పుకుంది అనేది ప్రశ్న. ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్తాన్‌ని భయపెట్టగలిగాము..కానీ అది ఎంత కాలం అనే ప్రశ్న అనివార్యంగా వస్తుంది. ఒకవైపు, కాల్పుల విరమణ.. మరోవైపు పాకిస్తాన్ ఎప్పటిలాగే ఎల్‌ఓసీ వద్ద తన కుక్కబుద్ధి ప్రదర్శన. అది మళ్లీ భారత్ వైపు కన్నెత్తి చూడకుండా చేసేందుకు అందివచ్చిన అవకాశాన్ని భారత్ ఎందుకు వదులుకుంది? ఏ ఒత్తిడులకు తలొగ్గి కాల్పుల విరమణకు ఒప్పుకుందో ప్రధాని మోడీ ప్రజలకు చెప్పాలంటూ ప్రతిపక్షాలు నిలదీస్తున్నాయి. కాల్పుల విరమణ ఒప్పందం రాజకీయ రాజీగా విమర్శలు ఎదుర్కొంటోంది. అయితే ఈ నిర్ణయం మోడీ దీర్ఘకాల వ్యూహాత్మక దృష్టిని ప్రతిబింబిస్తుందని అధికార వర్గాలు అంటున్నాయి. కానీ దీనిని అర్థం చేసుకునే స్థితిలో ఇప్పుడు భారత ప్రజలు ఉన్నారా? విమర్శకులు కూడా ఈ నిర్ణయాన్ని మోడీ స్ట్రాంగ్ మ్యాన్ ఇమేజ్‌కు ఎదురుదెబ్బగా చూస్తున్నారు. పాకిస్తాన్ బలహీనత, అంతర్జాతీయ ఒత్తిడి ఈ ఒప్పందానికి దారితీశాయనేది బహిరంగ రహస్యం. ఏదేమైనా, ఆపరేషన్ సిందూర్ తో ప్రధాని మోడీ ఇమేజ్ ఒక్కసారిగా పైకెళ్లి, ఆ తర్వాత ఆయన భక్తులు కూడా ఉస్సూరుమనే పరిస్థితి ఏర్పడిందనేది కళ్లముందు కనిపిస్తున్న నిజం. వారే కాదు, రాజకీయ నాయకులు, విద్యావేత్తలు, మేధావులు, రక్షణ రంగ నిపుణులు, కళాకారులు, జర్నలిస్టులు ఇలా ప్రతీ ఒక్కరూ తీవ్ర నిరాశకు లోనయ్యారు. దీంతో ఆత్మరక్షణలో పడిన ప్రధాని మోడీ డ్యామేజీ కంట్రోల్‌కు దిగినట్టు కనిపిస్తోంది. సోమవారం జాతినుద్దేశించి ప్రసంగించడం, ఆ మరుసటి రోజే పంజాబ్‌లోని ఆదంపూర్ ఎయిర్‌బేస్‌ను సందర్శించడం ఇందులో భాగమేనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. 'కాల్పుల విరమణ'పై ఆగ్రహంతో ఉన్న వారిని తన ప్రసంగంతో దారికి తెచ్చుకోవాలని ప్రధాని మోడీ ఎంతో ప్రయత్నించారు. భావోద్వేగపూరిత సంభాషణలతో స్పీచ్‌ను కొనసాగించారు. అయితే, ప్రజలు, మేధావులు మోడీ నోటివెంట వినాలనుకొన్నది సెంటిమెంట్ స్పీచ్ కాదు. 'కాల్పుల విరమణ' నిర్ణయాన్ని ఎందుకు, ఏ పరిస్థితుల్లో అంగీకరించాల్సి వచ్చిందన్న దానిపైనే అందరి ఆసక్తి నెలకొంది. అయితే, తన ప్రసంగంలో ఆ విషయాన్నే మోడీ దాటవేశారు. 'ట్రంప్ వాణిజ్య బెదిరింపుల వ్యాఖ్యల'పై కూడా ఆయన స్పందించలేదు. దీంతో మోడీ వైఖరిపై అందరూ మండిపడ్డారు. ప్రసంగం నిస్తేజంగా ఓ ప్రహసనంలా సాగిందని ధ్వజమెత్తారు. జాతినుద్దేశించి మాట్లాడటం పార్లమెంట్ సమావేశాలకు ప్రత్యామ్నాయం కాదని, బాధ్యతల నుంచి ప్రధాని తప్పించుకోలేరని ప్రముఖ జర్నలిస్ట్ రాజు పార్లేకర్ వంటి వారు బహిరంగంగానే విమర్శించారు. 'ట్రంప్ వాణిజ్య వ్యాఖ్యల'పై తన ప్రసంగంలో ఒక్కమాట కూడా ప్రధాని ఎత్తలేదు. అయితే, ప్రసంగం అయ్యాక.. అమెరికాతో చర్చల్లో వాణిజ్యం ప్రస్తావనే రాలేదంటూ కేంద్ర ప్రభుత్వ

వర్గాలు ఓ మొక్కుబడి ప్రకటనను విడుదల చేశాయి. దీంతో నెటిజన్లు మరింతగా మండిపడ్డారు. మొత్తంగా తన ప్రసంగం కూడా ప్రభావం చూపలేదని గ్రహించిన ప్రధాని మోడీ మంగళవారం పంజాబ్‌లోని ఆదంపూర్ ఎయిర్‌బేస్‌ను సందర్శించి జవాన్లతో ముచ్చటించారు. పనిలోపనిగా సైనికుల్లో ధైర్యాన్ని నింపేలా ప్రసంగించారు. భారత ఆడపడుచుల సిందూరం తుడిచిన వారి నట్టింట్లోకి వెళ్లి మరీ నాశనం చేశామంటూ మాట్లాడారు. భారత్‌ను, ప్రజలను రక్షించుకోవడానికి ఎంత పెద్ద నిర్ణయమైనా తీసుకొంటామన్నారు. ఐతే, ఈ పర్యటన కూడా బెడిసికొట్టినట్టే కనిపిస్తోంది. జవాన్లతో మోడీ చేసిన వ్యాఖ్యలపై కూడా నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. 'పహల్గాం మహిళల సిందూరాన్ని దూరం చేసిన ఉగ్రవాదులను, వారిని ఎగదోసిన పాక్‌ను విడిచిపెట్టడమేనా మీరు చెప్తున్న ఆ పెద్ద నిర్ణయం' అంటూ నెటిజన్లు మోడీ వీడియోను ట్యాగ్ చేస్తూ ఎద్దేవా చేస్తున్నారు. యుద్ధానికి ముందు లేదా యుద్ధం జరుగుతున్నప్పుడు నాయకుడు అనే వాడు సైన్యంలో ధైర్యాన్ని నూరిపోయడం చూశాంగానీ, యుద్ధం పూర్తయ్యాక వెళ్లడమేంటని మోడీని ఉద్దేశిస్తూ వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. లైవ్ స్ట్రీమింగ్, యూట్యూబ్, ఎఫ్‌బీ, ఎక్స్ లైవ్ వీడియోల్లో మోడీ ప్రసంగాల కు వ్యూయర్‌షిప్ భారీగా తగ్గింది. మరోవైపు, 'కాల్పుల విరమణ' నిర్ణయంపై నెటిజన్లు మోడీ సర్కారుపై విమర్శలు చేయడం .. ఇంతలో 'మాదే విజయమ'ని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రకటించటం జరిగిపోయాయి. పాక్ సైనికులు మిఠాయిలు పంచుకొంటూ సంబురాలు చేసుకొన్న వీడియోలు వైరల్‌గా మారాయి. దీంతో మోడీ ప్రభుత్వంపై విమర్శల తీవ్రత మరింత పెరిగింది. ఇంటా బయటా ముప్పేట దాడి పెరుగుతుండటం, ఇంతలోనే 'కాల్పుల విరమణ' నిర్ణయాన్ని పక్కనబెట్టి సరిహద్దుల్లో పాక్ మళ్లీ డ్రోన్ల దాడులతో కవ్వింపులకు పాల్పడుతుండటంతో ఎన్డీయే ప్రభుత్వం ఉక్కిరిబిక్కిరి అయ్యింది. డ్యామేజీ కంట్రోల్ చేసుకోకుంటే పరిస్థితి చేజారే ప్రమాదమున్నదని గ్రహించిన ప్రధాని మోడీ జాతినుద్దేశించి ప్రసంగించారు. అయితే, అంతకు ముందే లైన్‌లోని వచ్చిన ట్రంప్.. వాణిజ్యం ఆపేస్తానని బెదిరించడంతోనే భారత్–పాక్ కాల్పుల విరమణకు ఒప్పుకొన్నాయని బాంబు పేల్చారు. దీంతో మోడీ సర్కారు తీవ్ర ఇరకాటంలో పడింది. మొత్తంగా 'కాల్పుల విరమణ' ప్రకటన, దాని తదనంతర పరిణామాలపై ప్రధాని మోడీ ఆత్మరక్షణలో పడి ఇమేజ్ మేకోవర్ కోసం ప్రయత్నిస్తున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఆ ప్రయత్నాలు కూడా విఫలమవు తున్నాయని చెప్తున్నారు. రాబోవు రోజుల లోఎలాంటిపరిణామాలు చోటుచేసుకుంటాయో వేచి చూడాలి.

# 10కోట్ల మంది రైతులకు భారీ శుభవార్త

### వచ్చే నెలలో ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధులు విడుదల



న్యూఢిల్లీ, మే14 (అక్షరంన్యూస్)

దేశవ్యాప్తంగా సుమారు 10కోట్ల మంది రైతులకు వచ్చే నెలలో భారీ శుభవార్త వినిపించనుంది మోదీ సర్కార్. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద 2025 జూన్ నాటికి రూ. 2,000 అన్నదాతల బ్యాంక్ అకౌంట్లో జమ చేయనుంది. ఈ స్కీమ్ ద్వారా రైతులకు అందుతున్న 20వ విడత ఆర్థిక సహాయం ఇది. చిన్న, సన్నకారు రైతులకు ఆర్థికంగా చేయూతనివ్వడం ఈ స్కీమ్ ముఖ్య ఉద్దేశ్యం. అయితే దీనికి గురించి ప్రభుత్వం ఇంకా కచ్చితమైన తేదీని ప్రకటించకపోయి నప్పటికీ జూన్ మొదటి వారంలో ఈ మొత్తం జమ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. చివరి విడత డబ్బు రూ. 2000 ను ప్రధాన మంత్రి మోదీ 2025 ఫిబ్రవరి 24న బీహార్ లోని భాగల్ పూర్ లో జరిగిన ఒక కార్యక్రమంలో రిలీజ్ చేశారు. దేశవ్యాప్తంగా కోట్లాది మంది రైతులకు ఈ ప్రయోజనం చేకూరింది. తర్వాత ఇన్ స్టాల్ మెంట్ అయిన రూ. 2,000 అకౌంట్లో జమ కావాలంటే రైతులు తప్పనిసరిగా తమ ఈ కేవైసీని పూర్తి చేయాలి. పీఎం కిసాన్ అధికారిక వెబ్ సైట్లో కూడా ఈ రూల్ పాటించాలని స్పష్టంగా చెప్పారు. ఈ కేవైసీ పూర్తి చేయనట్లయితే రూ. 2,000 మొత్తం రైతుల అకౌంట్లో జమ కాదు. అంతేకాదు రైతులు తమ భూమి రికార్డులు సరి చూసుకోవాల్సి ఉంటుంది. బ్యాంకు అకౌంట్స్ ఆధార్ కార్డులతో లింక్ అయి ఉన్నాయని నిర్ధారించుకోవాలి. ఈ ముఖ్యమైన పనులు పూర్తవ్వకుంటే రావాల్సిన డబ్బులు అకౌంట్లో ఆగిపోతాయి. రైతులు తమ ఇళ్ల నుంచే ఓటీపీ ఆధారిత పద్ధతిలో సులభంగా ఈ కేవైసీని పూర్తి చేయవచ్చు. హెూంపేజీలో కనిపించే ఈ కేవైసీ ఆప్షన్ పై క్లిక్ చేయాలి. తర్వాత ఆధార్ కార్డ్ నెంబర్, అక్కడ కనిపించే సెక్యూరిటీ కోడ్ ఎంటర్ చేయాలి. సెర్చ్ పై క్లిక్ చేసి ఆ తర్వాత ఆధార్ తో లింక్ అయిన మొబైల్ నెంబర్ ఎంటర్ చేయాలి. మొబైల్ కు ఓటీపీ వస్తుంది. దాన్ని అక్కడ ఎంటర్ చేస్తే ఇ కేవైసీ ప్రక్రియ కంప్లీట్ అవుతుంది.

# భారత నూతన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్

న్యూ ఢిల్లీ, మే14 ( (అక్షరం న్యూస్ - :
భారత సుప్రీంకోర్టు 52వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ (బీఆర్ గవాయ్) పదవిని అలంకరించారు. భారత ప్రధాన న్యాయమూర్తి అయిన ఆరవ మరాఠీ వ్యక్తి జస్టిస్ భూషణ్ గవాయ్. ఆయన కంటే ముందు, జస్టిస్ పి.బి. గజేంద్ర గడ్కర్, జస్టిస్ వై.వి. చంద్రచూడ్, జస్టిస్ శరద్ బాబ్డే, జస్టిస్ ఉదయ్ ఉమేష్ లలిత్, జస్టిస్ డి.వై. చంద్రచూడ్ సీజేఐలుగా పనిచేశారు. అంతేకాదు, నాగ్‌పూర్ నుంచి భారత ప్రధాన న్యాయమూర్తి పదవిని చేపట్టిన మూడో వ్యక్తి జస్టిస్ గవాయ్. ఆయన కంటే ముందు, జస్టిస్ శరద్ బాబ్డే, జస్టిస్ ఎం. హిదయతుల్లా ఈ పదవి చేపట్టారు. నేపథ్యంలో జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రయాణం, ఆయన నేపథ్యం, కీలక తీర్పులను ఒకసారి చూద్దాం..

మహారాష్ట్రలోని అమరావతి నగరంలో భూషణ్ రామకృష్ణ గవాయ్ 1960 నవంబర్ 24న జన్మించారు. ఆయన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా నాయకుడైన రామకృష్ణ సూర్యభాన్(ఆర్ఎస్) గవాయ్ కుమారుడు. ఆర్ఎస్ గవాయ్ అమరావతి నుంచి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసి పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత రాజ్యసభ ఎంపీగా కూడా పనిచేశారు. కేరళ, బిహార్ గవర్నర్‌గా పనిచేశారు. ఆయన దీక్షభూమి స్మారక కమిటీ అధ్యక్షుడు కూడా. అమరావతిలో భూషణ్ గవాయ్ ప్రాథమిక విద్యను అభ్యసించారు. ముంబయిలో న్యాయవిద్యను చదివారు. 1985 మార్చి 16న బార్ కౌన్సిల్ సభ్యుడయ్యారు. 1987 వరకు హైకోర్టు మాజీ న్యాయమూర్తి, మాజీ అడ్వకేట్ జనరల్‌తో కలిసి పనిచేశారు. గవాయ్ 1987లో బాంబే హైకోర్టులో స్వతంత్ర న్యాయవాద వృత్తిని ప్రారంభించి 1990 వరకు స్వతంత్రంగా ప్రాక్టీస్ చేశారు. తరువాత నాగ్‌పూర్‌కు వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. బాంబే హైకోర్టు నాగ్‌పూర్ బెంచ్‌లో ఆయన న్యాయవాద వృత్తిని కొనసాగించారు. నాగ్‌పూర్, అమరావతి మున్సిపల్ కార్పొరేషన్లకు, అలాగే అమరావతి విశ్వవిద్యాలయానికి స్టాండింగ్ కౌన్సెల్‌గా పనిచేశారు . 1992 ఆగస్టు నుంచి 1993 జులై వరకు, బాంబే హైకోర్టు నాగ్‌పూర్ బెంచ్‌లో గవాయ్ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పదవులను నిర్వహించారు. హైకోర్టు నాగ్‌పూర్ బెంచ్‌కు 2000 జనవరి 17న పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఆయన నియమితులయ్యారు. 2003 నవంబర్ 14న హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. ఆ తర్వాత, 2005 నవంబర్ 12న బాంబే హైకోర్టు శాశ్వత న్యాయమూర్తి అయ్యారు గవాయ్. అక్కడ ఆయన అనేక కీలక తీర్పులు ఇచ్చారు. హైకోర్టు న్యాయమూర్తిగా 14 సంవత్సరాలు పనిచేసిన తర్వాత, 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు గవాయ్. భారత ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించడానికి సిద్ధమవుతున్న జస్టిస్ గవాయ్ ఆరు నెలల పాటు ఆ పదవిలో ఉంటారు. 2025 నవంబర్ 23న పదవీ విరమణ చేస్తారు.



## జస్టిస్ గవాయ్ కీలక తీర్పులు

సుప్రీంకోర్టులో జస్టిస్ భూషణ్ గవాయ్ కీలక తీర్పులు ఇచ్చారు. 2023లో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నోట్ల రద్దు నిర్ణయాన్ని సమర్థించిన సుప్రీంకోర్టు ధర్మాసనంలో గవాయ్ సభ్యులు.

నోట్ల రద్దు కేసు గురించి జస్టిస్ గవాయ్ తీర్పు చెబుతూ.. 'భారతీయ రిజర్వ్ బ్యాంక్ చట్టంలోని సెక్షన్ 26(2) కింద ఇచ్చిన అధికారాలను ఉపయోగించి అన్ని రకాల నోట్లను నిషేధించవచ్చు. ఈ విభాగంలో ఉపయోగించిన 'ఏదైనా' అనే పదాన్ని పరిమితంగా కాకుండా విస్తృత కోణంలో అర్థం చేసుకోవాలి' అని వ్యాఖ్యానించారు. షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ) రిజర్వేషన్ ఫ్రేమ్‌వర్క్‌లో ఉప-వర్గీకరణ రాజ్యాంగబద్ధంగా అనుమతించొచ్చని 2024లో సుప్రీంకోర్టు ఏడుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం తీర్పు ఇచ్చింది. జస్టిస్ భూషణ్ గవాయ్ ఈ ధర్మాసనంలో భాగం. ఈ కేసులో భాగంగా ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో క్రీమీలేయర్ నిబంధనను ప్రవేశపెట్టాలని తీర్పు చెప్పిన వారిలో జస్టిస్ గవాయ్ ఒకరు. ఈ కేసు తీర్పులో భాగంగా జస్టిస్ గవాయ్ మాట్లాడుతూ 'రాజ్యాంగంలో పొందుపరిచినట్లుగా ప్రతి ఒక్కరినీ సమానంగా చూసేలా ఈ దశ సహాయపడుతుంది. అయితే, ఇతర వెనుకబడిన తరగతుల(ఓబీసీలు) మాదిరిగానే షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ) కోసం కూడా క్రీమీలేయర్‌ను అమలు చేయడానికి ప్రభుత్వం నిర్దిష్ట ప్రమాణాలను రూపొందించాలి. ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రమాణాలు భిన్నంగా ఉండవచ్చు' అని అన్నారు.

జమ్మూ కశ్మీర్‌కు ప్రత్యేక హోదాను కల్పించే ఆర్టికల్ 370ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసినప్పుడు, ఆ నిర్ణయాన్ని కొందరు సుప్రీంకోర్టులో సవాలు చేశారు. అయితే, కేంద్ర ప్రభుత్వ చర్యను సమర్థిస్తూ సుప్రీంకోర్టు డిసెంబర్ 2023లో తీర్పును వెలువరించింది. ఈ తీర్పు ఇచ్చిన రాజ్యాంగ ధర్మాసనంలో జస్టిస్ భూషణ్ గవాయ్ కూడా ఒకరు.

'ఎలక్టోరల్ బాండ్ స్కీం' రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించిన సుప్రీంకోర్టు ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలోనూ గవాయ్ సభ్యులు. దాతల వివరాలు చెప్పకపోవడమనేది రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(జీ) కింద పౌరుల సమాచార హక్కును ఉల్లంఘిస్తోందని ఈ ధర్మాసనం అభిప్రాయపడింది.

ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలో నిందితుల ఇళ్ల కూల్చివేతను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను విచారించిన ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనానికి జస్టిస్ గవాయ్ నాయకత్వం వహించారు.

కూల్చివేతలను ధర్మాసనం తీవ్రంగా తప్పుబట్టింది, తగిన ప్రక్రియను పాటించకుండా ఆస్తులను ధ్వంసం చేయడం చట్టవిరుద్ధమని పేర్కొంది. నిందితుల ఇళ్లపై ఇటువంటి చర్యలు తీసుకునే ముందు అనుసరించాల్సిన విధానపరమైన చర్యలను కోర్టు నిర్దేశించింది. ఈ మార్గదర్శకాలను దేశవ్యాప్తంగా వర్తింపజేయడం జరిగింది. ఈ నియమాలను అమలు చేయడానికి తగిన సర్క్యులర్‌లను జారీ చేయాలని అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులను కూడా సుప్రీం ధర్మాసనం ఆదేశించింది.

### రాహుల్ గాంధీ కేసు

రాహుల్ గాంధీపై దాఖలైన పరువు నష్టం కేసులో సూరత్ సెషన్స్ కోర్టు ఆయనకు రెండేళ్ల జైలు శిక్ష విధించింది. అయితే, గరిష్ఠ శిక్ష విధించడానికి దిగువ కోర్టు నిర్దిష్ట కారణాలను అందించలేదని పేర్కొంటూ సుప్రీంకోర్టు శిక్షను నిలిపివేసింది. జస్టిస్ భూషణ్ గవాయ్ నేతృత్వంలోని బెంచ్ ఈ కేసును విచారించింది. అయితే, విచారణ సమయంలో జస్టిస్ గవాయ్ తన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీతో ఉన్న దీర్ఘకాల అనుబంధాన్ని పేర్కొంటూ స్వచ్ఛందంగా కేసు నుంచి తప్పుకునేందుకు ముందుకొచ్చారు. చివరికి, కేసును గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనమే విచారించింది.

### తీస్తా సెతల్వాద్, మనీష్ సిసోడియాలకు బెయిల్

జస్టిస్ భూషణ్ గవాయ్ నేతృత్వంలోని ప్రత్యేక ధర్మాసనం 2023లో సామాజిక కార్యకర్త తీస్తా సెతల్వాద్‌కు బెయిల్ మంజూరు చేసింది. 2002లో గుజరాత్ అల్లర్లకు కుట్ర పన్నారనే ఆరోపణలు తీస్తాపై ఉన్నాయి. 'లిక్కర్ స్కాం' కేసులో అరెస్టయిన దిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు 2024లో సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. న్యాయమూర్తులు భూషణ్ గవాయ్, కె.వి. విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ముందు సిసోడియా బెయిల్ విచారణ జరిగింది. సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో, 17 నెలలు కస్టడీలో గడిపిన సిసోడియా జైలు నుంచి విడుదలయ్యారు.

### ప్రశాంత్ భూషణ్ కోర్టు ధిక్కార కేసు

భారత ప్రధాన న్యాయమూర్తికి సంబంధించి సోషల్ మీడియా ఎ÷-లాట్‌ఫాం 'ఎక్స్'లో ఒక పోస్ట్ చేసి సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కోర్టు ధిక్కారానికి పాల్పడ్డారని సుప్రీంకోర్టు భావించింది. ఈ విషయాన్ని కోర్టు సుమోటోగా స్వీకరించింది. ఈ కేసును న్యాయమూర్తులు అరుణ్ మిశ్రా, భూషణ్ గవాయ్, కృష్ణ మురారిలతో కూడిన ధర్మాసనం విచారించింది. ప్రశాంత్ భూషణ్ పోస్టు కోర్టు ధిక్కారమని బెంచ్ తేల్చింది.

# యూపీఎస్సీ ఛైర్మన్‌గా అజయ్ కుమార్

**ఆమోదం తెలిపిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము**

న్యూఢిల్లీ, మే14 అక్షరం న్యూస్ - :
యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఛైర్మన్‌గా రక్షణ శాఖ మాజీ కార్యదర్శి అజయ్ కుమార్‌ను కేంద్రం నియమించింది. ఏప్రిల్ 29న ప్రీతి సుదన్ పదవీకాలం ముగిసిన తర్వాత యూపీఎస్సీ ఛైర్మన్ పోస్టు ఖాళీగానే ఉంది. దీంతో తాజాగా అజయ్ కుమార్‌ను యూపీఎస్సీ ఛైర్మన్‌గా నియమిస్తూ కేంద్ర సిబ్బంది మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన నియామకాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. 1985 నాటి ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన అజయ్ కుమార్‌ది కేరళ క్యాడర్. 2019 ఆగస్టు 23 నుంచి 2022 అక్టోబర్ 31 వరకు రక్షణశాఖ కార్యదర్శిగా పనిచేశారు. ఐఏఎస్, ఐఎఫ్ఎస్, ఐపీఎస్‌తో పాటు ఇతర పరీక్షలను యూపీఎస్సీ నిర్వహించే విషయం తెలిసిందే. యూపీఎస్సీకి ఓ ఛైర్మన్, 10 మంది సభ్యులు ఉంటారు. ప్రస్తుతం కమిషన్‌లో ఇద్దరు సభ్యుల పదవులు ఖాళీగా ఉన్నాయి. ఇక, యూపీఎస్సీ ఛైర్మన్‌ను ఆరేళ్ల కోసం అపాయింట్ చేస్తారు. లేదా ఆ వ్యక్తి వయసు 65 ఏళ్లు దాటకుండా ఉండాలి.

# నీరజ్ చోప్రాకు విశిష్ట గౌరవం

**టెరిటోరియల్ ఆర్మీలో లెఫ్టినెంట్ కల్నల్ హోదా**




న్యూఢిల్లీ, మే14 అక్షరం న్యూస్ - : భారత జావెలిన్ త్రో స్టార్, ఒలింపిక్ స్వర్ణ పతక విజేత నీరజ్ చోప్రా అరుదైన గౌరవం దక్కింది. భారత ప్రాదేశిక సైన్యం (టెరిటోరియల్ ఆర్మీ) అతడికి గౌరవ లెఫ్టినెంట్ కల్నల్ హోదాను ప్రదానం చేసింది. ఈ నియామకం ఏప్రిల్ 16 నుంచి అమల్లోకి వచ్చినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. భారత ప్రభుత్వ అధికారిక పత్రిక అయిన 'ది గెజిట్ ఆఫ్ ఇండియా' ఈ నియామకానికి సంబంధించిన వివరాలను ప్రచురించింది. "టెరిటోరియల్ ఆర్మీ రెగ్యులేషన్స్, 1948లోని పారా-31 ద్వారా సంక్రమించిన అధికారాలను అనుసరించి, రాష్ట్రపతి మాజీ సుబేదార్ మేజర్ నీరజ్ చోప్రా, పీవీఎస్ఎం, పద్మశ్రీ, వీఎస్ఎం (గ్రామం %ద% పోస్ట్ ఆఫీస్ ఖాంద్రా, పానిపట్, హర్యానా) గారికి 2025 ఏప్రిల్ 16 నుంచి ఈ గౌరవ హోదాను ప్రదానం చేస్తున్నారు" అని మిలిటరీ వ్యవహారాల శాఖ జాయింట్ సెక్రటరీ, మేజర్ జనరల్ జీఎస్ చౌధరి పేరిట విడుదలైన ప్రకటనలో స్పష్టం చేశారు. గతంలో పలువురు ప్రముఖ క్రీడాకారులకు కూడా ఇటువంటి గౌరవ హోదాలు లభించాయి. భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్లు మహేంద్ర సింగ్ ధోనీ, కపిల్ దేవ్‌లకు టెరిటోరియల్ ఆర్మీలో గౌరవ హోదాలు దక్కాయి. అదేవిధంగా, 2008 బీజింగ్ ఒలింపిక్స్ స్వర్ణ పతక విజేత, షూటర్ అభినవ్ బింద్రాకు 2011లో టెరిటోరియల్ ఆర్మీలో గౌరవ లెఫ్టినెంట్ కల్నల్ హోదాను, క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్‌కు 2010లో భారత వైమానిక దళం (%×ూఫ్%) గ్రూప్ కెప్టెన్ గౌరవ హోదాను ప్రదానం చేశారు. నీరజ్ చోప్రా 2016 ఆగస్టు 26న భారత సైన్యంలో నాయబ్ సుబేదార్ హోదాలో జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్ (జేసీఓ)గా చేరారు. జావెలిన్ త్రో క్రీడాంశంలో తన ప్రతిభతో భారత్ కు అంతర్జాతీయంగా గుర్తింపు అందించాడు. టోక్యో ఒలింపిక్స్ లో స్వర్ణంతో చరిత్ర సృష్టించాడు. అతడి సేవలకు గుర్తింపుగా 2018లో అర్జున అవార్డు, 2021లో విశిష్ట సేవా పతకం లభించాయి. అదే సంవత్సరంలో చోప్రా సుబేదార్‌గా పదోన్నతి పొందాడు. 2022లో భారత సాయుధ దళాల అత్యున్నత శాంతి సమయ పతకం అయిన పరమ విశిష్ట సేవా పతకం స్వీకరించిన అనంతరం, రెండేళ్ల తర్వాత సుబేదార్ మేజర్‌గా పదోన్నతి పొందాడు.

# గాజాపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు


**48 మంది పౌరుల మృతి, భారీ ప్రాణ నష్టం**

అక్షరం న్యూస్ - :

పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్-హమాస్ మధ్య జరుగుతున్న ఘర్షణలతో గాజా ప్రాంతం మరోసారి దాడులతో దద్దరిల్లుతోంది. ఉత్తర గాజాలోని నివాస ప్రాంతాలపై మంగళవారం రాత్రి ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడులు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. ఈ దాడుల్లో పెద్ద సంఖ్యలో పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఉత్తర గాజాలోని జబాలియా ప్రాంతంలో ఇళ్లపై వైమానిక దాడులు జరిగాయి. ఈ దుర్ఘటనలో 48 మంది పౌరులు మరణించగా, వారిలో 22 మంది చిన్నారులు ఉన్నారని స్థానిక ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించారు. అనేక నివాస భవనాలు ఈ దాడుల్లో తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు. అమెరికా మధ్యవర్తిత్వంతో జరిగిన ఒప్పందంలో భాగంగా హమాస్ ఒక ఇజ్రాయెల్-అమెరికన్ బందీని విడుదల చేసిన కొద్దిసేపటికే ఈ దాడులు జరగడం గమనార్హం. మరోవైపు, గాజాలో యుద్ధాన్ని ఆపే ప్రసక్తే లేదని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు స్పష్టం చేశారు. దీంతో యుద్ధ విరమణ ఒప్పందంపై నెలకొన్న ఆశలు సన్నగిల్లాయి. ఇటీవల ఇజ్రాయెల్‌పై హూతీలు జరిపిన దాడుల పట్ల నెతన్యాహు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హూతీలను కచ్చితంగా ఎదుర్కొంటామని, గతంలో ఐడీఎఫ్ చేసిన దాడులను వారు గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. ఈసారి దాడులు తీవ్రంగా ఉంటాయని, బాంబుల మోతలతో హోరెత్తిస్తామని ఆయన అన్నారు.

# సింధూ జలాల ఒప్పందంపై పునఃపరిశీలించండి

**చర్చలకు సిద్ధమని భారత ప్రభుత్వానికి పాక్ లేఖ**



న్యూఢిల్లీ, మే14 అక్షరం న్యూస్ - :
సింధూ నదీ జలాల ఒప్పందం విషయంలో ఇదివరకు దూకుడుగా వ్యవహరించిన పాకిస్థాన్ వైఖరిలో మార్పు వచ్చినట్లు కనిపిస్తోంది. ఒప్పందాన్ని నిలిపివేస్తే ఎదురయ్యే తీవ్ర పరిణామాలను గ్రహించిన ఆ దేశం, ఈ అంశంపై తన నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని భారత్‌ను అభ్యర్థించింది. సింధూ జలాల విషయంలో తగ్గేది లేదని భారత్ పదేపదే తేల్చి చెప్పడంతో పాకిస్థాన్ తానే వెనక్కి తగ్గింది. ఈ మేరకు భారత ప్రభుత్వానికి లేఖ రాసింది. సింధూ నదీ జలాలను భారత్ నిలిపివేస్తే తమ దేశంలో తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితులు తలెత్తుతాయని ఆందోళన వ్యక్తం చేస్తూ పాకిస్థాన్ జలవనరుల మంత్రిత్వ శాఖ, భారత జలశక్తి మంత్రిత్వ శాఖకు ఒక లేఖ రాసినట్లు సమాచారం. ఈ సున్నితమైన అంశంపై చర్చలు జరిపేందుకు పాకిస్థాన్ సిద్ధంగా ఉందని ఆ లేఖలో పేర్కొంది. నిబంధనల ప్రకారం, ఈ లేఖను భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు పంపినట్లు తెలుస్తోంది. అయితే, ఈ విషయంలో భారత్ తన వైఖరిని ఇదివరకే స్పష్టం చేసింది. "రక్తం, నీరు రెండూ ఏకకాలంలో ప్రవహించలేవు" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గతంలోనే తేల్చిచెప్పారు. పాకిస్థాన్‌తో చర్చలు జరిగితే అవి కేవలం ఉగ్రవాదం నిర్మూలన, పీవోకేకు సంబంధించిన అంశాలపైనే ఉంటాయని స్పష్టం చేశారు. సింధూ జలాల ఒప్పందం విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని భారత ప్రభుత్వం పలుమార్లు స్పష్టం చేసింది.

# రాష్ట్రపతితో సీడీఎస్, త్రివిధ దళాధిపతుల సమావేశం

**'ఆపరేషన్ సిందూర్' పై సమగ్ర నివేదిక అందజేత**

న్యూఢిల్లీ, మే14 అక్షరం న్యూస్ - : భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) అనిల్ చౌహాన్ సహా త్రివిధ దళాధిపతులు భేటీ అయ్యారు. ఇటీవల పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత్ బలగాలు చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయవంతంగా ముగిసిన విషయం తెలిసిందే. ఈ ఆపరేషన్‌కు సంబంధించిన సమగ్ర వివరాలను సైనిక ఉన్నతాధికారులు రాష్ట్రపతికి సమర్పించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా త్రివిధ దళాలు ప్రదర్శించిన ధైర్యసాహసాలు, కట్టుదిట్టమైన చర్యలను ఈ సందర్భంగా రాష్ట్రపతి ముర్ము ప్రశంసించారు."రక్షణ దళాల అధిపతి జనరల్ అనిల్ చౌహాన్, సైన్యాధ్యక్షుడు జనరల్ ఉపేంద్ర ద్వివేది, వైమానిక దళాల అధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్, నావికా దళాల అధిపతి అడ్మిరల్ దినేశ్ కె. త్రిపాఠి రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి ఆపరేషన్ సిందూర్ గురించి వివరించారు. ఉగ్రవాదంపై భారతదేశం యొక్క ప్రతిస్పందనను అద్భుతమైన విజయంగా మార్చిన సాయుధ దళాల శౌర్యం, అంకితభావాన్ని రాష్ట్రపతి ప్రశంసించారు" అని రాష్ట్రపతి భవన్ తన ట్వీట్‌లో పేర్కొంది.

# కడప జిల్లాలో తీవ్ర విషాదం

కడప, మే14(అక్షరం న్యూస్ - : వేసవి సెలవులకు బంధువుల ఇంటికి వచ్చిన చిన్నారులు ప్రమాదవశాత్తూ చెరువులో మునిగిపోయారు. ఈతకు వెళ్లి నీళ్లలో గల్లంతయ్యారు. కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలం మల్లేపల్లెలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది విషాదం. ఐదుగురు చిన్నారులలో నలుగురు బంధువుల ఇంటికి వచ్చిన వారే కావడం గమనార్హం. ఆడుకోవడానికి వెళ్లిన బాలురు చీకటి పడుతున్నా తిరిగి రాకపోవడంతో మల్లేపల్లెలో కలకలం రేగింది. వారిని వెతుక్కుంటూ వెళ్లిన కుటుంబ సభ్యులు, బంధువులకు చెరువు ఒడ్డున పిల్లల బట్టలు కనిపించాయి. దీంతో వెంటనే అధికారులకు సమచారం అందించగా.. హుటాహుటిన అక్కడికి చేరుకున్న అధికారులు గజ ఈతగాళ్లను పిలిపించి చెరువులో గాలింపు చేపట్టారు. రాత్రి వరకు నాలుగు మృతదేహాలు బయటపడగా.. మరో బాలుడి ఆచూకీ కోసం గాలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ దుర్ఘటనలో చనిపోయిన వారిని దీక్షిత్, తరుణ్, పార్థు, చరణ్ గా గుర్తించారు. మరో బాలుడు హర్ష ఆచూకీ ఇంకా దొరకలేదని వివరించారు. చనిపోయిన పిల్లలంతా పన్నెండేళ్లలోపు చిన్నారులేనని తెలిపారు. కాగా, మృతదేహాలు బయటపడడంతో చిన్నారుల తల్లిదండ్రులు, బంధువుల రోదనలు మిన్నంటాయి. చెరువులో ఈత కోసం మొత్తం ఏడుగురు బాలురు వెళ్లారని గ్రామస్థులు తెలిపారు. అయితే, మార్గమధ్యలో ఓ బాలుడు ఏడ్వడం మొదలుపెట్టాడు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609